సూర్య
17 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 6 జూన్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 187
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. అమావాస్య సా.5.55, రోహిణి రా.8.31, వర్జ్యం ఉ.12.43 నుంచి 2.17 వరకు తిరిగి రా.2.04 నుంచి 3.39 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.51 నుంచి 10.43 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.56 వరకు

## ఎన్డీయే పక్షనేతగా
# మోడీ

● ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాని ● మద్దతు ప్రకటించిన చంద్రబాబు, నితీష్ ● సమావేశానికి హాజరైన పవన్


2లో

ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబు, జేడీయూ నేత నితీష్ కుమార్ మద్దతు లేఖలను అందజేశారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, తెదేపా అధినేత చంద్రబాబు, నీతీశ్ కుమార్ (జేడీయూ), ఏక్‌నాథ్ శిందే (శివసేన), హెచ్.డి.కుమారస్వామి (జేడీఎస్), చిరాగ్ పాసవాన్ (ఎల్‌జేపీ-ఆర్‌వీ), జితన్‌రామ్ మాంఝీ (హెచ్ఏఎం), పవన్ కల్యాణ్ (జనసేన), సునీల్ తట్కరె (ఎన్సీపీ), అనుప్రియ పటేల్ - ఏడీ(ఎస్), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ), ప్రమోద్ బోరో (యూపీపీఎల్), అతుల్ బోరా (ఏజీపీ), ఇంద్ర హంగ్ సుబ్బ (ఎస్‌కేఎం), సుదేష్ మహతో ( ఏజేఎస్‌యూ) తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## మోడీ పాలనపై
# పోరాడతాం

● ఇండియా కూటమి నేతల భేటీ ● అధికారం దిశగా అడుగులు వేయాలన్న నేతలు ● సరైన సమయంలో తగిన నిర్ణయం ● ఇండియా కూటమిలోకి ఇతర పార్టీలకు ఆహ్వానం ● ప్రధాని విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటాం ● కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు ● ఆసక్తికరంగా మారుతున్న దేశ రాజకీయాలు


2లో

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తేలడంతో దిల్లీలో అటు ఎన్డీయే.. ఇటు ఇండియా కూటమి నేతల భేటీలతో దేశ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వచ్చిందన్న ఖర్గే.. ఆయన నైతికంగా ఓడిపోయారన్నారు.




## గాజు గ్లాస్ గుర్తు శాశ్వతం

● ప్రాంతీయ పార్టీ హోదా సాధించిన జనసేన ● ఈ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం ● పోటీ చేసిన అన్ని చోట్లా గెలిచి ఓట్లు, సీట్లు సాధించిన జనసేన

వివరాలు-3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# అభివృద్ధి మా బాధ్యత

● ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం కోసం నిరంతరం పనిచేస్తాం ● రాష్ట్రాన్ని పునర్నిర్మించి ముందుకు తీసుకెళతాం ● ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం ● చరిత్రలో ఈ తీర్పు మరువలేనిది ● తేదేపా అధ్యక్షులు నారా చంద్రబాబు

రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయింది. ఎలా బాగుచేయాలో లోతుల్లోకి వెళ్లి పరిశీలించాలి. ప్రజలు గెలిపించారు. వారి బాధ్యత అయిపోయిందనిపించారు. ఇక మా బాధ్యత ఉంది. అలాగని మేము చేసిన పనిని చూసి మంచో చెడో చెప్పాల్సిన బాధ్యత కూడా ప్రజలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.


2లో

## బీజేపీని గెలిపించేందుకు
# బీఆర్ఎస్ బలిదానం


6లో

● బీజేపీకి 22 శాతం ఓట్లు బదిలీ ● కాంగ్రెస్ పాలనపై సంతృప్తి ● ఎన్డీఏ కూటమికి ఇండియా కూటమే ప్రత్యామ్నాయం ● కేసీఆర్ ఉన్నంతకాలం కుట్రలు ఉంటాయి ● బీఆర్ఎస్ కుట్రలతో కాంగ్రెస్ 8 చోట్ల ఓడిపోయింది ● ప్రెస్‌మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

## అంతా ఇంతే!




ఈసారీ మళ్లీ ఎన్డీయే కన్వీనర్ మీరేనా సార్

## అహంకారం తలకెక్కితే
# ఇలాగే జరుగుతుంది

● ఏపీ ఎన్నికల్లో టీడీపీ చారిత్రాత్మక విజయం ● గెలిచిన అభ్యర్థులతో మంగళగిరిలో సమావేశం ● విజేతలను అభినందించిన టీడీపీ యువనేత నారా లోకేశ్ ● వైసీపీ అహం ప్రతిఫలం 151 సీట్లు కాస్తా 11 సీట్లు అయ్యాయని విమర్శలు

ఏపీ ఎన్నికల్లో చారిత్రాత్మక రీతిలో 135 ఎమ్మెల్యే స్థానాలు, 16 ఎంపీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం తెలిసిందే. చాలాచోట్ల టీడీపీకి భారీ మెజారిటీలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరిలో సమావేశమయ్యారు.


3లో

## బీజేపీకి బిగ్ షాక్



● దేవేంద్ర ఫడ్నవిస్ రాజీనామా! ● మహారాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి నుంచి వైదొలిగే అవకాశం ● ఎన్డీయే కూటమికి తక్కువ సీట్లు రావడంతో నిర్ణయం ● ఇకపై పార్టీ కోసమే కష్టపడుతానని వెల్లడి

వివరాలు-6లో

## ఏపీకి అమరావతే
# ఏకైక రాజధాని

● ప్రజా తీర్పుతో క్లారిటీ ! ● వైసిపి మూడు రాజధానుల నినాదానికి దక్కని ప్రజల మద్దతు

ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది ?. గత ఐదేళ్లుగా వెంటాడిన ప్రశ్నకు ఎన్నికలు సమాధానం ఇచ్చాయి. అమరావతే రాజధాని అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లిన టీడీపీకి విజయం దక్కింది. మూడు రాజధానుల విధానంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ పరాజయం ఎదురైంది. అంటే .. రాష్ట్ర ప్రజలు అమరావతికే ఓటేశారని అనుకోవచ్చు.అమరావతి విషయంలో జగన్ మోహన్ రెడ్డి విధానాన్ని ప్రజలు అంగీకరించలేదు. అధికారంలోకి రాక ముం దు అమరావతిని రాజధానిగా జగన్ అంగీకరించారు. అసెంబ్లీలో కూడా మద్దతు తెలిపారు.


2లో



## మోడీ పాలనపై పోరాడతాం

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తేలడంతో ఢిల్లీలో అటు ఎన్డీయే.. ఇటు ఇండియా కూటమి నేతల భేటీలతో దేశ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వచ్చిందన్న ఖర్గే.. ఆయన నైతికంగా ఓడిపోయారన్నారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా, రాజకీయంగానూ నష్టపోయారని విమర్శించారు. ఇండియా కూటమిలోకి ఇతర పార్టీలు వస్తే ఆహ్వానిస్తామని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలన్నీ కలిసికట్టుగా సమన్వయంతో బాగా పోరాడాయని ప్రశంసించారు. ఇండియా కూటమి భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. భాజపా విద్వేష రాజకీయాలు, అవినీతికి ప్రజలు సరైన రీతిలో సమాధానం చెప్పారన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆశ్రిత పక్షపాతానికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేలా తీర్పు ఇచ్చారంటూ ప్రశంసించారు. మోదీ పాలనకు వ్యతిరేకంగా తమ కూటమి పోరాటం కొనసాగుతుందన్నారు. భాజపా అధికారంలో ఉండకూడదన్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా తగిన సమయంలో తగిన చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. తమ కూటమి పక్షాలన్నీ ఐక్యంగా పనిచేస్తాయని, ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నిలబెట్టుకుంటాయని చెప్పారు.

బుధవారం సాయంత్రం ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమి భేటీలో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతోపాటు.. శరద్ పవార్ (ఎన్సీపీ–ఎస్పీ), ఎంకే స్టాలిన్ (డీఎంకే), సీతారాం ఏచూరి (సీపీఎం), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), తేజస్వీ యాదవ్ (ఆర్జేడీ), కేసీ వేణుగోపాల్ (కాంగ్రెస్), సంజయ్ రౌత్ (శివసేన–ఉద్ధవ్‌ఠాక్రేవర్గం), సంజయ్ సింగ్ (ఆప్), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), అభిషేక్ బెనర్జీ (తృణమూల్ కాంగ్రెస్), చెంపయీ సోరెన్ (జేఎంఎం), రాఘవ్ చద్దా (ఆప్), డి.రాజా (సీపీఐ), సుప్రియా సూలే, కల్పనా సోరెన్ సహా పలు పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి మా బాధ్యత

- ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం కోసం నిరంతరం పనిచేస్తాం
- రాష్ట్రాన్ని పునర్నిర్మించి ముందుకు తీసుకెళతాం
- ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం
- చరిత్రలో ఈ తీర్పు మరువలేనిది
- నారా చంద్రబాబునాయుడు



అమరావతి... రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయింది. ఎలా బాగుచేయాలో లోతుల్లోకి వెళ్లి పరిశీలించాలి. ప్రజలు గెలిపించారు. వారి బాధ్యత అయిపోయిందనిపించారు. ఇక మా బాధ్యత ఉంది. అలాగని మేము చేసిన పనిని చూసి మంచో చెడో చెప్పాల్సిన బాధ్యత కూడా ప్రజలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం సాయంత్రం ఢిల్లీలో జరిగే ఎన్డీఏ కూటమి మీటింగ్‌కు వెళ్లేందుకు ముందుగా మొదటి సారి మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం కోసం నిరంతరం పనిచేస్తామని చెప్పటం విశేషం. ఊహించని విధంగా ఫలితాలు. కారణాలు అనుభవించే ప్రజలకు తెలుస్తుంది. ప్రాథమిక హక్కు, మాట్లాడే స్వేచ్ఛ, బతికే స్వేచ్ఛ, ఆస్తులు పోగొట్టుకునే పరిస్థితి రావడాన్ని వారు సహించలేకపోయారు. అందుకే మార్పును కోరుకున్నారు. అందరం కలిసాం. ప్రజలు గెలవాలి అనుకున్నాం. నాజీవితంలో ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. ఎక్కడో అమెరికాలో ఉన్న వారు లక్షలకు లక్షలు చార్జీలు పెట్టుకుని, పక్క రాష్ట్రాల్లో కూలి పనులు చేసుకునే వ్యక్తులు సొంత చార్జీలు పెట్టుకుని, భోజనం కూడా ప్యాక్ చేసుకుని వచ్చి వారు తెచ్చుకున్న భోజనం తిని, ఓటేసి వెళ్లారు. ఈ కమిట్ మెంట్‌ను ఏ విధంగా వర్ణించాలి. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగిన ఎన్నిక ఇది అంటూ ఓటర్లను చంద్రబాబు ప్రశంశించారు.

పోలయిన ఓట్లు 55.38 శాతం, తెలుగుదేశం పార్టీకి 45.60 శాతం రాగా వైఎస్సార్‌సీపికి 39.67 శాతం పోలయ్యాయి. అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం, ఏదంటే అది చేస్తామనుకుంటే ప్రజలు క్షమించే పరిస్థితి లేదు. అవినీతి, అహంకారంతో ఉండే వారిని ప్రజలు క్షమించరు. చాలా మంది కార్యకర్తలు కంటినిండా నిద్రపోని పరిస్థితి. జై జగన్ అనలేదని చంద్రయ్యను చంపారు. మీడియాను వేదించిన విధానం తలుచుకుంటే ప్రజాస్వామ్యమే సిగ్గుతో తలవంచుకోవాలి. ఎవరిని ఏమైనా చేయొచ్చని దుర్మార్గాలు చేశారు. పవన్‌కళ్యాణ్ స్వేచ్ఛను హరించారు. విశాఖ వెళితే తిరిగి వచ్చేట్లు చేశారు. కేసులు ఎందుకు పెట్టారంటే ముందు అరెస్ట్ చేసి తర్వాత కేస్ డీటెయిల్స్ ఇస్తామంటున్నారు. పాలకులమే కాదు.. సేవకులం.. గుర్తుపెట్టకుని పనిచేస్తాం. సూపర్ సిక్స్ ఇచ్చాం. ప్రజలు మాపై నమ్మకాన్ని ఉంచారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్‌కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయం. కూటమిలో మూడు పార్టీలు కలిసి పనిచేశాయి. ఐదేళ్ల విధ్వసం 30 సంత్సరాల డ్యామేజ్. అప్పులైతే ఎంత చేశారో లోతుకుపోతే తప్ప తెలియదు. సంబంధంలేని వ్యవస్థపై డబ్బులు తీసుకొచ్చి సంబంధం లేని వాటిపై ఖర్చుపెట్టారు. బాధ్యత ఉంది. ఏవిధంగా చేయాలో ప్రణాళిక తయారు చేసుకుంటాం. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. ఎకానమీ కుప్పకూలిపోయింది. వ్యవస్థలన్నీ వునరుద్ధరించాల్సిన బాధ్యత ఉంది. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాల్సి ఉందని బాబు అన్నారు.

ఇప్పుడు 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. ఎందుకు పెంచారో రీజనే లేదు. సంబంధంలేని వ్యవస్థతో డబ్బులు తెచ్చి సంబంధంలేని శాఖలకు ఇచ్చారు. ప్రజలకు దారి చూపిస్తాం. నాకూ నాకుటుంబానికి, నా భార్యపై జరిగిన దాడిని మరిచిపోలేను. నాపై బాంబుల దాడిజరిగినప్పుడు కూడా నేను భయపడలేదు.

## 7న మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు, పవన్

- మరోసారి ఎన్డీఏ సమావేశం నిర్వహణ
- ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీకి భాగస్వామ్య పక్షాల మద్దతు



ఢిల్లీ: ఢిల్లీలో ఎన్డీఏ పక్ష నేతలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసంలో బుధవారం సమావేశం అయిన విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీకి భాగస్వామ్య పక్షాలు తమ మద్దతును ఇచ్చాయి. అయితే ఈనెల 7న మరోసారి ఎన్డీఏ సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. మళ్లీ 7వ తేదీన ఢిల్లీకి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

7న బీజేపీ పార్లమెంటరీ సమావేశం తర్వాత ఎన్డీఏ భేటీ జరుగనున్నది. ఎన్డీఏ భేటీకి కూటమిలో ఎంపీలు అంతా హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజే రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని నేతలు కోరనున్నారు. ఈనెల 9వ తేదీన ప్రధాని ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగే అవకాశం ఉంది. 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎన్డీయే పక్షనేతగా మోడీ



డిల్లీ: ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబు, జేడీయూ నేత నితీష్ కుమార్ మద్దతు లేఖలను అందజేశారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, తెదేపా అధినేత చంద్రబాబు, నీతీశ్ కుమార్ (జేడీయూ), ఏక్‌నాథ్ శిందే (శివసేన), హెచ్.డి.కుమారస్వామి (జేడీఎస్), చిరాగ్ పాసవాన్ (ఎల్‌జేపీ–ఆర్‌వీ), జితన్‌రామ్ మాంఝీ (హెచ్‌ఏఎం), పవన్ కల్యాణ్ (జనసేన), సునీల్ తట్కరె (ఎన్సీపీ), అనుప్రియ పటేల్ – ఏడీ(ఎస్), జయంత్ చౌదరి (ఆర్‌ఎల్డీ), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ), ప్రమోద్ బోరో (యూపీపీఎల్), అతుల్ బోరా (ఏజీపీ), ఇంద్ర హంగ్ సుబ్బ (ఎస్‌కేఎం), సుదేష్ మహతో ( ఏజేఎస్‌యూ) తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదావు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృాఎత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తు న్నాము. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృాఎద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృాఎషి చేస్తుంది అని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు.

### ఏపీకి అమరావతే

## ఏకైక రాజధాని



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది ?. గత ఐదేళ్లుగా వెంటాడిన ప్రశ్నకు ఎన్నికలు సమాధానం ఇచ్చాయి. అమరావతే రాజధాని అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లిన టీడీపీకి విజయం దక్కింది. మూడు రాజధానుల విధానంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ పరాజయం ఎదురైంది. అంటే .. రాష్ట్ర ప్రజలు అమరావతికే ఓటేశారని అనుకోవచ్చు.అమరావతి విషయంలో జగన్ మోహన్ రెడ్డి విధానాన్ని ప్రజలు అంగీకరించలేదు. అధికారంలోకి రాక ముం దు అమరావతిని రాజధానిగా జగన్ అంగీకరించారు. అసెంబ్లీలో కూడా మద్దతు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రచార సభల్లో అమరావతే రాజధాని అన్నారు. తీరా గెలిచిన తర్వాత బోస్టన్ కమిటీ అని.. బొత్స కమిటీ అని.. దక్షిణాఫ్రికా అనే దేశంలో మూడు రాజధానులు ఉన్నాయని విధానాన్ని మార్చేసుకున్నారు. ఇది ప్రజల్ని వంచించడమేనన్న విమర్శలు వచ్చాయి. రైతుల్ని మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. అయినా పట్టించుకోలేదు. ముందుకెళ్లారు. న్యాయస్థానాల్లో ఎదురు దెబ్బలు తగిలాయి. చివరిగా ఐదేళ్ల పాటు ఏ రాజధానినీ ఖరారు చేయలేకపోయారు.మూడు రాజధానులను నిర్ణయించినప్పుడు ఎన్నికలకు వెళ్లి ప్రజాభిప్రాయం తీసుకోవాలని ప్రతిపక్షాలు సవాల్ చేశాయి. కానీ ప్రభుత్వం స్పందించలేదు. ఇప్పుడు ఎన్నికల్లో మూడు రాజధానులకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేశారని అనుకోవచ్చు. నిజానికి మూడు రాజధానుల ఎజెండాతో జగన్ గెలిచినా రాజధానిని మార్చలేరు. చట్టప్రకారం సాధ్యం కాదు అసెంబ్లీలో చట్టం చేసినా సాధ్యం కాదు.కానీ రైతులకు పరిహారం ఇవ్వడం ద్వారా మార్గం సుగమం చేసుకోవచ్చు. సీఆర్‌డీఏతో రైతులు చేసుకున్న ఒప్పందంలో 9.14 ఫాంలోని 18వ షరతు ప్రకారం.. ప్రభుత్వం ఏ షరతునైనా ఉల్లంఘిస్తే 2013 చట్టం కింద పరిహారమివ్వాలి. రైతుల నుంచి సమీకరించిన 33వేల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించి రాజధానులను ఏర్పాటు చేయవచ్చు. కానీ అలా చేయదల్చుకోలేదు కాబ ట్టి ఇంత కాలం పెండింగ్ పడిపోయింది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయిందనుకోవచ్చు. అమరావతి రాజధాని పూర్తిగా చట్ట ప్రకారమే ఏర్పాటయింది.. అని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ కు తెలిపింది. సుప్రీంకోర్టుకూ అఫిడవిట్ ద్వారా తెలిపింది. అయినా జగన్ మొండిగా ముందడుగు వేశారు.

మూడు రాజధానుల విషయంలో చంద్రబాబునాయుడు రాయలసీమ నుంచి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో కార్యక్రమం ప్రారంభించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కర్నూలు వెళ్లి అమరావతే మన రాజధాని అని ప్రకటించి వచ్చారు. తర్వాత విశాఖలోనూ అదే చెప్పారు. దీంతో ఇక టీడీపీ వాయిస్ పూర్తిగా మారిపోయింది. అదే సమ యంలో వైసీపీ సర్కార్ కు మూడు రాజధానుల విషయంలో వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. ప్రభుత్వం పారదర్శకంగా లేకపోవడంతో ప్రజల్లోనూ ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది.

విశాఖలో బహిరంగసభలు పెట్టినా జగన్ విశాఖ రాజధాని అని పెద్దగా చెప్పుకోలేకపోయారు. ఆ అంశాన్ని ఎన్నికల ఎజెండాగా మార్చలేకపోయారు. మద్దతు రాదనే అలా చేశారు. చివరికి ప్రజలమద్దతు రాలేదు. ఆయన పార్టీ ఓడిపోయింది. ప్రజలు అమరావతికే ఓటేశారు. ఇక ఏపీ రాజధానిపై ఉన్న అపోహలన్నీ పటాపంచలు అయినట్లే.అమరావతినే రాజధాని అంటున్న టీడీపీ ఇప్పుడు ఐదేళ్లలో దాన్ని పూర్తి చేసి చూపించాల్సిన అవసరం పడింది.

## ఎన్డీయే, ఇండియా కూటములు విజేతల సంఖ్య ఇలా...

జాతీయ - ప్రాంతీయ పార్టీలు

| రాష్ట్రం | సీట్ల సంఖ్య | బిజెపి | ఐఎన్‌సి | ఇతరులు |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 25 | 3 | | టిడిపి.16 , వైసీపీ-4, జనసేన 2 |
| అరుణాచల్ ప్రదేశ్ | 2 | 2 | | |
| అస్సాం | 14 | 9 | 3 | యుపిఎల్-1, ఎజిపి-1 |
| బీహార్ | 40 | 12 | 3 | జెడియు - 12, ఎల్‌పిఆర్‌వి-5,ఇండి-1,సిపిఐ-2 |
| ఛత్తీస్‌గఢ్ | 11 | 10 | 1 | |
| గోవా | 2 | | 1 | |
| గుజరాత్ | 26 | 25 | 1 | |
| హర్యానా | 10 | 5 | 5 | |
| హిమాచల్ ప్రదేశ్ | 4 | 4 | | |
| జమ్మూ కాశ్మీర్ | 5 | | | జెకెఎన్-2, ఇండి-1 |
| జార్ఖండ్ | 14 | 8 | 2 | జెఎంఎం-3, ఎజెఎస్‌యుపి-1 |
| కర్ణాటక | 28 | 17 | 9 | జెడిఎస్-2 |
| కేరళ | 20 | 1 | 14 | ఐయుఎంఎల్-2,సిపిఐ-1, కెఇసి-1, ఆర్‌ఎస్‌పి-1 |
| మధ్యప్రదేశ్ | 29 | 29 | | |
| మహారాష్ట్ర | 48 | 9 | 13 | శెబుత్-9,ఎన్‌సిపి-8,ఎస్‌హెచ్‌ఎస్-7,ఎన్‌సిపి-1 |
| మణిపూర్ | 2 | | 2 | |
| మేఘాలయ | 2 | | 1 | విఓటిపిపి-1 |
| మిజోరం | 1 | | | జెడ్‌పిఎం-1 |
| నాగాలాండ్ | 1 | | 1 | |
| ఒడిషా | 21 | 20 | 1 | |
| పంజాబ్ | 13 | | 7 | ఆప్-3,సాడ్-1, ఇండి-2 |
| రాజస్థాన్ | 25 | 14 | 8 | సిపిఎం-1, ఆర్‌ఎల్‌టిపి-1, బిహెచ్‌టిఎడిఎస్‌విపి-1 |
| సిక్కిం | 1 | | | సిక్కిం-1 |
| తమిళనాడు | 39 | | 9 | డిఎంకె-22,విసికె-2,సిఐపి-2ఎండిఎంకె-1,ఐఎంసి-1 |
| తెలంగాణ | 17 | 8 | 8 | ఎఐఎఐఎం-1 |
| తిపుర | 2 | 2 | | |
| ఉత్తరాఖండ్ | 5 | 5 | | |
| ఉత్తర ప్రదేశ్ | 80 | 33 | 6 | ఎస్‌పి-37,ఆర్‌ఎల్‌డి-2, అస్‌పికెఆర్-1, అదల్-1 |
| పశ్చిమ బెంగాల్ | 42 | 12 | 1 | ఎఐటిసి-29 |
| | | | | కేంద్ర పాలిత ప్రాంతాలు |
| అండమాన్ నికోబార్ | 1 | 1 | | |
| చండీగఢ్ | 1 | | | |
| దాద్ర - నగర్ హవేళి | 1 | 1 | | |
| ఆఫ్ ఢిల్లీ | 7 | 7 | | |
| డామన్ డయ్యూ | 1 | | | ఇండి-1 |
| లడఖ్ | 1 | | | ఇండి-1 |
| లక్షద్వీప్ | 1 | | 1 | |
| పుదుచ్చేరి | 1 | | 1 | |
| మొత్తం ఎంపీలు | 543 | 240 | 99 | |

కూటమి వివరాలు

| ఎన్డీయే | ఇండియా | ఇతరులు |
|---|---|---|
| 21 | | 4 |
| 2 | | |
| 11 | 3 | |
| 30 | 9 | 1 |
| 10 | 1 | |
| 1 | 1 | |
| 25 | 1 | |
| 5 | 5 | |
| 4 | | |
| 2 | | 3 |
| 8 | 5 | 1 |
| 19 | 9 | |
| 1 | 18 | 1 |
| 29 | | |
| 17 | 30 | 1 |
| | 2 | |
| | 1 | 1 |
| | | 1 |
| | 1 | |
| 20 | 1 | |
| | 10 | 3 |
| 14 | 10 | 1 |
| 1 | | |
| | 38 | 1 |
| 8 | 8 | 1 |
| 2 | | |
| 5 | | |
| 37 | 43 | |
| 12 | 30 | |
| 1 | | |
| | 1 | |
| 1 | | |
| 7 | | |
| | | 1 |
| | | 1 |
| | 1 | |
| | 1 | |
| 293 | 229 | 21 |

# ఏపీలోనూ ఫోన్ ట్యాపింగ్



అమరావతి.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాజకీయ నాయకుల కూసాలను కదిలించింది. ఇప్పటికీ ఈ ఫోన్ ట్యాపింగ్ వెనకున్న మాస్టర్ మైండ్ ఎవరన్నది తేలలేదు. కానీ ఈ వ్యవహారంలో దర్యాప్తు సంస్థలు అదువులోకి తీసుకున్న పోలీసు అధికారులు మాత్రం కొందరు ప్రభుత్వ పెద్దలు చెప్పడంతోనే తాము ఈ పని చేశామన్నారు. ఇది పక్కన పెడితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దుమారం రేపుతోంది. ఆంధ్రలో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, అనేక మంది కీలక నేతల ఫోన్‌లను ట్యాప్ అయ్యాయంటూ టీడీపీ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర్రపసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆయన ఆరోపించారు. వారి ఫోన్ కాల్స్, వ్యక్తి సంభాషణలు అన్నీ రికార్డ్ చేయబడ్డాయని, వాటి ఆధారంగా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. వైసీపీ హయాంలో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా అసలు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెనకున్న మాస్టర్‌మైండ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అని కూడా ఆయన ఆరోపణలు చేశారు.

**చర్చంతా దానిపైనే**

ఎన్నికల్లో విజయం సాధించిన మరుసటి రోజే మాణిక్య వర్రపసాద్ ఈ స్థాయిలో ఆరోపణలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ఆయన అంటున్నట్లు నిజంగానే ఆంధ్రలో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరూ ఎందుకు ఏం చెప్పలేదు? ఈ వ్యవహారాన్ని మాణిక్య ప్రసాద్ ఇన్నాళ్లూ ఎందుకు బహిర్గతం చేయలేదు? ఇన్నాళ్లూ విచారణ ఎందుకు డిమాండ్ చేయలేదు? ఎన్నికల్లో గెలిచిన తర్వాతే ఆయనకు ఇది గుర్తొచ్చిందా? ఇలాంటి మరెన్నో ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

# అహంకారం తలకెక్కితే ఇలాగే జరుగుతుంది

- ఏపీ ఎన్నికల్లో టీడీపీ చారిత్రాత్మక విజయం
- గెలిచిన అభ్యర్థులతో మంగళగిరిలో సమావేశం
- విజేతలను అభినందించిన టీడీపీ యువనేత నారా లోకేశ్
- వైసీపీ అహం ప్రతిఫలం 151 సీట్లు కాస్తా 11 సీట్లు అయ్యాయని విమర్శలు



మంగళగిరి... ఏపీ ఎన్నికల్లో చారిత్రాత్మక రీతిలో 135 ఎమ్మెల్యే స్థానాలు, 16 ఎంపీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం తెలిసిందే. చాలాచోట్ల టీడీపీకి భారీ మెజారిటీలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరిలో సమావేశమయ్యారు. అనేక సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి పోరాడారంటూ విజేతలను అభినందించారు. గెలిచామని కాకుండా, ఇకపై ప్రజల కోసమే పనిచేయాలని కర్తవ్య బోధ చేశారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు ఒక గొప్ప బాధ్యతను తమకు అప్పగించారని, ప్రజలు ఏ నమ్మకంతో ఓటేశారో, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసుకోవడమే టీడీపీ ప్రజాప్రతినిధుల తదుపరి లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వైసీపీపై వ్యాఖ్యలు చేశారు. అహంకారం తలకెక్కినట్టు ప్రవర్తించారు... 151 సీట్లు కాస్తా 11 అయ్యాయి అని విమర్శించారు. ఇక, తనపై చాలా పెద్ద బాధ్యతలే ఉన్నాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృఎద్ధి ఒకవైపు, తాను యువగళం పాదయాత్రలో గుర్తించిన సమస్యలు మరోవైపు... వీటిన్నింటిని పరిష్కరించాల్సి ఉంది అని వివరించారు. నిన్న ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన మీడియా సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వంలో తన పాత్ర ఏమిటన్నది చంద్రబాబు నిర్ణయిస్తారని వెల్లడించారు.

# కుల,మతాలకతీతంగా ఓటేసిన జనం.!

- ప్రాంతీయ పార్టీ హెూదా సాధించిన జనసేన
- ఈ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం
- పోటీ చేసిన అన్ని చోట్లా గెలిచి ఓట్లు, సీట్లు సాధించిన జనసేన



కర్నూలు, సూర్య ప్రతినిధి : దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. అటు లోక్‌సభకు, ఇటు రాష్ట్ర శాసన సభలో ఊహించని రీతిలో ప్రజలు ఓటేసి తమ తీర్పును వెలువరించారు. లోక్‌సభలో ఎన్‌డిఎ 400 స్థానాలకు పైగా విజయం సాధిస్తుందని ఆశించిన బిజెపి నాయకత్వానికి ప్రజలు 293 సీట్లలో మాత్రమే విజయాన్ని అందించారు. ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో మారు 150సీట్లకు పైగా గెలుచుకుంటామని ఆశించినా కేవలం 11 స్థానాలకు పరిమితమైంది. అయితే ఈ సారి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కేవలం సంక్షేమ పథకాలు ఒక్కటే కాదని అభివృద్ధి కూడా ముఖ్యమేనని తేల్చి చెప్పారు. అంతేగాకుండా కుల, మతాలకంటే కూడా అభివృద్ధి చాలా అవసరమని ప్రజలు ఈ ఎన్నికల్లో స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తపర్చారని రాజకీయ పరిశీలకులు వెల్లడిస్తున్నారు. అభివృద్ధి అనేది లేకుండా రాష్ట్ర ఖనాను అప్పులతో నింపి వాటిని సంక్షేమం పేరుతో ప్రజలకు పంచితే తరువాత ధరలు, పన్నులు పెరిగి తామేనని ప్రజలు గుర్తించారు. రాష్ట్ర రాజకీయాల్లో గత అయిదేళ్లలో రాష్ట్రంలో కుల, మత రాజకీయాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారు. కులాల వారీగా ఓటర్లను విభజించి పాలించాలని చేసిన ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు. గతంలో కుల రాజకీయాలు ఉన్నప్పటికీ ఒక స్థాయి వరకు పరిమితమై ఉన్నాయి. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి కుల రాజకీయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. ఇందులో భాగంగా అమరావతి రాజధాని విషయంలో కేవలం కమ్మ సామాజికవర్గానికి చెందిన ప్రాంతంగా వారు "కమ్మ"రావతి అంటూ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. అమరావతిని వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటనల్లో ఇతర కులాల వారిని తమకు అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడ వేశారు. కమ్మ సామాజికవర్గం అధికంగా ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వారి ఓట్ల సంఖ్య తమకు తగ్గినా ఇతర కులాల వారి నుంచి భారీ ఎత్తున తమకు వస్తాయని వైసిపి నేతలు ఆశించారు. ఇక కాపు సామాజికవర్గం అధికంగా ఉన్న ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకొని కాపులు ఆయనకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. పవన్ కళ్యాణ్ కాపు సామాజికవర్గం చెందిన వాడైనా కమ్మ వారితో జత కట్టి ప్యాకేజీ వీరుడయ్యాడని విమర్శలు గుప్పించారు. ఆయనకు కాపు సామాజికవర్గంలో మద్దతు రాకుండా అడ్డుకునేందుకు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత, వైవాహిక జీవితంపై కూడా వైసిపి ఆరోపణలు చేస్తూ ఆయనను కించపర్చే ప్రయత్నం చేసింది.

రాయలసీమలో వైసిపి అధినేత జగన్ తన సామాజికవర్గం రెడ్డి కులస్థులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా అనేక కీలక పదవులను రెడ్డి సామాజికవర్గం వారికి కేటాయించించారు. ఏ శాఖకు చెందిన అధికారులైనా అక్కడ తమ సామాజికవర్గం వారు కీలక భూమిక పోషించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో రెడ్డి సామాజికవర్గం వారిని తమ నుంచి దూరం కాకుండా ప్రయత్నాలు చేశారు. ఇక ముస్లిం, క్రైస్తవులను సైతం వైసిపి మతం పేరుతో తమకు అనుకూలంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నారు. స్వయంగా వైఎస్ జగన్ క్రైస్తవ మతానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ మతం వారు 2019 ఎన్నికల వరకు ఆయనకు మద్దతుగా ఉన్నారు. ఇక బిజెపి ముస్లిం వ్యతిరేక పార్టీ అంటూ అందుకే తాము ఎన్డీఎలో చేరలేదని ఆ వర్గం వారిని ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు. తెలుగుదేశం పార్టీ బిజెపితో అంట కాగుతుందని వారి నుంచి రక్షణ ఉండదంటూ భారీ ఎత్తున ముస్లిం సామాజికవర్గం ఓట్లకు గాలం వేసింది.

# చెత్త అధికారి వల్లే జగన్ ఓటమి

- రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి సంచలన వ్యాఖ్యలు..!
- జగన్ చుట్టూ ఉన్న పనికిమాలిన అధికారులు
- వారే ఆయనను తప్పుదోవ పట్టించారు
- నేను చేసిన తప్పేంటో.. నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావటం లేదు



రాజానగర్ : రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలువు ఓటములు సహజం.. కానీ,ఈ రకమైన ఓటమిని చవి చూస్తామని అనుకోలేదన్నారు. తాను చేసిన తప్పేంటో..తనను ఎందుకు ఓడించారో తెలియడం లేదన్నారు. రాజకీయాల్లో చూడాల్సింది ఇంకా చాలా ఉందని అనిపిస్తోందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే నైజం చంద్రబాబుది కాదని విమర్శలు గుప్పించారు. రాజకీయాలలో విలువలు పాటించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని..లక్షల కోట్లు ప్రజా సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. ఏ రోజు తన భార్యతో గాని తన పిల్లలతో గాని పది నిమిషాలు కూర్చున్న పరిస్థితి లేదని..తమ నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృఎద్ధిపై చర్చకు తాను సిద్ధమని ఉద్ఘాటించారు. గతంలో కంటే తన హయాంలో 20, 30 రెట్లు ఎక్కువ అభివృఎద్ధి చేసినట్లు పేర్కొన్నారు. తాను నడవలేని స్థితిలో ఉన్నా .. ప్రతి గడపగడపకు కాలినడకన తిరిగానన్నారు. ప్రజల తీర్పును మనస్ఫూర్తిగా తీసుకోలేకపోతున్నానన్నారు. ధనంజయ రెడ్డి లాంటి చెత్త అధికారిని పెట్టుకోవడం వల్ల ఎమ్మెల్యేలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ధనంజయ రెడ్డి ఎమ్మెల్యేలను రేపు .. ఎల్లుండి అంటూ ఐదు సంవత్సరాల తరబడి తిప్పించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనుంజయ రెడ్డిని ముఖ్యమంత్రి గుడ్డి విశ్వాసంతో నమ్మారని.. ప్రజలకు సేవ చేయడం కోసం ధనుంజయ రెడ్డి కాళ్ల చుట్టూ తిరిగేవాళ్లమన్నారు. సచివాలయంలో అధికారులు సరిగా స్పందించేవారు కాదని.. జగన్మోహన్ రెడ్డి ఓడినా .. గెలిచిన ఆయన రియల్ హీరో అని కామెంట్స్ చేశారు. ఆయన చుట్టూ ఉన్న పనికిమాలిన అధికారులు ఆయనను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. రాజకీయాల్లో ఎదురు దెబ్బలు తగిలినా మా నడవడిక మారదన్నారు. లక్షల రూపాయలు విలువ చేసే భూములను పేదలకు ఉచితంగా ఇచ్చాను అది నా తప్పా అంటూ వ్యాఖ్యానించారు. రాజకీయాల కోసం తాను చేసిన అప్పులను తీర్చడానికి తన ఆస్తులు మొత్తం అమ్మినా సరిపోవన్నారు. తన ఆఖరి శ్వాస వరకు రాజశేఖర రెడ్డి కుటుంబంతోనే నడుస్తామన్నారు.

# గిరిసీమల్లో పట్టుకోల్పోయిన వైసీపి

- కేవలం అరకు, పాడేరు నియోజకవర్గాల్లో మాత్రమే గెలుపు
- ప్రభావం చూపించలేని వైసిపి మాజీ మంత్రులు
- తిరుగులేని శక్తిగా గిరిజనుల్లో ఎదిగిన ఎన్డీఏ కూటమి

విశాఖపట్నం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులు వైఎస్సార్సీపీకి పట్టుగొమ్మ లాంటి వారు. వారు కూడా ఈ సారి ఎన్నికల్లో వైఎస్సార్సీపీని వదిలేశారు. ఎందుకు ఇలా జరిగింది. వైఎస్సార్సీపీ ఆవిర్భావానికి ముందు నుంచీ కాంగ్రెస్ అంటే గిరిజనులు ఎంతో ఆప్యాయతను చూపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటే పడి చచ్చేవారు. అందుకే వైఎస్సార్సీపీని వారు ఓన్ చేసుకున్నారు. 2014 ఎన్నికల్లో కానీ, 2019 ఎన్నికల్లో కానీ గిరిజనులు వైఎస్సార్సీపీకి బ్రహ్మరథం పట్టారు.

2024 ఎన్నికల్లో మాత్రం గిరిజనులు కూడా వైఎస్సార్సీపీని మట్టి కరిపించారు. ఏడు స్థానాల్లో కేవలం అరకు, పాడేరు నియోజకవర్గాల్లో మాత్రమే గెలువగలిగారు. మిగిలిన ఇద్దరు మాజీ మంత్రులు పోటీ చేసిన కురుపాం, సాలూరు నియోజకవర్గంతో పాటు రంపచోడవరంలోనూ టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక పాలకొండ, పోలవరం నియోజకవర్గాల్లో జనసేన అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. అంటే ఎన్డీఏ కూటమి తిరుగులేని శక్తిగా గిరిజనుల్లో ఎదిగింది.

ఇందుకు బిజెపి ఒక కారణం కాగా, జనసేన పార్టీ రెండో కారణంగా చెప్పొచ్చు. బిజెపి వారు కొన్ని వేల మంది గిరిజనులను ఎన్నికల నోటిఫికేషన్ కు మూడు నెలల ముందు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిపించే ఏర్పాటు చేశారు. ప్రత్యేక రైలు ద్వారా వారిని రాష్ట్రపతి భవన్ కు తీసుకెళ్లి అక్కడి వాతావరణం, రాజ్ భవన్ ఎలా ఉంటుంది. అందులో ఎంత మంది ఉద్యోగులు ఉంటారు. ఏమి చేస్తుంటారు. అనే విషయాలన్నీ వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ను ఆనుకుని ఉన్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముర్ము రాష్ట్రపతి కావడం వల్ల ఏపీ గిరిజనులు ఆమెను ఓన్ చేసుకున్నారు. ఢిల్లీ నగరంలోని ముఖ్య ప్రదేశాలు వారికి చూపించి బిజెపి గిరిజనుల మన్ననలు పొందగలిగింది. గిరిజనులను ఆకర్షించేందుకు చేసిన కార్యక్రమాల్లో ఇదొకటి.

జనసేన పార్టీకి వీరు స్వతహాగా అభిమానులుగా ఉన్నారు. సినిమాలపై వీరికి కాస్త మోజు ఎక్కువ. ఆ మోజుతోనే పవన్ కళ్యాణ్ పై అభిమానం పెంచుకున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన జనసేన అభ్యర్థులకు ఒక్కో ఎస్టీ నియోజకవర్గం నుంచి సుమారు 20వేల ఓట్ల వరకు రాబట్ట గలిగారు. అంటే గిరిజనుల్లో పవన్ కళ్యాణ్ కు మంచిగానే చోటు దక్కిందని చెప్పొచ్చు. కూటమి



అభ్యర్థులుగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గిరిజనులు గెలిపించారు. మంత్రులుగా పనిచేసిన పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్న దొర వంటి వారు చాలా పర్యాయాలు శాసన సభ్యులుగా గెలిచారు. అయినా వారి గురించి ప్రజలు ఆలోచించలేదు. కేవలం పార్టీల గురించి మాత్రమే ఆలోచించారు. ప్రధానంగా ఏపీలోని ఏజెన్సీ ఏరియాలో ఉన్న గిరిజనుల ప్రభావం ఎస్టీల్లో ఎక్కువగా ఉంది. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లోనే గిరిజన రిజర్వుడు నియోజకవర్గాలు ఉన్నాయి.

# గాజు గ్లాస్ గుర్తు శాశ్వతం

- ప్రాంతీయ పార్టీ హెూదా సాధించిన జనసేన
- ఈ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం
- పోటీ చేసిన అన్ని చోట్లా గెలిచి ఓట్లు, సీట్లు సాధించిన జనసేన




అమరావతి.. జనసేన పార్టీ ఇప్పుడు గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీ హోదా పొందింది. ఇప్పటి వరకూ రిజిస్టర్డ్ పార్టీనే. ప్రాంతీయ పార్టీ హోదా రావాలంటే కొన్ని ప్రమాణాలు అందుకోవాలి. గత ఎన్నికల్లో అన్ని చోట్లా పోటీ చేసినా అందుకోలేకపోయారు. కానీ ఈ సారి మాత్రం పొత్తులతో పోటీ చేసి అనుకున్నది సాధించారు. ఈ ఫలితాలతో 'గాజు గ్లాసు' గుర్తును ఆ పార్టీకి ఈసీ శాశ్వతంగా కేటాయించనుంది. ఎన్నికల సంఘం 2013లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం తెచ్చుకోవాలి. అలాగే రెండు అసెంబ్లీ సీట్లను గెలవాలి. 2019లో జనసేనకు ఆరు శాతం ఓట్లు కంటే కొద్ది ఓట్లు తక్కువ వచ్చాయి. అసెంబ్లీ స్థానం కూడా ఒక్కటే వచ్చింది. కనీసం ఒక లోక్‌సభ స్థానం గెలిచినట్లయినా గుర్తింపు దక్కి ఉండేది. ఏ సీట్లు సాధించకపోయినా ఎనిమది శాతం ఓట్లు వచ్చినా ఈసీ గుర్తింపు వచ్చి ఉండేది. కానీ అవేమీ అప్పటి ఎన్నికల్లో రాలేదు. కానీ 2024లో 21 చోట్ల పోటీ చేసి మొత్తం గెలిచారు. రెండు ఎంపీ సీట్లు కూడా గెలిచారు. ఓటు బ్యాంక్ కూడా ఎనిమిది శాతం దాటిపోయింది. ఇప్పుడు జనసేన గుర్తింపు పొందిన పార్టీ. గుర్తింపు లేనందున జనసేన గుర్తు గాజు గ్లాస్ పై రకరకాల వివాదాలు ప్రారంభించేవారు. కుట్రలు చేసేవారు. ఇక ముందు ఆ అవకాశం లేదు. గాజు గ్లాస్ గుర్తు జనసేనకు మాత్రమే ఉంటుంది. ఇతరులకు కేటాయించే అవకాశాలు ఉండవు. ఎన్నికల కమిషన్ ప్రతీ ఏడాది ఇలా అర్హత ప్రకారం ఓట్లు, సీట్లు సాధించిన పార్టీలను ప్రకటిస్తుంది. ప్రకటించినప్పుడు జనసేన సింబల్ ను శాశ్వతంగా కేటాయిస్తారు. పార్టీ పెట్టిన పదేళ్ల తర్వాత అద్భుతమైన విజయాన్ని జనేసన పార్టీ సొంతం చేసుకుంది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా సాధించలేకపోయిన గుర్తింపును ఇప్పుడు సాధించడంతో జనసేన నేతలు, కార్యకర్తల్లోనూ సంతృఎప్తి వ్యక్తమవుతోంది.

## బాబు కేబినెట్‌లో పవన్, మరో అయిదుగురు!



అమరావతి: చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అవుతారని జనసేన పార్టీ వర్గాల్లో విస్తృఎత చర్చ జరుగుతోంది. బాబు కేబినెట్‌లో ఒక డిప్యూటీ సీఎం, అయిదుగురు మంత్రి పదవులను కోరుతోంది జనసేన. పవన్‌తో పాటు మరో అయిదుగురికి మంత్రి పదవులపై ఆశలు పెట్టుకు న్నారు. మంత్రుల రేసులో నాదేండ్ల మనోహర్, కొణతాల రామకృఎష్ణ, మండలి బుద్ధా ప్రసాద్, బొమ్మిడి నాయకర్, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు. చంద్రబాబు పవన్ మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయి. అయితే బీజేపీ పెద్దల డెరెక్షన్ తర్వాత కేబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది. ఈనెల 9న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**బహిరంగ ప్రకటన**

MANRJ నం. 01/2023

**సాంగ్లీలోని గౌరవనీయ కుటుంబ న్యాయ స్థానం ముందు**

1) రఫీక్ మహమ్మదాసి ప్రధాన్, POA ద్వారా రియాజహమద్ మహమ్మదాసి ప్రధాన్, వయస్సు: 39, వృత్తి: వ్యాపారం, దరఖాస్తుదారు. R/o గౌసియా మంజిల్, దర్గా దగ్గర, అహల్యానగర్, కుప్వాడ్, దరఖాస్తుదారు తాల్, మిరాజ్, జిల్లా సాంగ్లీ, నెం. 9823739197

మరియు

1) మెహరాజ్ షేక్, (పెళ్ళి తర్వాత పేరు) మెహరాజ్ రఫిక్ ప్రధాన్), ...ప్రత్యర్థి వయస్సు: 32, వృత్తి: గృహిణి, ఇం.నం. 28/179, షిర్డీ సాయిబాబా నగర్, హైదరాబాద్, తెలంగాణ-500055, నం. 9652133629, 7989617530, 8522899044.

పైన పేర్కొన్న దరఖాస్తుదారు కుటుంబ న్యాయస్థానం, సాంగ్లీ ముందు దరఖాస్తు నం. MANRJ నం. 01/2023ని దాఖలు చేశాడని గమనించండి, అయితే పైన పేర్కొన్న దరఖాస్తు ప్రతిపాది హాజరు కావడానికి కుటుంబ న్యాయస్థానం ముందు జాబితా చేయబడింది. అయితే అది సాధ్యం కాదు ప్రతివాదికి సాధారణ సేవ ద్వారా నోటీసును అందజేయండి, అందువల్ల గౌవరనీయమైన న్యాయస్థానం ప్రత్యామ్నాయ సేవ ద్వారా సేవను ఆదేశించింది. అంటే పబ్లిక్ నోటీసు ప్రతివాదికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది, మీరు దరఖాస్తుకు పోటీ చేయాలనుకుంటే, మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ ద్వారా 9/7/2024, 11.00 గంllలకు హాజరుకావలసి ఉంటుంది మరియు మీరు తదుపరి నోటీసుపై ఆధారపడదలచిన మీ రక్షణలో పత్రాలను సమర్పించండి. పైన పేర్కొన్న తేదీ మరియు సమయానికి మీరు హాజరు కావడానికి డీఫాల్ట్‌గా, మీరు లేనప్పుడు దరఖాస్తు నిర్ధారణ కోసం కొనసాగుతుంది మరియు దానికి సంబంధించి తదుపరి నోటీసు ఇవ్వబడదు. ఈ 03/06/2024 రోజున నా చేతికి అందించబడింది.

**సాంగ్లీ రిజిస్ట్రార్ (లీగల్)**

**AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE**

Do join us to learn more about Mutual Funds.

**Date and Venue:**

Saturday, 8th June 2024; 5:00 p.m. onwards.
at Marigold Hotel, 7-1-25, Ameerpet Road, Leelanagar, Begumpet, Hyderabad - 500 016, Telangana.
For registration, please contact: Sarode Nagaraju, Mobile: 97001 04401.
Registration is compulsory.
The registration time will be from 9:30 am to 4:00 pm.
No walk-ins will be allowed.

Azadi Ka Amrit Mahotsav | HDFC MUTUAL FUND BHAROSA APNO KA

**An Investor Education and Awareness Initiative**

Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.

**Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.**

**FORM NO. INC-26**

[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 ప్రకారం]
తెలంగాణ రాష్ట్రం నుండి గుజరాత్ రాష్ట్రానికి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చిన విషయంలో
సెంట్రల్ గవర్నమెంట్/రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ ముందు
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30లోని సబ్-రూల్ (5) క్లాజ్ (a) విషయంలో
మరియు
గతి అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని రిజిస్టర్డ్ కార్యాలయాన్ని యూనిట్ నెం. 211, భవనం నం. 2B, రహేజా IT పార్క్ మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం, 500081"
**(CIN: U74999TG2017PTC117042)**

దరఖాస్తుదారు

గతి అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("కంపెనీ") ప్రత్యేక తీర్మానాల పరంగా కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పును ధృవీకరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి (ప్రాంతీయ డైరెక్టర్) దరఖాస్తు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. 22 మే, 2024న జరిగిన కంపెనీ సభ్యుల అదనపు సాధారణ సమావేశంలో ఆమోదించబడింది, కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని **యూనిట్ నంబర్ 211 నుండి మార్చడానికి వీలు కల్పిస్తుంది. భవనం నం. 2B, రహేజా IT పార్క్ మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం అపెక్సన్ హౌస్, ఇస్కాన్ ఫ్లైఓవర్ సమీపంలో, S.G. హైవే వెలుపల, B/H మారుతీ 360 డిగ్రీలు, బోడక్‌దేవ్, అహ్మదాబాద్, అహ్మదాబాద్ నగరం, గుజరాత్, భారతదేశం, 380054" గుజరాత్ రాష్ట్రంలో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, అహ్మదాబాద్, గుజరాత్ అధికార పరిధిలో ఉంది.**

కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో ప్రతిపాదిత మార్పు ద్వారా ఆసక్తిని ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా MCA-21 పోర్టల్‌లో (www.mca.gov.in) పెట్టుబడిదారుడి ఫిర్యాదు ఫారమ్ లేదా డెలివరీ చేయడానికి కారణాన్ని దాఖలు చేయడం ద్వారా బట్వాడా చేయవచ్చు లేదా అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపండి, అతని/ఆమె ఆసక్తి యొక్క స్వభావం మరియు వ్యతిరేకత యొక్క స్వభావాన్ని పేర్కొంటూ అఫిడవిట్ ద్వారా మద్దతు ఇవ్వండి, ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ 2వ ఫ్లోర్, కార్పొరేట్ భవన్, GSI పోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068, తెలంగాణ ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజులలోపు పైన పేర్కొన్న చిరునామాలో కంపెనీకి దాని నమోదిత కార్యాలయంలో ఒక కాపీని అందించండి.

**GATHI ANALYTICS PRIVATE LIMITED**
**కొరకు మరియు తరపున**
**విను వెంకటేష్**
**డైరెక్టర్, DIN: 09773796**
**స్థలం : బెంగళూర్**

ఒక సినిమాలో అన్నట్లు 'నాకు ఏ డ్రస్సు కావాలో, నేను ఏ ఆహారం తినాలో, నేను ఏ పనిని ఎలా చేయాలో నా కన్న ముందు మీరే నాపై ఉన్న అవ్యాజమైన ప్రేమతో చేసేస్తారు. నేను చేయాల్సిన పనిని నాకన్న ముందు మీరే పూర్తి చేస్తారు. నాకు ఏది ఇష్టమే, ఏది అయిష్టమో తెలుసుకోకుండా అన్నీ మీరే చేసి పెడతారు. మరి నా కోరికలు, ఇష్టాయిష్టాలు తీర్చుకోవడానికి నాకు అవకాశమే ఇవ్వకపోతే ఎలా నాన్న ?' అని తండ్రితో అన్న కొడుకు డైలాగులు మనకు గుర్తున్నాయి. ఒక సున్నితమైన కొడుకు అన్న ఆ మాటలు తల్లితండ్రులకు ఒక గుణపాఠం కావాలి. అతి ప్రేమ పేరుతో పిల్లల్ని "అతిగారాబం లేదా పాంపరింగ్" చేస్తున్న తల్లితండ్రులు తమ పిల్లల భవిష్యత్తు, వ్యక్తిత్వ నిర్మాణం, స్వయంశక్తి మీద ఆధారపడడం, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను ఛేదించడం, జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ఉద్యోగ సాధన నైపుణ్యాలను ఒంట పట్టించుకోవడం లాంటి సుగుణాలకు దూరంగా బలహీన వ్యక్తులుగా పెరిగేట్లు మార్చుతున్నారని ఆధునిక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అతిగారాబం పిల్లల ప్రవర్తనలో ప్రతికూల మార్పులకు ఆజ్యం పోస్తుంది. పాంపరింగ్ అనేది పిల్లల పాలిటశాపంగా మారింది. తల్లితండ్రులు, తాతబామ్మలు, కుటుంబ సభ్యులు చేస్తున్న అతిగారాబంతో నేటి పిల్లల్ని స్థూలకాయులుగా మారి, మానసిక మందబుద్ధులుగా మిగిలి పోతున్నారు. ఖరీదైన వసతుల కల్పన,

## పర్యావరణ నష్టం నిశ్శబ్ద సంక్షోభం

ఖరీదైన కానుకలు, విలాసవంతమైన జీవన విధానాలు, పిల్లలు చేసే ప్రతి చిన్న పనిని నీకు చేయరాదంటూ తల్లితండ్రులు లాక్కొని పూర్తి చేయడం, చిన్న పనులకు సహితం కార్లలో తిప్పడం, పిల్లలకు బట్టలు ధరింపజేయడం, అన్నం ముద్దలు సహితం తినిపించడం, పిల్లలకు చిన్న చిన్న పనులు కూడా అప్పగించకపోవడం, పిల్లల అవసరాలను అడగక ముందే పూర్తి చేయడం, స్వతంత్ర ఆలోచనలకు అవకాశాలు ఇవ్వకపోవడం, కాలికి చెప్పులు లేదా షూలు వేయడం, ఏడిస్తే ఏదైనా అందించడం లాంటి నిత్య దినచర్యలను తల్లితండ్రులే ప్రేమగా, అప్రయత్నంగా చేయడం లాంటి అనేక చర్యలు 'పాంపరింగ్ లేదా అతిగారాబం' కిందికి వస్తాయి. ఒక బొమ్మ కావాలని పిల్లాడు ఏడిస్తే, వెంటనే తల్లితండ్రులు కొనిస్తే ఆ పిల్లాడికి ఏడిస్తే ఏదైనా కొనిపెడతారనే దురభిప్రాయం లేత మనసులో నాటుకు పోతుంది. ఇలాంటి సంఘటనలు పిల్లల్ని మొండి వారుగామార్చుతుంది. గారాబం హద్దులు మీరితే పిల్లల్ని బలహీనులుగా మార్చుతుంది. వయస్సును మరిచి నిత్యం నిద్ర లేపడం, బ్రష్ చేయించడం, స్నానం చేయించడం, బట్టలు వేయడం, తల దువ్వడం, అన్నం ముద్దలు తినిపించడం, కాలు కింద పెట్టకుండా విలాసవంతంగా పెంచడం, పిల్లల పడకను సరి చేయడం, హోమం వర్క్ సహితం చేసి పెట్టడం, పుస్తకాల బ్యాగు సర్దడం, మార్కులను చూసి అతిగా మురిసి పోవడం లాంటి దినచర్యలు అతి చిన్న వయస్సులో ఉన్న పిల్లలకు అవసరం కావచ్చు. కాని పిల్లల వయస్సు పెరిగిన కొద్దీ వారికి "పరిమిత స్వేచ్ఛ"ను ఇవ్వాలి. పిల్లలు తమ పనులు తామే చేసుకునే విధంగా అలవాటు చేయాలి. తల్లితండ్రులపై ఆధారపడడం క్రమంగా తగ్గించాలి. స్వతంత్ర ఆలోచనలు చేసే విధంగా వారికి పనులను అప్పగించాలి. తప్పు చేస్తే సవరించాలి, పనిలో దాగిన కష్టం తెలియజేయాలి. శ్రమను గౌరవించడం నేర్పించాలి. ఒకసారి పొరపాటు చేస్తేనే సరైన మార్గం ఏమిటో అర్థం అవుతుంది. పాంపరింగ్ వల్ల బాలల్లో మానసిక బహువ్యాధి రుగ్మతలు (చైల్డ్ సింద్రోమ్) పెరుగుతాయి. ఇతరులపై ఆధారపడడం అలవాటు అవుతుంది. ప్రతి చిన్న పనికి ఇతరుల వైపు చూడాల్సి వస్తుంది. పిల్లలు పెరుగుతున్న కొద్దీ వారికి సమయానుకూలంగా స్వేచ్ఛను ఇవ్వడం మరువకూడదు. అతిగారాబంగా పెరిగిన పిల్లల్లో మనోబలం తక్కువగా ఉంటుంది. తమకు ఇష్టమైన ఆటపాటల్ని తల్లితండ్రులు పిల్లలపై రుద్ద రాదు. పిల్లల్ని స్వతంత్రంగా ఆలోచించే అవకాశాలు ఇవ్వాలి. మంచి చెడుల విచక్షణను నేర్పించాలి. పిల్లలు చేసే చిన్న చిన్న పనులను మెచ్చుకోవాలి, మరింత మెరుగ్గా చేయాలంటూ నచ్చజెప్పాలి. సామాజిక, భావోద్వేగ బోధనలు అర్థం చేయాలి. తల్లితండ్రులు చేసే పనులు మాత్రమే పిల్లలకు మార్గదర్శకాలు అవుతాయని మరువరాదు. అమ్మ నాన్న చేసే ప్రతి పని పిల్లలకు చూసి నేర్చుకునే పాఠం అవుతుంది. తల్లితండ్రుల అలవాట్లు, జీవనశైలి పిల్లలకు వ్యక్తిత్వ పునాదిగా పని చేస్తుంది. పిల్లలు అడిగే ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెబుతూ వారిలో ప్రశ్నించే సుగుణాన్ని పెంచి పోషించాలి. సరైన నిర్ణయాలు తీసుకోవడం అలవాటు చేస్తూ, సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ముందుకు సాగడం నేర్పాలి. ఇతరుల పట్ల సహానుభూతితో ఉండడం, పెద్దల్ని గౌరవించడం, గురువుల్ని దైవ సమానంగా చూడడం, సమయ సందర్భాలను బట్టి ప్రవర్తన మార్చుకోవడం నేర్పాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లితండ్రుల మీదనే అధికంగా ఉంటుందని మరువరాదు. తల్లితండ్రులు చేసే అతిగారాబం పిల్లలకు శాపంగా మారుతుందని గమనిస్తూ వారిలో వినూత్న ఆలోచనలకు అంకురార్పణ చేయాలి. 'నాకు అన్నీ సాధ్యమే' అనే విధంగా పిల్లల మనోబలాన్ని పెంపొందించాలి. దినచర్యలో ఎదురయ్యే కష్టనష్టాలను అధిగమించే అవకాశాలు అందివ్వాలి. తల్లితండ్రుల ప్రేమ, ఆప్యాయతలు పిల్లల క్రమశిక్షణాయుత ఎదుగుదలకు అవరోధం కారాదు. మంచి పని చేసినపుడు ప్రేమతో ఆలింగనం చేసుకోవడం, శుభాకాంక్షలు తెలపడం, సంతోషాలను వ్యక్తం చేయడం తప్పు కాదు. చిన్నారులు చేసుకోగలిగే పనులను వారికే అప్పగించాలి లేదా అలవాటు చేయాలి. ప్రతి చిన్న పనికి తల్లితండ్రుల మీద ఆధారపడడం తగ్గించాలి. పిల్లలకు నేర్చుకోవాలనే తపన ఉంటుంది. అన్వేషణ గుణం పుడుతుంది. పిల్లలు చేస్తున్న పనులను ఆపి, నీకు చేయరాదంటూ తల్లితండ్రులు పూర్తి చేయడం మంచిది కాదని, అది పిల్లలను సోమరులుగా మార్చుతుందని తెలుసుకోవాలి. పిల్లల ఆసక్తులను గమనించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. 'నువ్వు చాలా చిన్నోడివి, నీకు ఈ పనులు చేసుకోవడం తెలియదు' అంటూ తల్లితండ్రులు పిల్లల్ని పరులపై ఆధారపడే జీవులుగా పెంచరాదు. పిల్లలతో కలిసి ఆడడం, చిన్న చిన్న పనులు చేయడం, చేయమని పిల్లల్ని ప్రోత్సహించడం, పొరపాట్లు సరి చేయడం లాంటివి పిల్లల్లో జీవన నైపుణ్యాలను పెంచుతాయి. పిల్లలకు అవకాశాలు కల్పించడం, బాధ్యతాయుతంగా పెరగడం నేర్పండి. 'అతిగారాబం లేదా పాంపరింగ్' ఫలితం గా ఇతరులపై ఆధారపడడం, బాధ్యతలు తీసుకోవడంలో వెనుకబడడం, స్వార్థగుణం పెరగడం, నిర్ణయాలు తీసుకునే విషయాల్లో విఫలం కావడం, స్వతంత్రంగా పనులు చేయడానికి శ్రద్ధాసక్తులు చూపకపోవడం, మానవ సంబంధాల్లో వెనుకబడి పోవడం, మొండి/పెంకి తనం పెరగడం, కష్టాలను తట్టుకునే శక్తి సడలడం, చిన్న చిన్న విషయాలకు మనస్థాపం పొందడం/ ఆత్మహత్యల వరకు ఆలోచనలు చేరడం, మూర?ంగా ఆలోచించడం, విచ్చలవిడితనం పెరగడం, వృధా ఖర్చులు పెరగడం, లోకజ్ఞానం కొరవడడం, వినూత్న స్వతంత్ర ఆలోచనలకు దూరంగా ఉండడం, సృజనశీల ఆలోచనాశక్తిని కోల్పోవడం, వాస్తవాలను ఎదురించే ధైర్యం కొరవడడం, శారీరక మానసిక సమతుల్యత లోపించడం లాంటి దురలవాట్లు పిల్లలకు అలవడతాయి. పిల్లలకు ఎదురయ్యే సాధారణ సమస్యల పరిష్కారాలను వారికే వదిలేయడం, పిల్లలు ఏడ్చిన ప్రతి సారి వారి కోరికలను విధిగా తీర్చడం తల్లితండ్రులు చేసే అతి ప్రమాదకర పొరపాటు అని తెలుసు కోవాలి. అవసరం లేని కోరికలను అడక్క ముందే తీర్చడం అనేది పాంపరింగ్ కిందికి వస్తుంది. అతిగారాబంతో పెద్దలను గౌరవించడం మర్చిపోతారు. విచిత్ర ప్రవర్తన, ఇతరులను చులకనగా చూడడం, అకారణంగా ఆవేశ పడడం, సుఖ వస్తువులకు ఇచ్చే విలువను మనుషులకు ఇవ్వకపోవడం, వస్తుపరమైన సంతోషాలకు బానిసలు కావడం, క్రమశిక్షణను అవహేళన చేయడం లాంటి దురలవాట్లకు బానిసలు అవుతారు. "పదేళ్ళ వయస్సులో అమ్మాయి అతిగా మేకప్ చేసుకోవడం, 12 ఏండ్లకు డేటింగ్ ఆలోచనలు చేయడం, 14 ఏండ్లకు అశ్లీల డ్రస్సులు వేసుకోవడం జరిగితే 16 ఏండ్లకే గర్భవతి అయినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని" తల్లితండ్రులు తెలుసు కోవాలి. "ప్రేమిస్తే పోయేదేముంది, తిరిగి ప్రేమిస్తారని" తెలుపుతూ తల్లితండ్రులు పిల్లల్ని జాగ్రత్తగా పెంచాలి. "ప్రేమ హద్దలు మీరితే, అతిగారాబం పిల్లల్ని పరాన్నజీవిగా మార్చుతుందని" అర్థం చేసుకోవాలి. పిల్లల్ని తరుచుగా ఇతరులతో పోల్చడం, మనసు నొప్పించేలా ప్రవర్తించడం, తిట్టడం, కొట్టడం, ఆత్మవిశ్వాసం దెబ్బతీయడం, పనుల్లో తప్పులకు పట్టం కట్టడం లాంటివి పిల్లలపై ప్రతికూల ప్రభావాలకు కారణం అవుతాయి. తల్లితండ్రులు చూపే ప్రేమాభిమానాలు విలువైనవి, అమూల్యమైనవి. "నేను పడే కష్టం నా పిల్లలు పడకూడదు" అనే తల్లితండ్రుల అభిప్రాయం పవిత్రమైనదే అయినా అవసరమైన చోట కఠినంగా ఉండడం మరిచి పోరాదు.

కష్టం ఏమిటో తెలియని వారికి సుఖం విలువ తెలియదు. నష్టం ఏమిటో తెలియని వారికి లాభం విలువ తెలియదు. కాలం, డబ్బు, చదువు విలువ తెలియని వాడికి జీవితం విలువ తెలియదు. పిల్లల్ని ఏ లోటు లేకుండా పెంచాలనుకోవడం వారిలో శారీరక, మానసిక సమస్యలకు కారణం అవుతుంది. గారాబంగా పెంచుతూ, పరిమిత స్వేచ్ఛను అందిస్తూ, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదిగే విధంగా తల్లితండ్రులు తమ పిల్లల్ని సన్మార్గంలో పెంచాలి. నేటి పిల్లలే రేపటి బాధ్యతగల పౌరులనే నానుడిని నిజం చేయాలి.

# క్లిష్ట సమయంలో నరేంద్రుడికి ఏపీ అండ

- మరి ఆంధ్రుల ఆశలు నెరవేరేనా !
- 400 పార్లమెంటు స్థానాలంటూ కొన్ని సంస్థల సర్వేలు
- అందరి అంచనాలు తలకిందులైన వ్యవహారాలు
- బిజెపి కి స్వంతంగా కేవలం 240 పార్లమెంటు స్థానాలు
- ప్రభుత్వ ఏర్పాటులో కూటమి భాగస్వాములపై ఆధారం తప్పని సరి

కైలాసాని శివప్రసాద్
9440203999



ఈ ఎన్నికల్లో యన్.డి.ఏకు 400 పైగా పార్లమెంటు స్థానాలు దక్కుతాయని భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలు ఆశించారు. ఈ విషయాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పలు ఎన్నికల బహిరంగ సభల్లో వెల్లడించారు. అందుకు అనుగుణంగానే ఎన్నికల అనంతరం దేశంలోని అన్ని జాతీయ మీడియా సంస్థలు వెలువరించిన పోస్ట్ పోల్ సర్వే లలో కూడా నరేంద్ర మోడీ చెప్పినట్లుగా యన్.డి.ఏ కు దాదాపుగా 350 నుంచి 400 పార్లమెంటు స్థానాలు లభిస్తాయని వెల్లడించడం గమనార్హం. బిజెపి జాతీయ పార్టీ అగ్ర నేతలు మరియు జాతీయ మీడియా సంస్థల అంచనాలు తలక్రిందులు చేస్తూ ప్రజలు యన్.డి.ఏ కు కేవలం 292 పార్లమెంటు స్థానాలు మాత్రమే ఇచ్చారు. ఇందులో బిజెపి కి స్వంతంగా 240 పార్లమెంటు స్థానాలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఐ.యన్.డి.ఐ.ఏ కూటమి అనూహ్యంగా పుంజుకొని ఈ ఎన్నికల్లో 234 పార్లమెంటు స్థానాలు సాధించింది. ఈ పరిణామంతో భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అదేసమయంలో నరేంద్ర మోడీ సారథ్యంలో మూడవ పర్యాయం కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బిజెపికి యన్.డి.ఏ సహచర మిత్రుల అవసరం ఏర్పడింది. యన్.డి.ఏ సహచర మిత్రులలో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు 12 పార్లమెంటు స్థానాలు సాధించిన బీహార్ రాష్ట్రానికి చెందిన జె.డి.యు అధినేత నితీశ్ కుమార్ ల మద్దతు బిజెపికి కీలకంగా మారింది. ఇంతటి క్లిష్ట సమయంలో గత పది సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ నిరాధారణకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో యన్.డి.ఏ కు అత్యధికంగా 21 స్థానాలు ఇవ్వడం విశేషం. యన్.డి.ఏ మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 16 పార్లమెంటు స్థానాలు పొంది యన్.డి.ఏ లో బిజెపి తర్వాత అత్యధిక స్థానాలు పొందిన రెండవ అతి పెద్ద పార్టీగా అవతరించడం గమనార్హం. అదేవిధంగా యన్.డి.ఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ భాగస్వాములైన భారతీయ జనతా పార్టీకి మూడు, జనసేన పార్టీకి రెండు పార్లమెంటు స్థానాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజయాన్ని అందించారు. అదేసమయంలో పార్లమెంటు తో పాటూ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164 స్థానాలలో గెలిపించి యన్.డి.ఏ కు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆధాయ వనరులు కోల్పోయి నడి రోడ్డుపై కట్టు బట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిపరచ వలసిన భాధ్యత పూర్తిగా కేంద్రప్రభుత్వం పై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం పై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నరేంద్ర మోడీ సంర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణిలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా యన్.డి.ఏ కు ఈ విధమైన ఘన విజయాన్ని అందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరో మారు పెట్టుకున్న ఆశలను నెరవేర్చవసిన భాధ్యత నరేంద్ర మోడీ పై అధికంగా ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. అందుకు అనుగుణంగా విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నెరవేర్చవలసిన అంశాలను యుద్ధ ప్రాతిపధికన నెరవేరునట్లు నరేంద్ర మోడీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. 2014 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ఎన్నికల బహిరంగ సభల్లో పాల్గొన్న నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిల్లీ తలదన్నే రాజదాని నిర్మించి రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు. మోడీ మాట ఇస్తే గ్యారంటీ అని ఇటీవల దేశమంతా మారుమోగుతుంది. అయినా స్వయంగా మోడీ హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా రాష్ట్రానికి కల్పించిన దాఖలాలు ఇప్పవరకు లేవు. కనుక ప్రస్తుతం రాష్ట్రం ఉన్న దయనీయమైన పరిస్తితిని పరిగణిలోకి తీసుకుని రాష్ట్రానికి కనీసం పది సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడీగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే తమ స్వంతనిదులతో నిర్మించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉంది. కానీ పోలవరం ప్రాజెక్ట్ గత పది సంవత్సరాల నుంచి ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు అవసరమైన పూర్తి స్థాయి నిదులు కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా విభజన చట్టంలో పొందుపరచిన విధంగా రాష్ట్రానికి రైల్వే జోన్ కేటాయించాలి. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలు దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలుగా అధికారికంగా గుర్తించబడ్డాయి. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిదులు కేటాయించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉంది. కేంద్రం ఇప్పటి వరకు కేవలం 1050 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి విభజన చట్టం ప్రకారం సమృద్ధిగా నిదులు కేటాయించాలి. అకస్మాత్తుగా రాష్ట్రం విడిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్యోగ, ఉపాది అవకాశాలు పూర్తిగా కోల్పోయింది. పర్యవసానంగా రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు ఇబ్బంది పడకూడదని విశాఖ పట్నం నుంచి చెన్నై వరకు పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. కానీ దీనికి ఇంతవరకు నామమాత్రంగానైనా పునాది పడలేదు. కనుక రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు పడుతున్న భాదలు అర్ధం చేసుకుని వెంటనే రాష్ట్రంలో కొంత వరకైనా నిరుద్యోగం నిర్మూలించేందుకు విభజన చట్టంలో పొందుపరచిన విశాఖపట్నం నుంచి చెన్నై వరకు పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలన కొరకు కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరచారు. వెంటనే కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ దీర్ఘకాలం తెలుగు ప్రజలు ఉద్యమం చేసి 32 మంది ప్రాణాలు కోల్పోగా విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఈ ఉక్కు కర్మాగారం ప్రపంచంలోని తెలుగు ప్రజలందరి సెంటిమెంటుతో ముడిపడి ఉంది. ప్రస్తుతం ఈ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంబించింది. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెటనే ఉపసంహరించుకుని విశాఖ పట్నం ఉక్కు కర్మాగారానికి క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలి. ఈ అంశాలన్నీ నెరవేర్చడంతో పాటూ ప్రత్యేకంగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని బావించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోడీకి ఈ ఎన్నికల్లో బ్రహ్మరధం పట్టారు. రాష్ట్ర ప్రజలు మరో మారు తన పై పెట్టుకున్న ఆశలు నరేంద్ర మోడీ ఎంతవరకు నెరవేరుస్తారో చూద్దాం.

# ఆంధ్ర ప్రదేశ్‌లో చరిత్ర తిరగ రాసిన కూటమి

- ఫలించిన బాబు, పవన్ల పొత్తులు వ్యూహం
- ఎన్నికలలో సీట్లపై కాస్త వెనక్కి తగ్గిన జనసేనాని
- 21 సీట్లకు అంగీకరించి అన్నీ గెలిపించుకున్న గ్లాస్ పార్టీ
- జగన్ కు చుక్కలు చూపించిన ఓటర్లు
- కేవలం 11 స్థానాలకే పరిమితమైన పంకా పార్టీ
- గూండా గిరి, బెదిరింపులకు ధీటైన సమాధానం

కామిడి సతీశ్ రెడ్డి
9848445134



ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జగన్ కి చుక్కలు చూపించాయి. జగన్ పాలన మీథ విసుగు చెందిన ఓటర్లు నిశ్శబ్ద విప్లవం లా ఓటు వేసి కనీసం ప్రతీ పక్ష హోదా కూడా ఇవ్వక పోవడం ,జగన్ పాలన మీథ పూర్తి వ్యతి రేకత, బై బై జగన్ అంటూ దిమ్మ తిరిగే తీర్పు ఇచ్చారు. మంత్రులను కూడా చిత్తు చిత్తుగా ఓడించారు. కసి తో ఓటర్లు సంచలన తీర్పు ఇచ్చారు. 2019 ఎన్నికలలో టి.డి.పి 23 స్థానాలు ,జనసేనా ఒకటి,వై.సి.పి 151 స్థానాలు సాధించాయి. ప్రస్తుతం ఈ కూటమిలో భాగంగా టి.డి.పి 135, జనసేన 21,భాజాపా ఎనిమిది వై.సిపి 11 స్థానాలలో గెలుపొందాయి. ఎనిమిది జిల్లా లలో కనీసం జగన్ పార్టీ ఖాతా కూడా తెరువ లేదు. రాయలసీమలో ఏడు సీట్లకే పరిమితం అయింది. జగన్ పాలన పట్ల తీవ్ర వ్యతిరేఖత రావడం,అక్రమ కేసులు పెట్టీ చంద్ర బాబు నాయుడు ను జైల్ కి పంపడం,గుండా గిరి, బెదిరింపులులతో విసుకు చెందిన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైఎస్సార్సీపీ పార్టీకి జలక్ ఇచ్చారు తమ రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం జనసేన భాజపా పొత్తులో ఉండే మహా కూటమి సరైనదని ఆలోచించి నిర్ణయం తీసుకొని తమ అమూల్యమైన ఓటును వేసి అఖండమైన మెజార్టీని అందించి కొత్త చరిత్రకు నాంది పలికారు. జగన్ను అదా పాతాళానికి తొక్కేస్తా తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణ్ కాదు నా పార్టీ జనసేన కాదు అని చెప్పి మరి ఫ్యానుకు పాతేరేశారు పవన్ కళ్యాణ్ వైసీపీని పూర్తిస్థాయిలో విడిచేశారు జగన్కు పగలే పవన్ చుక్కలు చూపించారు పోటీ చేసిన అన్ని అసెంబ్లీ లోక్సభ స్థానాలలో దక్కించుకొని వకీల్ సాబ్ అద్భుతమైన సయోధ్య చేశారు. జనసేన న ను యుద్ధసేనగా మార్చిన సేనాని ప్రతి అడుగు ఆచి తూచి వేశారు. ప్రతిసారి జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి నాలుగు పెళ్లిళ్ల దత్తపుత్రుడు ప్యాకేజీ స్టార్ అంటూ వ్యక్తిగత సహనానికి పరీక్ష పెట్టీ ఎన్నో రకాలుగా దుర్భసలాడారు. మన వైపు సింహం సింగిల్ గా వస్తుంది అంటూ పొత్తు కుదరకుండా చివరకు వైసీపీ పెద్దలు ప్రయత్నించారు. జనసైనికుల్లో కొంత ప్రచారం పోయింది. దీంతో పవన్ తగ్గుతారని వైసీపీ పెద్దలు అంచనా వేశారు. ఆయన తగ్గేదేలె అన్నట్టు ప్రచారం చేసారు. అటు జగన్తో అటు కాపు పెద్దలుగా చలామణి అవుతున్న మరి కొదరితో తలబడుతూనే సొంత ఇంటిని చక్కగా నిర్మించారు. ఎవరు ఎన్ని దాడులు చేసినా దాడులకు బెదిరిది లేదనుకుంటూ సవాలు విసిరారు. నా ప్రాణం పోయినా సరే నేను జగన్ను ఓడిస్తా అంటూ శపథం చేశారు. పవన్ కళ్యాణ్ బిజెపి జనసేన టిడిపి పొత్తులో పవర్ ఆఫ్ పవనిజం కింగ్ మేకర్ గా మారారు .ఇటు చంద్రబాబు అటు బిజెపి పెద్దలు తొలుత పొత్తులకు సిద్ధం కాకుండా జనసేనని మాత్రం పొత్తులలో అన్ని తానేగా వ్యవహరించారు. బిజెపి పెద్దలను ఒప్పించడానికి నానా ఇబ్బందులు పడ్డారు. పొత్తుల కోసం బిజెపి పెద్దలతో ఎన్నో చివాట్లు తిన్నా చివరికి కమలం పెద్దలను పొత్తులకు ఒప్పించడంలో సఫలీకృతం అయ్యారు. చంద్రబాబుతో కూడా ఎప్పటికప్పుడు చర్చిస్తూ కూడ పొత్తులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో తన పార్టీ పోటీ చేసే స్థానములు తగ్గించుకోవలసి వచ్చిన ఆయన సంతోషంగా సమ్మతించారు. దీని కోసం టిడిపి తనకు ఇచ్చిన 24 సీట్లు బిజెపి కోసమని త్యాగం చేశారు.

పోటీ చేసిన 2 లోక్ సభ, 21 ఎసెంబ్లీ సీట్లలో ఘన విజయం వంద శాతం విజయం తో పార్టీలో సరికొత్త జోష్ నింపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సరికొత్త రికార్డు నమోదు చేసింది. పోటీ చేసిన అన్నిచోట్లా ఆ పార్టీ విజయం సాధించింది. పదేళ్ల రాజకీయ ప్రయాణంలో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గతేడాది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం గెలుపొందిన ఆ పార్టీ.. ఈసారి ఏకంగా పోటీ చేసిన 2 లోక్ సభ, 21 ఎసెంబ్లీ సీట్ల లో స్థానాల్లోనూ విజయం సాధించింది. తోక పార్టీ అంటూ విమర్శలు చేసిన వారికి ఈ విజయంతో గట్టి బదులిచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటూ మొదటినుంచీ చెప్తూ వచ్చిన జనసేనాని పవన్ కళ్యాణ్ కీలక సమయంలో టిడిపి తో పొత్తు ప్రకటించారు. సీట్ల సర్దుబాటు సమయంలో ఆయన 24 స్థానాల్లో పోటీ చేస్తామని తొలుత ప్రకటించారు. తర్వాత మూడు స్థానాలు మిత్రపక్షాలకు విడిచిపెట్టారు. దీంతో కొందరు 'సీనియర్' నేతలు పవన్కు 'ఉచిత' సలహాలు ఇచ్చారు. ఆయనకు లేఖాస్త్రాలు సంధించారు. కానీ, వారి 'పల్లకి మోత'లకు ఎక్కడా పవన్ కళ్యాణ్ తలొగ్గలేదు. వారికి సమాధానం కూడా ఇచ్చిందే లేదు. తన పనిని చేసుకుంటూ పోయారు. 21 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందరినీ ఒంటిచేత్తో గెలిపించుకోగలిగారు. గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలుపుతున్నాం. ఎక్కువ సీట్లు తీసుకుని ప్రయోగాలు చేసే బదులు, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని నిర్ణయించాం. అని అన్నారు .98 శాతం గెలుపు గుర్రాలు ఉండేలా అభ్యర్థులను ఎంపిక చేశారు. 60, 70 స్థానాలు కావాలని కొందరు అంటున్నారు. గత ఎన్నికల్లో కనీసం 10 స్థానాలు గెలిచి ఉంటే ఎక్కువ స్థానాలు అడిగేందుకు అవకాశం ఉండేది" అని ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా అవన్నీ దాటుకుని తెదేపా-జనసేన,భాజాపా గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన చెప్పినట్లే ఆ పార్టీ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోయే నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అనుకుందాం. జనసేనాని పవన్ కళ్యాణ్ కి ఉపముఖ్యమంత్రి లేదా హోం మంత్రి పదవి కట్టబెడతారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఏది ఏమైనా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు జగన్ పార్టీ ను పాతరపెట్టి కూటమికి విజయం అందించి తమ సత్తా చాటారని అనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు రావాలని అందరూ ఆకాంక్షిద్దాం. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతగా ఉంటూ అరమరికలు లేకుండా అభివృద్ధిలో పోటీపడి తెలుగు రాష్ట్రాలు మరింతగా అభివృద్ధి చెందాలని ప్రతి తెలుగు బిడ్డ కోరుకుంటున్నారు..

# భవిష్యత్ తెలంగాణ బహుజనులదేనా..!

బి పుల్లెంల గణేష్
9553041549



భారతదేశ పార్లమెంటు 18వ లోక్ సభకి జరిగిన ఎన్నికల్లో భాగంగా నిన్న వెలువడిన ఫలితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే, అటు బిజెపి ఆధ్వర్యంలోని **NDA** కూటమికి, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమికి భారీ స్థాయిలో మెజార్టీ రాలేదు. జాతీయ స్థాయిలో లోక్ సభ ఫలితాలను పరిశీలిస్తే ఎగ్జిట్ పోల్స్,మేధావులు ఊహించని విధంగా అధికార బీజేపీ పార్టీ కూడా ఊహించని విధంగా బీజేపీ ఆశించిన 370 కాకుండా ఎన్డీఏ కూటమి అనుకున్నా ఫిగర్‌తో కూడిన 400 పైగా స్థానాలు రాకుండా ఓటర్లు బిజెపికి 240 సీట్లు, **NDA** కూటమికి 293 సీట్లు ఇచ్చి స్వల్ప మెజారిటీ తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం బీజేపీ కి ఓటర్లు తీర్పు ఇచ్చారు. ఇక కాంగ్రెస్‌కి 99 సీట్లు మరియ ఇండియా కూటమి 233 సీట్లతో ప్రతిపక్ష స్థానానికి వచ్చింది. బిజెపి పరివరం చెప్పుకున్న 370 సీట్లు, మొత్తంగా ఎన్డీఏ భాగస్వామ్య కూటమి భావించిన 400 ఎంపీ సీట్లు రాకపోవడం మోడీ ప్రభుత్వానికి నిరాశపరిచే విషయమైనప్పటికీ ప్రభుత్వ ఏర్పాటు చేసే ఎంపీ స్థానాలు ఎన్డీఏ కూటమికి రావడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి గతంతో పోల్చుకుంటే నేడు కాంగ్రెస్ పార్టీకి సొంతం గా మరియు ఇండియా కూటమికి సీట్లు పెరగడం ఒక విధంగా రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్ర కొంత మేరకు ఇండి యా కుటానికి ఉపయోగపడినట్లుగా తెలుస్తా ఉన్నది. ఇక తెలంగాణ అంశాన్ని తీసుకుంటే ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీ ఆశించిన 14 స్థానాలు రాకపోగా ఎవరు ఊహించని విధంగా బిజెపి గట్టి పోటీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, బీజేపీ 8 సీట్లు **MIM** 1 సిటు పొందాయి. తెలంగాణ బిజెపి వసూలు ఊహించని విధంగా గతంలో లోని నాలుగు స్థానాలకి తోడుగా మరో నాలుగు స్థానాలు బీజేపీ కి రావడం ఆ పార్టీ క్యాడర్‌కి సంతోషించదగ్గ విషయం అయినప్పటికీ బిజెపి పరివరం కూడా ఆశించిన విధంగా ఫలితాలు ఎలారావడం జరిగిందని గమనిస్తే క్రాస్ ఓటింగ్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేసినట్టుగా నిరూపణ అవుతున్నది అది ఏ విధంగా అంటే మే 13న ఎన్నికలు జరి గిన తెల్లారి అనేక విధాలుగా ఆరా తీస్తే సామాన్య ప్రజలు విద్యావంతులు చేత బిఆర్ ఎస్ క్యాడర్ కాంగ్రెస్‌కి సీట్లు పెరగకుండా బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేయించినట్లు చెప్పడం జరిగింది. కెసిఆర్ నాడు తన ప్రభుత్వం హయాంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వంతో మొదటి నుండి కూడా అప్రకటిత లోపాయకర ఒప్పందం పెట్టుకుని అనేక చట్టాలకు మద్దతు ఇచ్చి ఎన్నికల సమయంలో బిజెపి తో పోరు చేసినట్టు కెసిఆర్ ప్రదర్శించినప్పటికీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం మూలంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు అనేకచోట్ల ఓడిపోతారు అనే విషయం కెసిఆర్‌కి అర్థమయి,కేసీఆర్ కాంగ్రెస్‌పై వ్యతిరేకతతో బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసినట్టుగా తద్వారానే బిజెపికి అనుకోని విధంగా తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఓట్లు రాబట్టుకోవడం జరిగిందనే విషయాన్ని గమనించక తప్పదు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో గమనించదగ్గ అసక్తికరమైన విషయం ఏంటంటే ఎక్కడ కూడా మీడియాలో,సామాజిక మాధ్యమాల్లో ప్రచారం లేకున్న, కాన్షీరాం వారసత్వాన్ని వనికిపుచ్చుకొని సంవత్సరం క్రితమే డా. విశారదన్ మహారాజ్ నాయకత్వంలో పుట్టిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులు ప్రధాన పార్టీలైన బిజెపి కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థుల తర్వాత స్థానాల్లో డిఎస్పీ అభ్యర్థులే నాలుగు ఐదు ఆరు స్థానంలో ఉండటం గమనించ తగ్గ విషయం. ఎందుకంటే విశారదన్ మహారాజ్ వారి అభ్యర్థుల చేత అగ్రకుల పార్టీల వలే ఎలాంటి హంగు ఆర్భాటాలు చేయించకుండా మందు మాంసం మద్యం పంచకుండా తమ అభ్యర్థులతో నిరాడంబరమైన ప్రచారం చేయించి, తెలంగాణలోని మూడు అగ్రకుల ప్రధాన పార్టీలైన బిజెపి కాంగ్రెస్ బిఆర్ ఎస్ అభ్యర్థులు తర్వాత స్థానాల్లో అతి తక్కువ సమయంలోనే ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులు నిలదొక్కుకోవడం అంటే హర్షించదగ్గ విషయమే. ఎందుకంటే నేడు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తులు ఎన్నో వందల వేల కోట్లు ఖర్చు పెడితేనే తప్ప గెలిచే అవకాశం ఉన్నది, అలాంటిది మందు మాంసం మద్యం పంచకుండా ఒక్క సైదాంతిక భావజాల వ్యాప్తితో అతి తక్కువ సమయంలో పూలే అంబేద్కర్ కాన్షీరాంల సిద్ధాంతంతో విశారదన్ మహారాజ్ పార్టీ పెట్టిన సంవత్సరానికే తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన రాజకీయ పార్టీలకు గట్టి పోటీ ఇవ్వడం అంటే అతికొద్ది కాలంలోనే తెలంగాణ సామాజిక వ్యవస్థ లో భాగంగా మెజారిటీ గా ఉన్న 90% బీసీ,ఎస్సి, ఎస్టీల జీవితాల్లో గొప్ప మార్పులు సంభవిస్తాయేమోనని అంతే కాకుండా తరతారలుగా పది శాతం లేని అగ్రకుల సమాజం చేత తెలంగాణ లో మెజారిటీ గా ఉన్న అణగారిన కులాలు సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా,సాంస్కృతికంగా దోపిడీకి గురవుతున్నాయి కాబట్టి అణగారిన కులాలు సామజికంగా, రాజకీయంగా మేల్కొంటున్నారని నిన్నటి పార్లమెంట్ ఫలితాలను చూస్తే నిరూపణ కాపాడుతున్నది.

## రాజీ ' ప్రతిపాదన తెచ్చిన హమాస్

అనవసరంగా అక్టోబర్ ఏడున హమాస్, ఇజ్రాయెల్ పై దాడి చేసింది. ఆ దాడిలో ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. హమాస్ కొంతమందిని బంధీలుగా పట్టుకు పోయింది. ఇది ఇజ్రాయెల్ సహించలేకపోయింది. తమ దేశ పౌరులు మరణించడమే కాక కొంత మందిని బంధీలుగా పట్టుకు పోవడం తో హమాస్ ను అంతం చేయాలి అనే దృక్పథం తోనే ఉంది. ఇజ్రాయెల్ దాడిలో తాజాగా 'రఫా 'లో పదకొండు మందికి పైగా మరణించడం, ఆ మరణించిన వారు సామాన్య పౌరులు అని తెలుస్తోంది. మారణకాండ తీవ్ర రూపం దాల్చింది. దెబ్బ మీద దెబ్బ హమాస్ కు తగులుతోంది. ఇజ్రాయెల్ దాడిలో ఎక్కువగాపాలస్తినీయులు, చిన్న పిల్లలు మరణించడం, అనేక మంది క్షతగాత్రులు కావడం విశ్వాన్ని భాధకు గురి చేసింది. ఎక్కువ మంది సామాన్యులు మరణించడంతో హమాస్, ఇజ్రాయెల్ మధ్య సంధి కుదిర్చాలని అమెరికా, ఈజిప్ట్, ఖతర్, ట ర్కి దేశాలు ముందుకు వచ్చాయి. వాటి ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. ఐక్యరాజ్య సమితి జోక్యం తో కాల్పులు విరమిస్తారు అనుకున్న, సమితి మాట రెండూ పెడ చెవిన పెట్టాయి. చివరకు అంతర్జాతీయ న్యాయస్థానం వరకు ఈ అంశం వెళ్ళింది. అయినా కూడ ఇజ్రాయెల్ వెనక్కు తగ్గలేదు. హమాస్ ఓ ఉగ్రచర్య కు పూనుకుని మాపై దాడి చేసింది. హమాస్ జరిపిన కాల్పులలో ఆ రోజు ఎంతో మంది మరణించారు, మరియు బందిలుగా ఉన్నారు. అది మేము ఎలా మరచి పొగలం. హమాస్ ఎంత క్రూర కా ల్పులకు పాల్పడిందో అది ఇంకా మా కళ్ళ ముందు మేదలుతూనే ఉంది. హమాస్ ను అం తం చేసే వరకు మా పోరు ఆగదు అని తేల్చి చెప్పింది. ఇజ్రాయెల్ దాడిలో ఉక్కిరి బిక్కిరి అవుతున్న హమాస్ పట్టు కొరకు పాకులాడ రాదు. ఇప్పటికే గాజ నిర్వీర్యం అవుతోంది. ఎంతో మంది శరనార్థులుగావలస వెళుతున్నారు. అటువంటి వారిపై కూడ ఇజ్రాయెల్ దాడి చేయడం తప్పిదమే. శరణార్థులు పై దాడి చేయడం మేము చేసిన పొరపాటు అని తర్వాత ఇజ్రాయెల్ చెప్పడం ఓ డ్రామా. ఇజ్రాయెల్ దాడిలో రోజు మరణాలు ఎక్కువగా ఉండటంతో హమాస్ తన వైఖరి మార్చు కొనినట్లు క నిపిస్తోంది. పట్టువిడుపులకు పోకుండా కాల్పుల విరమణకు ఓ ప్రతి పాదన తెచ్చిం ది. మేము కాల్పుల విరమణకు సిద్ధం అన్నదే ఆ రాజీ. అయితే ఇజ్రాయెల్ ఒక అడుగు ముందుకు వేసి ముందు మా బంధీలను వదలాల్సిందే అని డిమాండ్ చేసిం ది. హమాస్‌రాజీ ప్రతి పాదన తెచ్చింది కనుక బేషాజా లకు పోకుండా తమ చెర లో ఉన్న బంధీలను విడుదల చేయాలి. ఈ విషయంలో హమాస్‌లో పౌరుల మం`ణాలు తగ్గాలి అంటే బంధీల విడుదలే శరణ్యం. **–కనుమ ఎల్లారెడ్డి, 93915 23027**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# టాటా ఈవీ ఈజీ టు ఈవీ ప్రచారం



టాటా మోటార్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ మరియు భారతదేశ ఎలక్ట్రిక్ వెహికల్ విప్లవానికి మార్గదర్శకుడు అయిన టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ తన రెండో దశ ఈవీప్రచారాన్ని ప్రారంభించింది – ఇది వినియోగదారులకు అవగాహన కల్పించడానికి మరియు అసహ్యకరమైన భ్రమలను తొలగించడానికి రూపొందించబడింది. ఈవీల చుట్టూ అనేక వినికిడి, కంచె సిట్టర్లు మరియు సంభావ్య యజమానుల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడం. ఈ ప్రచారం ప్లాట్ఫారమ్లలో విస్తృతమైన ప్రేక్షకులను ఆకర్షించడానికి టాటా ఐపిఎల్ 2024 సమయంలో కూడా ప్రదర్శించబడింది.
క్లుప్తమైన కానీ సరళమైన స్టోరీ టెల్లింగ్ యొక్క శక్తిని పెంచుతూ, సిరీస్లోని వీడియోలు ఈవీ లతో అనుబంధించబడిన ప్రాథమిక అపోహలను పరిష్కరిస్తాయి. ఈవీ లు ఎక్కువ దూరాలకు సరైన భాగస్వామిగా ఎలా ఉంటాయి అనే దానితో సిరీస్ మొదలవుతుంది, శ్రేణి ఆత్రుత భావనను అధిగమించి, బహుళ వీడియోల ద్వారా కింది వాటి వంటి అపోహలు తొలగిపోతాయి:

## కోకా-కోలా ఇండియా బెంచ్ పే బీట్ ప్రచారం




న్యూఢిల్లీ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కోకా-కోలా ఇండియా బెంచ్ పే బీట్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది ప్రజల మధ్య నిజమైన సంబంధాలను మరియు సంభాషణల స్ఫూర్తిని పునరుద్ధరించే లక్ష్యంతో ఉంది. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ ద్వారా వ్యర్థాలు లేని ప్రపంచాన్ని సృష్టించేందుకు మరియు భారతదేశంలోని కమ్యూనిటీలలో అర్థవంతమైన పరస్పర చర్యలను పెంపొందించడానికి కోకా-కోలా ఇండియా యొక్క నిబద్ధతకు ఇది ఒక వేదిక. కోకా-కోలా ఇండియా తన ఫౌండేషన్, ఆనందనా ద్వారా యునైటెడ్ వే ముంబై భాగస్వామ్యంతో భారతదేశంలోని 10 నగరాల్లో 380 స్థిరమైన బెంచీలను ఏర్పాటు చేసింది. ఐసిసి ప్రపంచ కప్ 2023 సందర్భంగా సేకరించిన రీసైకిల్ ప్లాస్టిక్ వ్యర్థాల నుండి రూపొందించబడిన ఈ పునర్నిర్మించిన బెంచ్లు, ఒక సమయంలో ఒక సంభాషణను రిఫ్రెష్ చేసే వైవిధ్యాన్ని కలిగి ఉంటాయి.ప్రతి బెంచ్ సుమారు నుండి సృష్టించబడింది. 50 కిలోల రీసైకిల్ ప్లాస్టిక్ వ్యర్థాలు. ఢిల్లీ, ముంబై, కోల్కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణే, ధర్మశాల మరియు లక్నోలతో సహా భారతదేశంలోని 10 నగరాల్లోని పాఠశాలలు, కళాశాలలు, పబ్లిక్ పార్కులు మరియు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాల్లో ఈ పర్యావరణ అనుకూల బెంచీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రచారంపై సీనియర్ డైరెక్టర్-సిఎస్ఆర్ మరియు కోకా-కోలా ఇండియా మరియు సౌత్వెస్ట్ ఆసియా సస్టైనబిలిటీ రాజేష్ అయాపిల్ల మాట్లాడుతూ, "కోకా-కోలా ఇండియాలో, వరల్డ్ వితౌట్ వేస్ట్ అనే మా ప్రపంచ పూర్వాహం పట్ల మా నిబద్ధతలో మేము స్థిరంగా ఉన్నాము. ప్యాకేజింగ్ యొక్క వృత్తాకార ఆర్థిక వ్యవస్థ ద్వారా డైనమిక్ మార్పును నడిపిస్తుంది. మా ఓ బెంచ్ పే బీట్ ప్రచారం స్థిరత్వం పట్ల మా అంకితభావానికి నిదర్శనం, మేము వ్యర్థాలను అర్థవంతమైన కమ్యూనిటీ ఆస్తులుగా మారుస్తాము. ఈ స్థిరమైన బెంచీలు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి మా ప్రయత్నాలను సూచిస్తాయన్నారు.

## న్యూ గ్లోస్టర్‌ను విడుదల చేసిన ఎంజీ ఇండియా



100 ఏళ్ల వారసత్తో బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), డిజర్ట్ స్టార్మ్ మరియు స్నోస్టార్మ్ సీరీస్ లో కొత్త ఎంజీ గ్లోస్టర్ ను భారతదేశంలో పరిచయం చేసింది. కొత్త ఎంజీ గ్లోస్టర్ స్టార్మ్ సీరీస్ సూక్ష్మంగా రూపొందించబడింది మరియు మరింత విలాసవంతమైన మరియు బోల్డ్ రూపం అందిస్తోంది. బ్లాక్ స్టార్మ్ ఎలిమెంట్స్ తో ప్రేరణ చెంది కొత్త ఎంజీ గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్ టీరియర్ తో మరియు వెళ్లిన ప్రతి చోట ఖచ్చితంగా ఆకట్టుకునే డ్యూయల్-టోన్ పెరల్ వైట్ మరియు బ్లాక్ ఎక్స్ టీరియర్ లో స్నోస్టార్మ్ లభిస్తోంది.
సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎంజీ మోటార్ ఇండియా, మాట్లాడుతూ "తన డిజైన్, స్థలం, ప్రీమియం ఫీచర్స్ కోసం భారతదేశపు ఎస్ యూవీ ఔత్సాహికులలో గ్లోస్టర్ సాటిలేని సౌకర్యం మరియు సదుపాయాలతో ప్రసిద్ధి చెందింది. గత ఏడాది విడుదలైన గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ కోసం ప్రీమియం ఎస్ యువీ బయ్యర్స్ నుండి మేము సానుకూలమైన ప్రతిస్పందనను అందుకున్నాము. మరియు, ఈరోజు, మేము కొత్త గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ మరియు స్నోస్టార్మ్ విడుదలతో మరొక మైలురాయిని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము, ఈ రెండూ కూడా ఆధునికత మరియు అత్యంత అభివృద్ధిలను అనుసరించడాన్ని సూచిస్తున్నాయి. కొత్త గ్లోస్టర్ స్టార్మ్ సీరీస్ సాటిలేని మరియు విలక్షణమైన అనుభవాలను కేటాయించడానికి మరియు ఎంజీ యొక్క ప్రీమియం మరియు బోల్డ్ ల వారసత్వాన్ని నిర్వహించే హై-టెక్ ఫీచర్స్ ను అందించడంలో మా నిబద్ధతకు ఉదాహరణగా నిలిచాయి.

### నికర జీరోగా మారే ప్రయత్నాలను చేస్తున్న
## కెయిర్న్ ఆయిల్ & గ్యాస్




వేదాంత గ్రూప్ లో భాగం, భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ చమురు, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి సంస్థ అయిన కెయిర్న్ ఆయిల్ గ్యాస్ పర్యావరణ, సామాజిక, కార్పొరే ట్ గవర్నెన్స్ నాయక త్వానికి మార్గదర్శకత్వం వహించడం ద్వారా వాల్యూ చెయిన్ అంతటా 2030 నాటికి నెట్ జీరో కార్బన్గా మారనుంది. బహుముఖ వ్యూహంలో భాగంగా, కెయిర్న్ ఈఎస్ జీ రోడ్మ్యాప్ కార్బన్ ఉద్గారాల తగ్గింపు, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్రకృతి-ఆధారిత కార్బన్ పరిష్కారాలు లాంటివాటిని కలిగిఉంటుంది. వ్యర్థాల నుంచి శక్తి, కా ర్బన్ క్యాప్చర్ వినియోగం నిల్వ వంటి ఆవిష్కరణలను అవలంబిస్తుంది. దీనితో, కెయిర్న్ 2030 నాటికి నికర జీరో కార్బన్ను పొందాలనే లక్ష్యాన్ని వేగంగా సాధించే దిశలో ఉంది.
కెయిర్న్ ఆయిల్ గ్యాస్ డిప్యూటీ సీఈఓ డాక్టర్ స్టీవ్ మూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ ఆయిల్ మరియు గ్యాస్ ఉత్పత్తిదారుగా కెయిర్న్, పర్యావరణం, సమాజాలపై సానుకూల ప్రభా వం చూపడం ద్వారా పచ్చని భవిష్యత్తు వైపు ప్రయాణించడానికి సారథ్యం వహించడం గర్వంగా ఉంది. మా డీకా ర్బనైజేషన్, పర్యావరణ కార్యక్రమాలు 2030 నాటికి వినూత్నత, సాంకేతికతతో పాటు మా అంకిత ప్రయత్నాల ద్వారా కార్బన్ న్యూట్రల్గా మారాలనే దృక్పథంతో అనుగుణ్యం చేయబడ్డాయి" అని అన్నారు.

# రాపిడో 'సవారీ జిమ్మెదారి కి' ఓటర్లను పోలింగ్ బూత్‌కు




సార్వత్రిక ఎన్నికల ఏడు దశల్లో భారతీయ ఓటర్లకు అడుగడుగునా మద్దతునిస్తూ, భారతదేశంలోని ప్రముఖ షేర్డ్ మొబిలిటీ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో , ఇటీవల ముగిసిన జాతీయ ఎన్నికల సందర్భంగా తాము నిర్వహించిన "సవారీ జిమ్మెదారి కి " కార్యక్రమం అద్భుత విజయాన్ని సాధించినట్లు ప్రకటించింది. ఈ దేశవ్యాప్త ప్రచారం ద్వారా, రాపిడో 70 నగరాల్లోని పోలింగ్ బూత్లకు ఉచిత రైడ్లను అందించడం మరియు ఓటరు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఓటరు అవగాహన ర్యాలీలను నిర్వహించడం ద్వారా ఓటరు భాగస్వామ్యాన్ని మెరుగు పరిచింది.ఎన్నికల రోజుల్లో, 4 లక్షల మంది కెప్టెన్లతో కూడిన రాపిడో యొక్క విస్తృత నెట్వర్క్ ఓటర్లను సజావుగా పోలింగ్ కేంద్రాలకు చేర్చింది, సుమారు 32 లక్షల కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ, అద్భుతమైన రీతిలో 10 లక్షల ఉచిత రైడ్లను అందించింది.
ఈ భారీ కార్యక్రమం చేపట్టేందుకు, రాపిడో 23 రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయాలతో భాగస్వామ్యం చేసుకుంది మరియు ఎన్నికల ప్రక్రియలో ప్రాప్యత మరియు సమ్మిళితతను నిర్ధారించడంలో కీలకపాత్ర పోషించింది. హైదరాబాద్ మరియు బెంగళూరు వంటి నగరాల్లో, దివ్యాంగులు మరియు సీనియర్ సిటిజన్ ఓటర్లకు ప్రత్యేకంగా ఉచిత ఆటో మరియు క్యాబ్ సేవలను కంపెనీ విస్తరించింది, అయితే ఓటర్లందరూ ఉచిత బైక్ టాక్సీ రైడ్లను పొందే అవకాశం అందించింది.
రాపిడో పలు ఓటరు అవగాహన ర్యాలీలను నిర్వహించింది మరియు వివిధ నగరాల్లో ఎన్నికల కార్యాలయాల సహకారంతో మోడల్ పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసింది. ఈ ర్యాలీలు ద్వారా ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, అధిక ఓటింగ్ శాతాన్ని ప్రోత్సహించడం మరియు అర్హులైన ప్రతి ఓటరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా సమాచారం మరియు ప్రేరణ పొందేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
ఈ కార్యక్రమం విజయవంతం కావడంపై రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, "మా 'సవారీ జిమ్మెదారి కి' ప్రచారానికి దేశవ్యాప్తంగా పౌరుల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల మేము సంతోషంగా వున్నాము. సాధారణ ఎన్నికల సమయంలో ఉచిత రైడ్లను అందించడం ద్వారా, మేము సౌకర్యవంతమైన రవాణాను అందించాము మరియు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియ లో పాల్గొనడానికి అర్హత ఉన్న ప్రతి ఓటరుకు సాధికారత ఇచ్చాము. ఈ ప్రయత్నంలో సహకరించిన మరియు మద్దతు ఇచ్చినందుకు వివిధ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల కార్యాలయాలకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము. మా ఉచిత రైడ్ సేవలు ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చేయడంలో వారి భాగస్వామ్యం కీలకమైనది, ఇది మరింత సమగ్రమైన మరియు ప్రాతినిధ్య ఎన్నికల ప్రక్రియకు దోహదపడింది" అని అన్నారు.

# మళ్లీ 74వేల ఎగువకు సెన్సెక్స్
### గట్టి షాక్ నుంచి మదుపరికి ఊపిరి




ముంబయి: సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడడంతో భారీ నష్టాలు మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు . . ఇవాళ కోలుకోవడమే కాకుండా భారీ లాభాలను నమోదు చేశాయి. చరిత్రలోనే అతిపెద్ద నష్టంతో షాక్లోకి జారుకున్న మదుపరికి.. ఓ విధంగా కోలుకునే అవకాశం లభించింది. భాజపాకు సొంతంగా మెజారిటీ రాకపోయినా.. మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవడంతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2,500 పాయింట్ల మేర లాభపడి.. తిరిగి తన 74వేల మార్కును నిలబెట్టుకుంది. నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. ముఖ్యంగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి.
సెన్సెక్స్ ఉదయం 73,027.88 (క్రితం ముగింపు 72,079.05) దాదాపు వెయ్యి పాయింట్ల లాభంతో ప్రారంభమైంది. కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. తర్వాత లాభాల్లోనే కొనసాగింది. కేంద్రంలో మరోసారి అధికారం ఏర్పాటు దిశగా ఎన్డీయే అడుగులు వేస్తుండడంతో సూచీలు భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,534.82 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,303.19 పాయింట్ల లాభంతో 74,382.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 778.50 పాయింట్ల లాభంతో 22,663 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.37గా ఉంది. సెన్సెక్స్లో అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.39 డాలర్లకు చేరగా.. బంగారం 2350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.
నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అరుదైన ఘనత నమోదు చేసింది. కేవలం ఒక్క ట్రేడింగ్ రోజులోనే అత్యధిక లావాదేవీలు జరిపి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్కుమార్ చౌహాన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'బుధవారం (జూన్ 5) ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు 6 గంటల 15 నిమిషాల పాటు సాగిన ట్రేడింగ్ సెషన్లో ఎన్ఎస్ఈ 1971 కోట్ల (19.71 బిలియన్) ఆర్డర్లను ప్రాసెస్ చేసింది. 28.05 కోట్ల (280.55 మిలియన్లు) ట్రేడ్లను నిర్వహించింది. ఒక్క రోజులోనే అత్యధిక లావాదేవీలు నిర్వహించి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది' అని పేర్కొన్నారు.

# 10న లె ట్రావెన్యూజ్ టెక్నాలజీ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్




లె ట్రావెన్యూజ్ టెక్నాలజీ లిమిటెడ్ ("ఇక్సిగో" లేదా "కంపెనీ") తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్కు సంబంధించి బిడ్/ఆఫర్ను 2024 జూన్ 10 సోమవారం నాడు ప్రారంభించనుంది. దీని కింద రూ. 1 ముఖ విలువతో రూ. 120 కోట్ల వరకు విలువ చేసే ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ కింద 6,66,77,674 ఈక్విటీ షేర్లను సెల్లింగ్ షేర్హోల్డర్లు విక్రయించనున్నారు. వీటి ముఖ విలువ రూ. 1గా ఉంటుంది.
యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ 2024 జూన్ 07 శుక్రవారంగా ఉంటుంది. సబ్స్క్రిప్షన్కి సంబంధించి బిడ్/ఆఫర్ 2024 జూన్ 10 సోమవారం ప్రారంభమై జూన్ 12 బుధవారం నాడు ముగుస్తుంది.
ఒకో ఈక్విటీ షేరుకు ధర శ్రేణి రూ. 88-93గా ఉంటుంది. కనీసం 161 షేర్లకు, ఆ తర్వాత 161 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు.
ఆఫర్ ఫర్ సేల్ కింద సైఫ్ పార్ట్నర్స్ 1,94,37,465 షేర్ల వరకు, పీక్ ఫిఫ్టీన్ పార్ట్నర్స్ ఇన్వెస్ట్మెంట్స్ 5 (గతంలో ఎస్సీఐ ఇన్వెస్ట్మెంట్స్ %ఎ%) 1,30,24,000 షేర్ల వరకు, అలోక్ బాజ్పాయ్ 1,19,50,000 షేర్ల వరకు, రజనీష్ కుమార్ 1,19,50,000 షేర్ల వరకు, మైక్రోమ్యాక్స్ ఇన్ఫర్మాటిక్స్ 54,86,893 షేర్ల వరకు, ప్లాసిడ్ హోల్డింగ్స్ 30,48, 375 షేర్ల వరకు, మ్యాడిసన్ ఇండియా ఆపర్చ్యూనిటీస్ ట్రస్ట్ ఫండ్ ట్రస్టీగా క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్ (గతంలో మైల్స్టోన్ ట్రస్టీషిప్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) 13,33,513 షేర్ల వరకు, మ్యాడిసన్ ఇండియా క్యాపిటల్ హెచ్సీ 4,47,428 షేర్ల వరకు విక్రయించనున్నాయి. (సంయుక్తంగా "సెల్లింగ్ షేర్హోల్డర్స్")
2024 జూన్ 4న న్యూఢిల్లీలోని ఢిల్లీ అండ్ హర్యానా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్కు కంపెనీ దాఖలు చేసిన రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్కి అనుగుణంగా ఈ షేర్లు ఆఫర్ చేయబడుతున్నాయి. ఇవి బీఎస్ఈ లిమిటెడ్ ("బీఎస్ఈ") మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఈ")లో లిస్ట్ చేసే ప్రతిపాదనలు ఉన్నాయి.

# పర్యావరణ పరిరక్షణకు కమ్యూనిటీలను సమీకరిస్తున్న యాక్సిస్ బ్యాంక్



హైదరాబాద్: భారత్లోని దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, సస్టెయినబిలిటీని ప్రోత్సహించే విషయంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటించేలా పలు కార్యక్రమాలు నిర్వహించింది. కమ్యూనిటీల్లో పర్యావరణంపై అవగా హన, బాధ్యతను పెంపొందించేలా 'ఓపెన్ ఫర్ ది ప్లానెట్ క్లీనథాన్' చేపట్టింది. దేశవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించింది. అలాగే రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్డబ్ల్యూఏ), మాల్స్, క్లబ్లో అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగులు పాలుపంచుకునేలా పలుయాక్టివిటీలు నిర్వహించింది.
హైదరాబాద్, ముంబై, జైపూర్, పుణె, వారణాసి, న్యూఢిల్లీ, గువాహటి మరియు బెంగళూరులో అత్యధికంగా పర్యాటకులు సందర్శించే 23 పర్యాటక ప్రదేశాల్లో 2024 జూన్ 5 నుంచి 12 వరకు వారం రోజుల పాటు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించ బడతాయి. చారిత్రక కట్టడాలు, ప్రసిద్ధ సైట్లను పరి రక్షించడం, పునరుద్ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఎన్జీవోలతో కూడా బ్యాంకు జతకట్టింది. హైదరాబాద్లో జూన్ 8 మరియు 9 తేదీల్లో దుర్గం చెరువు, గోల్కొండ కోట వద్ద ఈ డ్రైవ్ ఉంటుం ది. ఇందులో బ్యాంకు యొక్క ఉద్యోగులు, కస్టమర్లు, స్థానిక కమ్యూనిటీలు, పర్యావరణ యాక్టివిస్టులు, స్థానిక అధికారులు, వాలంటీర్లు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రాచుర్యం కల్పించేందుకు 18 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్డబ్ల్యూఏ), 9 మాల్స్, 2 క్లబ్స్, 5 సినిమా హాల్స్తో పాటు ఎంపిక చేసిన 34 ప్రదేశాల్లో బ్యాంకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తుంది. ఈ యాక్టివిటీ ద్వారా, సిమ్యులేటెడ్ వాతావరణంలో, వర్చువల్గా ప్రసిద్ధ భారతీయ కట్టడాలను పరిశుభ్రం చేసే గేమ్లో కస్టమర్లు పాల్గొనవచ్చు.
"మన పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా చేసే ఏ చిన్న పనయినా పెద్ద ప్రభావమే చూపగలదని యాక్సిస్ బ్యాంక్ విశ్వసిస్తుంది. ఈ అంతర్జాతీయ పర్యావరణ దినో త్సవం సందర్భంగా అర్థవంతమైన మార్పులు తేగలిగే కార్యక్రమాల్లో మా ఉద్యోగులు, కస్టమర్లు మరియు కమ్యూనిటీ భాగస్వాములు పాల్గొనేలా అందరినీ ఒకతాటిపైకి తెస్తున్నాం. కేవలం మా పరిసరాలను పరిశుభ్రం చేయడం మాత్రమే కాదు, అందరు బాధ్యతను పంచుకునేలా, హరిత భవిష్యత్తుపై ఆకాంక్షలను పెంపొందించేలా చూసేందుకు కృషి చేస్తున్నాం. మన భవిష్యత్తును కాపాడుకోవడానికి మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఎంత ముఖ్యమనేది మనం చేసే సమిష్టి కృషి ద్వారా తదుపరి తరానికి కూడా తెలియగలదు" అని యాక్సిస్ బ్యాంక్ ప్రెసిడెంట్, బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ అర్నికా దీక్షిత్ తెలిపారు.

# రీపెయింటింగ్‌లో ఎంజీ ఇండియా గొప్ప మైలు రాయి




100 సంవత్సరాల వారసత్వంతో, బ్రిటీష్ ఆటోమొబైల్ బ్రాండ్, తమ వినూత్నమైన మరియు సుస్థిరమైన చొరవలకు కూడా పేరు పొందిన ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు పర్యావరణ రక్షణ కోసం భారతదేశంలో సాధించిన గొప్ప విజయం గురించి ప్రకటించింది. భారతదేశంలో తమ సర్వీస్ కేంద్రాల్లో గత అయిదేళ్లుగా 1.72 లక్షల ఎంజీ వాహనాల రీపెయింటింగ్ ప్రక్రియల్లో నీటి-ఆధారిత పెయింట్స్ ను విలక్షణంగా వినియోగించడం ద్వారా, కంపెనీ 30,000 కేజీలకు పైగా వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ (వీఓసీలు) వాతావరణంలో విడుదల కాకుండా విజయవంతంగా కాపాడింది.
ద్రవం ఆధారిత పెయింట్స్ 400 గ్రా వీవోసీలను విడుదల చేయడంతో పోల్చినప్పుడు నీటి ఆధారిత పెయింట్స్ కేవలం 10 గ్రా మాత్రమే విడుదల చేస్తాయి, తద్వారా రీపెయింటింగ్ సమయంలో ప్రతి వాహనం నుండి హానికరమైన 390 గ్రా వీఓసీల విడదలను తగ్గించాయి. 2019లో తమ భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించిన నాటి నుండి నీటి-ఆధారిత పెయింట్ ను ఎంజీ ఇండియా వాడుతోంది. ఈ సుస్థిరమైన విధానాన్ని అనుసరించడం ద్వారా, ఎంజీ ఇండియా పర్యావరణం దిశగా తమ బాధ్యతను ప్రదర్శించింది మరియు తమ కస్టమర్స్ మరియు తాను ఆపరేట్ చేసే సమాజాల సంక్షేమాన్ని నిర్థారించింది.
ఈ విజయం గురించి వ్యాఖ్యానిస్తూ, సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎంజీ ఇండియా, ఇలా అన్నారు, "సుస్థిరత మా వ్యాపారంలో ఒక అంతర్గత భాగం అనే వాస్తవాన్ని తెలియచేసే విధానంలో ఎంజీలో, మేము పని చేస్తాం మరియు విశ్వసిస్తాం. దేశంలో మా అన్ని సర్వీస్ సెంటర్స్ లో నీటి-ఆధారిత పెయింట్స్ను చైతన్యవంతంగా వినియోగించడం ద్వారా 30,000 కేజీల వీఓసీలను ఆదా చేసినందుకు మేము ఆనందిస్తున్నాము. మా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో మా అంకితభావాన్నిఈ మైలురాయి తెలియచేస్తోంది మరియు మా జీరో లక్ష్యాన్ని సాధించడానికి మా నిబద్ధతను చూపిస్తోంది మరియు రాబోయే తరాల కోసం పర్యావరణానుకూలమైన భవిష్యత్తును సృష్టిస్తోంది. పెయింటింగ్ పని కోసం ఆఫ్టర్ సేల్స్ మార్కెట్ నీటి-ఆధారిత పెయింట్స్ ను ఎక్కువగా వినియోగిస్తూ, మా వాతావరణం యొక్క సున్నితమైన స్థితి కోసం శ్రద్ధవహించడానికి మరింత ప్రభావవంతమైన మార్గాన్ని నిర్థారిస్తోందని నేను ఆశిస్తున్నాను.
వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ (వీఓసీలు) గది ఉష్ణోగ్రతలో సులభంగా ఆవిరయ్యే రసాయన సమ్మేళనాలు. అవి పెయింట్స్ మరియు క్లీనింగ్ ఏజెంట్స్ వంటి వివిధ ఉత్పత్తులలో సాధారణంగా గుర్తించబడతాయి. అవి వాతావరణంలోకి విడుదలైతే మనుష్యుల ఆరోగ్యం మరియు పర్యావరణంపై ఎంతో హాని కలిగిస్తాయి. పొగ యొక్క ప్రధానమైన భాగమైన వీఓసీలు కింది-స్థాయి ఓజోన్ ఏర్పడటానికి తోడ్పడతాయి. ఇది శ్వాసకోశాల సమస్యలకు దారితీస్తుంది మరియు ఉబ్బసం వంటి శ్వాసకోశాల పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తాయి. ఇంకా, వీఓసీలు వాతావరణంలో ఇతర కాలుష్యాలతో ప్రతిచర్య జరుపుతాయి, ఇది హానికరమైన వాయు కాలుష్యాలు ఏర్పడటానికి మరియు వాతావరణ మార్పుకు దారితీస్తుంది.

# వేగన్ లెధర్ డిజైన్‌తో రియల్ మీ నార్జో ఎన్ 63



న్యూ డిల్లీ : రియల్ మీ అనేది ఒక అత్యంత నమ్మకమైన స్మార్ట్ఫోన్ సరఫరాదారి. ఇది ఈరోజు రియల్ మీ నార్జో ఎన్ 63 యొక్క ఆధునిక ఎడిషన్ ని తన నార్జో లైన్ అప్ కి జోడించింది. నార్జో లో ఉన్న 'ఎన్' సిరీస్ తరువాత తరం తేకాలజీ ని ఎక్కువ ఉపయోగించే వినియోగదారులకు అనగా స్మార్ట్ఫోన్ అవసరం తెలిసినవారికి ఉపయోగపడుతుంది. ఈ గొప్ప స్మార్ట్ఫోన్ సిరీస్ వినియోగదారులకి టెక్నాలజీ కి సరిపడే జీవన విధానాన్ని వినూత్న టెక్నాలజీ తో పాటు వినియోగదారుని పని తీరును పెంచే క్రమంలో కూడా ఉపయోగపడుతుంది.ఇనిదయా లో ఉన్న 16 మిలియన్ల వినియోగదారులకు రియల్ మీ దాని శక్తి ని మరియు క్రమమైన అనుభవాన్ని రియల్ మీ వినియోగదారులకు తెలియజేస్తుంది. ప్రతి ఒక్క కొత్త ప్రకటన తో ఇది బ్రాండ్ విలువ ని పెంచుతుంది. రియల్ మీ మరియు యమజాన్ రెండూ రియల్ మీ నార్జో క్రమాన్ని ప్రవేశపెట్టడం లో మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తున్నారు. రియల్ మీ నార్జో క్రమం ముఖ్యంగా యమజాన్ డాట్ ఇన్ లో లో అందుబాటులో ఉంటుంది మరియు అది మెరుగైన టెక్నాలజీ తో మరియు ఫీచర్స్ తో వినియోగదారులకి మంచి అనుభవాన్ని అందిస్తుంది.
"రియల్ మీ నార్జో ఎన్ 63 ని ప్రవేశ పెట్టడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇది ఎన్నడూ చూడని టెక్నాలజీలను అందరికీ అందించడానికి ఒక ఉదాహరణ. నార్జో సిరీస్ ఆధునిక టెక్నాలజీ ని అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి నార్జో ఎన్ 63 ఆ రివాజు ని అనుసరించింది. దీని యొక్క విభిన్న ఫీచర్స్ తో అనగా ప్రీమియం వేగన్ లెదర్ తో, 45 వాట్ల సూపర్ వూక్ ఛార్జింగ్ తో మరియు ఎన్నడూ చూడని ఫ్లాగ్ షిప్ లాంటి ఎ ఐ అనుభవాన్ని ఈ విభాగం లో ఉన్నవారికి అందిస్తుంది మరియు ఇవన్నీ నిర్దిష్ట ధరలలో అందుబాటులో ఉంటాయి మరియు నార్జో ఎన్ 63 క్రమంగా వినియోగదారుల అనుభవాన్ని పెంచుతుంది." అని లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ స్పోక్సుర్సన్ అన్నారు.

# నీట్ యుజి 2024లో టాప్ స్కోరర్లు గా ఆకాష్ విద్యార్థులు



హైదరాబాద్ : టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్లో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్), ప్రతిష్టాత్మకమైన నీట్ యుజి 2024 పరీక్షలో హైదరాబాద్కు చెందిన 15 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చేశారని సగర్వంగా వెల్లడించింది. ఈ విద్యార్థులలో అధికశాతం మంది 679 మరియు అంతకంటే ఎక్కువ స్కోర్లు సాధించారు. ఈ అద్భుతమైన ఫీట్ వారి కృషి, అంకితభావం మరియు ఏఈఎస్ఎల్ అందించిన అధిక-నాణ్యత కలిగిన కోచింగ్కు నిదర్శనం. ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రకటించింది.అనురన్ ఘోష్ 716 స్కోర్ చేయడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంక్ ( ఏఐఆర్) 77, సాయి ప్రణవ్ లకినపల్లి 711 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 306 , రిజ్వాన్ షేక్ 710 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 549 , జయంత్ 706 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 755 , అరూష్ దధీచ్ 705 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 1391 , మరియు కె సర్వజ్ఞ 705 స్కోర్ చేయడం ద్వారా ఏఐఆర్ 856 సాధించటం తో పాటుగా మరెంతో మంది విద్యార్థులు మెరుగైన ర్యాంక్ లు సాధించారు.విద్యార్థులు నీట్ కోసం సిద్ధం కావడానికి ఏఈఎస్ఎల్ యొక్క తరగతి గది ప్రోగ్రామ్లో నమోదు చేసుకున్నారు, ప్రపంచవ్యాప్తంగా అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలలో ఒకటిగా నీట్ పరిగణించబడుతుంది. తమ అద్భుతమైన విజయానికి కాన్సెప్ట్ల పట్ల మెరుగైన అవగాహన మరియు క్రమశిక్షణతో కూడిన అధ్యయన షెడ్యూల్ను ఖచ్చితంగా పాటించడం వల్లనే సాధ్యమైనదని వారు వెల్లడించారు. "ఆకాష్ మాకు రెండు విధాలా సహాయం చేసినందుకు మేము కృతజ్ఞులం. ఏఈఎస్ఎల్ కంటెంట్ మరియు కోచింగ్ లేకుండా , మేము తక్కువ సమయంలో వివిధ సబ్జెక్టులలో అనేక కాన్సెప్ట్లను గ్రహించలేము" అని విద్యార్థులు తెలిపారు.

# ఒప్పో స్మార్ట్‌ఫోన్‌లలో ఏఐ




ఒప్పో 2024 చివరి నాటికి స్మార్ట్ఫోన్లలో ఏఐని అన్ని ధరల పాయింట్లలో అందుబాటులో ఉంచడానికి కట్టుబడి ఉంది. బ్రాండ్ యాజమాన్య సాంకేతికతలను అభి. వృద్ధి చేయడానికి **AI R&D** కేంద్రాన్ని ఏర్పాటు చేసింది మరియు గూగుల్, మిక్రోసాఫ్ట్ మీడియా టెక్ వంటి చిప్సెట్ తయారీదారులతో సహకరిస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి లో, ఒప్పో వనరులను కేంద్రీకరించడానికి మరియు ఇమేజ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ విజన్, స్పీచ్ టెక్నాలజీ, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలలో ఏఐ సామర్థ్యాల క్రమబద్ధమైన అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి షెన్జెన్లో ఒప్పో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. శిక్షణ నమూనాల కోసం వినియోగదారు డేటాను ఉపయోగించకూడదని ఒప్పో ప్రతిజ్ఞ చేసింది మరియు వినియోగదారు డేటా ప్రైవేట్గా ఉండేలా చూసుకోవడానికి థర్డ్-పార్టీ సర్టిఫికేషన్లు, ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్షన్ మరియు కాన్ఫిడెన్షియల్ కంప్యూటింగ్ టెక్నాలజీ మద్దతుతో బలమైన డేటా భద్రత మరియు గోప్యతా రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. "మా కనికరంలేని ప్రయత్నాలు మరియు నిబద్ధతతో, ఒప్పో ప్రతి ఒక్కరికీ ఏఐ ఫోన్లను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది" అని ఒప్పోలోని ఓవర్సీస్, సేల్స్ మరియు సర్వీస్ ప్రెసిడెంట్ బిల్లీ జాంగ్ అన్నారు. "పరిశ్రమలో మొదటిసారిగా, ఒప్పో అన్ని ఉత్పత్తి శ్రేణులకు ఉత్పాదక ఎఐ ని తీసుకువస్తోంది. ఈసంవత్సరం చివరి నాటికి, దాదాపు 50 మిలియన్ల వినియోగదారులకు ఉత్పాదక ఏఐ ఫీచర్లను అందించాలని మేము భావిస్తున్నామన్నారు.

# క్రికెట్ ప్రియుల కోసం
# ఎయిర్ టెల్ కొత్త ప్లాన్




క్రికెట్ సీజన్ కోసం ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్టెల్ భారతీ ప్రత్యేక ప్లాన్ తీసుకొచ్చింది. టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో క్రికెట్ ప్రియుల కోసం ప్రీపెయిడ్ ప్లాన్ ప్రవేశపెట్టింది. దీని రీఛార్జితో మూడు నెలల పాటు డిస్నీ హాట్స్టార్ ఉచిత సబ్స్క్రిప్షన్ పొందొచ్చు. ఇక ప్లాన్ వివరాలు ఏంటో చూసేద్దాం..
కొత్త రీఛార్జి ప్లాన్ ధర రూ.499. 28 రోజుల పాటు రోజుకు 3జీబీ డేటా లభిస్తుంది. మూడు నెలల పాటు డిస్నీ హాట్స్టార్ సబ్స్క్రిప్షన్ పొందొచ్చు. ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ప్లేలో 20 ఓటీటీ ప్లాట్ఫామ్లను ఉచితంగా వీక్షించే సదుపాయం లభిస్తుంది. అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్సెమ్మెస్లు హలోట్యూన్, వింక్ మ్యూజిక్ సదుపాయం కూడా ఇస్తున్నారు. మూడు నెలల పాటు అపోలో 24ఎ7 సర్కిల్ మెంబర్షిప్ కూడా పొందొచ్చు.
**మరో ప్లాన్..**ఎటువంటి ఓటీటీ సబ్స్క్రిప్షన్ లేకుండా ఎయిర్టెల్ రూ.395తో మరో ప్రీపెయిడ్ ప్లాన్ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ 56 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. రీఛార్జిపై మొత్తం 6 జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాల్స్, 56 రోజులకు 600 ఎస్సెమ్మెస్లు లభిస్తాయి. అన్ని ఎస్సెమ్మెస్లు వ్యాలిడిటీ ముగిసేలోపే వినియోగిస్తే.. ఆ తర్వాత లోకల్గా పంపే ఒక్కో మెసేజ్కు రుపాయి, ఎస్టీడీ ఎస్సెమ్మెలకు రూ.1.5 చొప్పున వసూలు చేస్తుంది. ఈ ప్లాన్తో అపోలో 24ఎ7 సర్కిల్, హెలోట్యూన్స్, వింక్ మ్యూజిక్ అదనపు ప్రయోజనాలు పొందొచ్చు.

## యుపిలో కమలానికి షాక్



లక్నో.. ఉత్తర్రపదేశ్లో సమాజ్ వాదీ పార్టీ సంబరాలు జరుపుకుంటోంది. ఆ పార్టీ చీఫ్ కు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ గెలుపు వెనుకబడిన తరగతులు, దళితులు మైనారిటీల విజయమని పేర్కొన్నారు యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్. ప్రజల కంటే మరో బలమైన శక్తి లేదన్నారు. యూపీ ఓటర్లు తెలివైన వారని పొగిడారు.

ఉత్తర్రపదేశ్లో మొత్తం లోక్సభ స్థానాలు 80. ఇండియా కూటమి అభ్యర్థులు 43 స్థానాల్లో గెలుపొందారు. ఇందులో సమాజ్వాదీ పార్టీ 37 సీట్లు, కాంగ్రెస్ 6 సీట్లు గెలుచుకుంది.

ఈ సారి బీజేపీకి షాక్. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి నుంచి బీజేపీ ఎంపీలు ఎక్కువ సంఖ్యలో ఎన్నికయ్యారు. అయితే ఈ సారి ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. 2019 ఎన్నికల్లో సొంతంగా 62 సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. ఈసారి ఏకంగా 29 స్థానాల్లో వెనుకంజలో ఉండటం గమనార్హం. 2019లో ఒక్కసీటుకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి 6 స్థానాలు గెలుచుకుంది. 2014, 2019 లోక్సభ ఎన్నికల్లో ఐదు స్థానాలకే పరిమితపరిమితమైన ఎస్పీ..ఈసారి ఏకంగా దాదావు 37 సీట్లు సాధించింది. మొత్తం 80 స్థానాల్లో కాంగ్రెస్కు 18 సీట్లు, టీఎంసీకి ఒక స్థానాన్ని కేటాయించి, మిగిలిన చోట్ల తన అభ్యర్థులను నిలబెట్టారు అఖిలేష్. ఎస్పీ చరిత్రలోనే తొలిసారి అత్యధిక ఎంపీ సీట్లు సాధించారు.

# ప్రధాని పదవికి మోడీ రాజీనామా



● ఆమోదించిన రాష్ట్రపతి ● 8వ తేదీన ప్రమాణ స్వీకారం
● ముచ్చటగా మూడోసారి మోడీ సర్కారు
● కర్తవ్యపథ్లో జరుగుతున్న ఏర్పాట్లు

న్యూఢిల్లీ : ఈ నెల 8వ తేదీన నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో వరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టేందుకు నరేంద్రమోదీ సిద్ధమవుతున్నారు. ఆయన ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 8వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని కర్తవ్యపథ్లో మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ వేడుకకు కూటమి నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నట్లు సమాచారం. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టనున్నారు. కర్తవ్యపథ్లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. మోదీ నివాసంలో కేంద్ర కేబినెట్ భేటీ జరిగింది. 17వ లోక్సభను రద్దు చేయాలని ఇక్కడ నిర్ణయించారు. ఆ తరవాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మోదీ రాజీనామా లేఖ ఇచ్చారు. ఆ మేరకు రాష్ట్రపతి మోదీ రాజీనామాని ఆమోదించారు. ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ నివాసంలో ఎన్డీఏ నేతలు సమావేశం కానున్నారు. ఆ తరవాత కూటమి నేతలు రాష్ట్రపతిని కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకోనున్నారు. లోక్సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతగా 241 చోట్ల విజయం సాధించగా ఎన్డీఏ కూటమి 294 స్థానాల్లో గెలిచింది. ఈ క్రమంలోనే మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు సమాలోచనలు సాగిస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ మోదీ నివాసంలో కీలక భేటీ జరగనుంది. ఆ తరవాతే తదుపరి కార్యాచరణ ప్రకటించే అవకాశాలున్నాయి. మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసి జవహర్ లాల్ నెహ్రూ రికార్డుని సమం చేయనున్నారు. 1962 తరవాత వరసగా మూడోసారి ప్రధాని బాధ్యతలు తీసుకున్న నేతగానూ మోదీ రికార్డు సృష్టించనున్నారు. 1947 నుంచి 1964 వరకూ వరసగా మూడు సార్లు నెహ్రూ ప్రధానిగా ఉన్నారు. దాదావు 16 సంవత్సరాల 286 రోజుల పాటు ఈ పదవిలో ఉన్నారు. వారణాసిలో ఎంపీగా పోటీ చేసిన నరేంద్ర మోదీ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్పై లక్షన్నర ఓట్ల తేడాతో విజయం సాధించారు. వరసగా మూడోసారి ఇక్కడ ఎంపీగా ఎన్నికయ్యారు. బీజేపీ సొంతగా 370 సీట్లు గెలుచుకోవాలన్న భారీ లక్ష్యం పెట్టుకుంది. మోదీ కూడా పదేపదే ఇదే ప్రచారం చేశారు కూడా. అయితే...యూపీ ఓటర్లు ఇచ్చిన షాక్తో పాటు ఇండీ కూటమి పుంజుకోవడం వల్ల ఆ సంఖ్య పడిపోయింది. 241 స్థానాలకే పరిమితమైంది. కూటమితో కలిసి మొత్తంగా 294 స్థానాలు గెలుచుకుంది. ఈ క్రమంలోనే ఎన్డీఏ కీలక నేతలతో మోదీ సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకి ఎలాంటి సవాళ్లు ఎదురుకాకుండా జాగ్రత్త పడుతున్నారు. వీలైనంత ఎక్కువ మందిని తమతో కలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ముచ్చటగా మూడోసారి మోడీ సర్కారు



ఢిల్లీ: కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో వరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టేందుకు నరేంద్రమోదీ సిద్ధమవుతున్నారు. ఆయన ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 8వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని కర్తవ్యపథ్లో మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ వేడుకకు కూటమి నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నట్లు సమాచారం. మంగళవారం నాటి ఫలితాల్లో ఎన్డీయే కూటమికి స్పష్టమైన ఆధిక్యం రావడంతో ప్రభుత్వ ఏర్పాటుకు కార్యాచరణ మొదలుపెట్టింది. ఇప్పటికే ప్రధాని మోదీ నివాసంలో కేంద్ర కేబినెట్ చివరిసారిగా భేటీ అయి, ప్రస్తుత లోక్సభ రద్దుకు సిఫార్సు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎన్డీయే భాగస్వామ్య పక్ష నేతల కీలక సమావేశం జరగనుంది. శుక్రవారం భాజపా, ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ ఎన్డీయే కొత్త ఎంపీలతో కలిసి మోదీ.. రాష్ట్రపతిని కలవనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాజపా 240 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత 99 స్థానాలతో కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మొత్తంగా ఎన్డీయే కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 233 సీట్లు దక్కాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ మార్కు (272)ను ఎన్డీయే దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నద్ధమవుతోంది.

# మళ్లీ సంకీర్ణ యుగంలోకి కేంద్ర సర్కారు

● ఒంటరిగా మ్యాజిక్ మార్కు చేరని కమలనాథులు ● కూటమిగా 292 సీట్లు సాధించిన ఎన్డీఏ
● ఏక పక్ష నిర్ణయాలకు ఇకపై చెక్ ● భాగస్వామ్య పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తప్పనిసరి
● విపక్షంలో కూర్చుంటామని కాంగ్రెస్ ప్రకటించకపోవడంపై అనుమానాలు



న్యూఢిల్లీ... లోక్సభ ఎన్నికల ఫలితాలు దేశాన్ని మరోసారి సంకీర్ణ రాజకీయాల యుగంలోకి తీసుకెళ్లాయి. పదేళ్ల తర్వాత ఓటర్లు ఏ పార్టీకి మెజారిటీ ఇవ్వకుండా తీర్పు చెప్పారు. దాంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఈసారి ఓటర్లు బీజేపీకి 240 సీట్లే కట్టబెట్టడంతో కొంత నిరాశ ఎదురైనా ఎన్డీఏకు మెజారిటీ రావడంతో కమలనాథులు సంతృప్తి పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సొంతంగా 272 సీట్ల మెజారిటీకి మార్క్ చేరుకోలేకపోయినా, ఎన్డీఏ కూటమిగా 292 సీట్లు సాధించింది. దాంతో సునాయాసంగా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయబోతోంది.

అయితే 2014, 2019 ప్రభుత్వాలకు భిన్నంగా నరేంద్రమోడీ తన పాలనలో మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడబోతోంది. ఎన్డీఏలో కీలక భాగస్వాములుగా మారిన టీడీపీ, జేడీయూ, ఎల్జేపీ, షిండే శివసేన, ఎన్సీపీ తదితర పార్టీల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వాన్ని నడపాల్సిందే. అయితే బీజేపీకి మెజారిటీ మార్క్ దాటకపోవడానికి గల కారణాలపైనా విస్తృతంగా చర్చ జరుగుతోంది.

ప్రధానంగా యూపీలో ఠాకూర్లు, గుజ్జర్లు బీజేపీకి అండగా నిలబడలేదని తెలుస్తోంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ను మారుస్తారనే విపక్షాల ప్రచారం ఠాకూర్లకు ఆగ్రహం తెప్పించడం వల్లే బీజేపీకి సీట్లు తగ్గాయని అంటున్నారు. అలాగే మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీలను చీల్చడ మహారాష్ట్ర ఓటర్లకు ఆగ్రహన్ని తెప్పించాయి. దాని ఫలితంగా బీజేపీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. వీటికి తోడు బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ సహా ఇండియా కూటమి చేసిన ప్రచారం దెబ్బ హిందీ రాష్ట్రాలలో బిజెపి స్ట్రయిక్ రేటును తగ్గించింది.

ఇటు ఇండియా కూటమి అనూహ్యంగా పుంజుకుని బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. ఇండియాకు 234 సీట్లు తెచ్చుకుని మెజారిటీ మార్కుకు దూరంగా ఆగిపోయింది. అయితే విపక్షంలో ఉండాలా? అధికారం కోసం ప్రయత్నించాలా అన్న దానిపై ఆ పార్టీలో చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. విపక్షంలో కూర్చుంటామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించకపోవడంతో, ఆ కూటమి అధికారం కోసం ప్రయత్నిస్తుందనే చర్చ జరుగుతోంది.

మెజారిటీకి 38 సీట్లు తక్కువగా ఉండడంతో నితీష్, చంద్రబాబు మద్దతు కోసం ఇండియా కూటమి తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయంటున్నారు. ఏ పార్టీకి సొంతంగా మెజారిటీ రాకపోవడంతో కేంద్రంలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఇప్పటివరకు పూర్తి మెజారిటీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని నడిపారు. తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించబోతున్న నరేంద్రమోడీ ఆ దిశగా పట్టువిడుపులతో, భాగస్వాముల ఆకాంక్షలను సంతృప్తి పరుస్తూ పాలనను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# బీజేపీకి బిగ్ షాక్..

● దేవేంద్ర ఫడ్నవిస్ రాజీనామా! ● మహారాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి నుంచి వైదొలిగే అవకాశం ● ఎన్డీయే కూటమికి తక్కువ సీట్లు రావడంతో నిర్ణయం
● ఇకపై పార్టీ కోసమే కష్టపడుతానని వెల్లడి



ముంబై : బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు దేవేంద్ర ఫడ్నవిస్ చెప్పారు. ఎన్డీయే కూటమికి తక్కువ సీట్లు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై పార్టీ కోసమే కష్టపడుతానని అన్నారు. మహారాష్ట్రలో బీజేపీకి మెజారిటీ స్థానాల్లో గెలవలేదని.. దానికి పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. మహారాష్ట్రలో బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తానని పేర్కొన్నారు. బీజేపీ ఓటమికి పూర్తి బాధ్యత వహిస్తూ డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని బీజేపీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. తాను రాజీనామా చేసేందుకు బీజేపీ అధిష్టానం ఒప్పుకోవాలని కోరారు. ఓటమికి భయపడి పారిపోయే వ్యక్తిని తాను కాదని.. బీజేపీని తిరిగి మెజారిటీ స్థానాల్లో గెలిపించేందుకు కష్టపడుతానని అన్నారు. కాగా 2019 లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 24 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ.. 2024లో కేవలం 9 సీట్లకే పరిమితం అయింది. దీంతో మహారాష్ట్ర ప్రజలు బీజేపీకి మహా షాక్ ఇచ్చారు.

# భారత్లో మరింత బలమైన బంధం



### ప్రధాని మోడీకి దేశాధినేతల శుభాకాంక్షలు

ఢిల్లీ: లోక్సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత ప్రజల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. మోదీ నేతృత్వంలోని భారత్తో సత్సంబంధాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో గెలిచింది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 99 చోట్ల విజయం సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 272 సీట్లను సాధించింది. ఈ నేపథ్యంలో తెదేపా, జేడీయూ సహ ఇతర మిత్రపక్షాలతో కలిసి కేంద్రంలో భాజపా మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమైంది.

2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోదీ, భాజపా, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం – మహమ్మద్ ముయిజ్జు, మాల్దీవుల అధ్యక్షుడు తెలిపారు.

ఎన్నికల విజయంపై మోదీకి అభినందనలు. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీకు శుభాకాంక్షలు. ఇటలీ, భారత్ బంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. ఇరు దేశాలు, ప్రజల శ్రేయస్సు కోసం సహకారంతో ముందుకెళ్తాం– జార్జియా మెలోనీ, ఇటలీ అధ్యక్షురాలు

భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో సాధించిన పురోగతి, శ్రేయస్సుపై ప్రజలు విశ్వాసముంచారు. పొరుగుదేశంగా భారత్తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు శ్రీలంక ఎదురుచూస్తోంది – రణిల్ విక్రమ సింఘే, శ్రీలంక అధ్యక్షుడు అన్నారు.


మూడోసారి చరిత్రాత్మక విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు. మీ నాయకత్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అద్భుతమైన పురోగతిని సాధిస్తూనే ఉంటుంది. మారిషస్ – భారత్ ప్రత్యేక సంబంధాలు చిరకాలం కొనసాగాలి – ప్రవింద్ కుమార్, మారిషస్ ప్రధాని చెప్పారు.

లోక్సభ ఎన్నికల్లో భాజపా, ఎన్డీయే వరుసగా మూడోసారి విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి అభినందనలు. భారత ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య కసరత్తు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తున్నాం – ప్రచండ, నేపాల్ ప్రధాని తెలుపారు.

చరిత్రాత్మకంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన నా మిత్రుడు ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయేకి శుభాకాంక్షలు. ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్న భారత్తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం – షెరింగ్ తోబ్గే, భూటాన్ ప్రధాని అన్నారు.

# ఎన్డీయే కూటమికి చంద్రబాబే ఆక్సిజన్!

● పూర్తయిన ఎన్నికల క్రతువు ● 293 స్థానాలు సాధించిన ఎన్డీయే కూటమి
● అందులో టీడీపీ భాగస్వామ్యం 16 సీట్లు
● జేడీయూకి 14 సీట్లు వచ్చినా, నితీశ్ కుమార్పై ఎన్డీయేకి అపనమ్మకం?



న్యూఢిల్లీ... దేశంలో అత్యంత కీలక ప్రజాస్వామ్య ఘట్టం అయిన సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి 293 స్థానాలతో మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి 233 స్థానాలతోనే సరిపెట్టుకోవడంతో... ఎన్డీయేకు అడ్డులేకుండా పోయింది. కానీ, గత ఎన్నికలతో పోల్చితే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి సీట్లు తగ్గాయి. 2019లో బీజేపీ సొంతంగా 303 స్థానాల్లో గెలవగా, ఎన్డీయే కూటమికి 353 సీట్లు వచ్చాయి. ఈసారి బీజేపీ సొంతంగా 240 స్థానాలకే పరిమితం కాగా, ఎన్డీయే బలం 293 సీట్ల వరకే ఆగిపోయింది. టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు కలిసి రావడంతో ఆ మాత్రమైనా సీట్లు వచ్చాయి. లేకపోతే ఎన్డీయే పరిస్థితి ఇబ్బందికరంగా మారేది. బీజేపీ తర్వాత... మిత్ర పక్షాల్లో అత్యధిక స్థానాలు గెలిచింది టీడీపీ, జేడీయూ పార్టీలే. టీడీపీ 16, జేడీయూ 14 మంది ఎంపీలను ఎన్డీయే కూటమికి అందించాయి. శివసేన ఏక్ నాథ్ షిండే వర్గం ఏడుగురు ఎంపీలను అందించింది. ఎన్డీయేలో ఉన్న ఇక ఇతర మిత్రపక్షాలన్నీ చిల్లచిల్లరగా మూడ్నాలుగు సీట్లు, ఒకట్రెండు సీట్లు... ఇలా గెలిచాయే తప్ప... బీజేపీకి గట్టిగా నిలబడి సపోర్ట్ చేసే స్టామినా వాటికి లేదు. దాంతో ఇప్పుడందరి దృష్టి టీడీపీ నేషనల్ ప్రెసిడెంట్ చంద్రబాబుపైనే ఉంది. చంద్రబాబు రాజకీయ వ్యూహాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అనేక సంక్షోభాల నుంచి పార్టీని, ప్రభుత్వాలను సేఫ్ గా ఉంచిన చరిత్ర ఆయన సొంతం. ఒక ప్రాంతీయ పార్టీని నాలుగు దశాబ్దాల పాటు సక్సెస్ పుల్ గా నడిపించడం, అదే ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకునేలా ఓ రేంజికి తీసుకెళ్లడం చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం. ఎన్డీయే కూటమికి చంద్రబాబు కొత్త కాదు, చంద్రబాబుకు ఎన్డీయే కూటమీ కొత్త కాదు. 2014లోనూ టీడీపీ, బీజేపీ కలిసి పనిచేశాయి. మధ్యలో 2019లో కాస్త గ్యాప్ వచ్చినా... ఇప్పుడా గ్యాప్ లేదు కాబట్టి ఇబ్బందే లేదు. కానీ, బీజేపీ గతంలో మాదిరిగా కమాండ్ చేసే పొజిషన్ లో లేదని చెప్పాలి. ఎందుకంటే... ఈసారి బీజేపీ సొంతంగా ఎక్కువ సీట్లు గెలవలేకపోయింది. దాంతో తప్పనిసరిగా ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే... లోక్ సభలో మ్యాజిక్ ఫిగర్ సాధించాలి. లోక్ సభలో మ్యాజిక్ ఫిగర్ 272 సీట్లు. టీడీపీతో పాటు ఇంకొన్ని మిత్రపక్షాలు ఎన్డీయేకి మద్దతు వెనక్కి తీసుకుంటే మ్యాజిక్ ఫిగర్ ను అందుకోవడం బీజేపీకి సాధ్యం కాదు. అందుకే ఇప్పుడు టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు బీజేపీకి అత్యంత అవసరం. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయేకి చంద్రబాబే ఆక్సిజన్ అని చెప్పాలి. బీహార్ కు చెందిన జేడీయూ పార్టీ 14 మంది ఎంపీలను అందించినా... ఆ పార్టీ సారథి నితీశ్ కుమార్ ట్రాక్ రికార్డు అంతంతమాత్రమే. ఆయన ఎప్పుడు హ్యాండిస్తాడో తెలియదు. 2022లోనూ ఓసారి నితీశ్ ఎన్డీయే కూటమిలో కలకలం రేపారు. ఓవైపు ఎన్డీయేలో ఉంటూనే కాంగ్రెస్ నాయకురాలు సోనియాతో టచ్ లో ఉండేవారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఎన్డీయేకి, జేడీయూకి చెడిందని... నితీశ్ కుమార్ కాంగ్రెస్ తో చేయి కలుపుతారని మొన్నమొన్నటి వరకు ప్రచారం జరుగుతూనే ఉంది. అలాంటి నితీశ్ కుమార్ ను ఎంత వరకు నమ్మవచ్చో బీజేపీ హైకమాండ్ కు బాగా తెలుసు. నితీశ్ కుమార్ తో ఎన్డీయే విభేదాలు ఏవైనా ఉంటే అవి రాజకీయ పరమైన అంశాలే తప్ప, అక్కడ ప్రజాప్రయోజనాలేవీ లేవు. ఓ దశలో ఎన్డీయేని వీడి... బీహార్ లో కాంగ్రెస్, ఆర్జేడీతో జట్టు కట్టి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చూసిన నేత నితీశ్ కుమార్. కానీ, చంద్రబాబు అలాంటి సంకీర్ణ రాజకీయాల జోలికి ఎప్పుడూ వెళ్లలేదు. రాష్ట్ర విభజన సమయంలో పసిబిడ్డ లాంటి ఏపీ కోసం, రాష్ట్ర ప్రజల కోసం, ఇప్పుడు ధ్వంసమైపోయిన రాష్ట్రం కోసం, బాధితుల్లా మారిన రాష్ట్ర ప్రజల కోసం ఎన్డీయేతో కలిశానని నిర్భయంగా చెప్పిన నేత చంద్రబాబు. ఏపీ విషయంలో, టీడీపీ విషయంలో, ముఖ్యంగా చంద్రబాబు విషయంలో ఎన్డీయేకి గతంలో ఏవైనా విభేదాలు వచ్చినా... అందులో రాజకీయ అంశం ఒక్కటి కూడా కనిపించదు. చంద్రబాబు నాటి ఎన్డీయేతో విభేదించడానికి ప్రధాన కారణాలుగా ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం వంటి ప్రజాప్రయోజన అంశాలే కనిపిస్తాయి. ఈ విషయాన్ని చంద్రబాబే స్వయంగా చెప్పారు. ఎన్డీయే, చంద్రబాబు విడిపోయినా ఇరుపక్షాల మధ్య శత్రుత్వమేమీ లేదు. అందుకే చంద్రబాబు ఎప్పుడొచ్చినా తలుపులు తెరిచే ఉంటాయని... ఎన్డీయే ఎప్పుడూ చెబుతుం టుంది. ఇప్పుడు చంద్రబాబు ఎన్డీయేతో కలిసింది కూడా ప్రజాప్రయోజనాల కోసమే. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయేలో చంద్రబాబు పరపతి మరింత పెరగనుంది. రాజకీయ అంశాలకు ప్రాధాన్యత ఇచ్చే నితీశ్ కుమార్ కంటే... ప్రజాప్రయోజనాలు, అభివృద్ధి తప్ప మరో మాట మాట్లాడని చంద్ర బాబు వంటి నికార్సయిన నాయకుడే ఎన్డీయేకి ముద్దు. అలాంటి నేతని వద్దు అని ఎలా అనగలరు?

# బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ బలిదానం

● బీజేపీకి 22శాతం ఓట్లు బదిలీ ● కాంగ్రెస్ పాలనపై సంతృప్తి ● ఎన్డీఏ కూటమికి ఇండియా కూటమే ప్రత్యామ్నాయం
● కేసీఆర్ ఉన్నంతకాలం కుట్రలు ఉంటాయి ● బీఆర్ఎస్ కుట్రలతో కాంగ్రెస్ 8 చోట్ల ఓడిపోయింది
● ప్రెస్ మీట్లో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ బలిదానం చేసుకుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన అందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నచ్చి లోక్సభ ఎన్నికల్లో ఓట్లు వేశారని, బీఆర్ఎస్ పార్టీకి మాత్రం గుండు సున్నా పెట్టారన్నారు. కనీసం రాష్ట్ర అవతరణ వేడుకలకు కూడా కేసీఆర్ హాజరుకాలేదని విమర్శించారు. కుటుంబం స్వార్థం, పార్టీ మనుగడ, ఆస్తులు కాపాడుకునేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికైనా అతని సరళిని మార్చుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన కుట్రలతో కాంగ్రెస్ మిగతా 8 చోట్ల ఓడిపోయిందని వెల్లడించారు. కేసీఆర్.. రాజకీయ జూదగాడని, కేసీఆర్ ఉన్నంతకాలం కుట్రలు ఉంటాయన్నారు. 2001లో టీడీపీకి కేసీఆర్ రాజీనామా చేసి సిద్దిపేట నుంచి శాసనసభ్యుడిగా పోటీ చేశారని సీఎం అన్నారు. అప్పటినుంచి 2023 డిసెంబర్ వరకు సిద్దిపేట శాసనసభ నియోజకవర్గంలో జరిగిన అన్ని ఎన్నికల్లో 25వేల నుంచి లక్ష మెజార్టీ వరకు సాధించిందన్నారు. కానీ అత్యధిక మెజార్టీ వచ్చే సిద్దిపేటలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హరీష్ రావు..బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి బదిలీ చేశారని విమర్శించారు. కేసీఆర్, హరీష్ రావులు ఇద్దరూ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు బదిలీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థిని మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ దాదావు 22శాతం ఓట్లను బదిలీ చేసినట్లు చెప్పారు. దీంతో బీజేపీ 8 చోట్ల గెలిచి.. బీఆర్ఎస్ డిపాజిట్లను గల్లంతైందన్నారు. ఎన్డీఏ కూటమికి ఇండియా కూటమే ప్రత్యామ్నాయమని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగిందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశంలో పరిస్థితి మారిందన్నారు. మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. కాంగ్రెస్ పాలన నచ్చితేనే ఓటు వేయాలని ప్రజలను కోరామని సీఎం చెప్పారు. కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వందరోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని, కాంగ్రెస్ పార్టీకి సంతోషకరమైన ఫలితాలు వచ్చాయ్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 41శాతం ఓట్లు వచ్చాయన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ.. ఈ ఎన్నికల్లో 8 సీట్లు అధికంగా ఇచ్చి ప్రజలు ఆశీర్వదించారన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ఇండియా కూటమి సమానంగా పోటీ పడిందని చెప్పారు. ఈ ఎన్నికలు వంద రోజుల పరిపాలనకు రెఫరెండం అని చెప్పారు.

### చంద్రబాబు ప్రమాణస్వీకారానికి
## పిలిస్తే వెళ్తా : రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టీడీపీ అధినేత చంద్రబాబు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ ఎన్నికల్లో ప్రజలంతా కూటమి రావాలని ఫిక్స్ అయ్యారు. వారి నిర్ణయాన్ని ఓట్ల రూపంలో తెలిపి సంచలన విజయాన్ని అందించారు. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 , 25 లోక్ సభ స్థానాలకు గాను 21 అందించి కూటమిని గెలిపించారు. కూటమి అధికారంలోకి రావడం పట్ల తెలుగు ప్రజలతో పాటు ఇతర రాజకీయ ప్రముఖులు , సినీ , బిజినెస్ , క్రీడా ప్రముఖులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక కూటమి విజయం పట్ల సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తూ వస్తున్నారు.

ఇదే క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూటమి విజయం పై , అలాగే చంద్రబాబు ప్రమాణ స్వీకారం పై స్పందించారు. నిన్న కూటమి విజయం సాదించగానే సోషల్ మీడియా వేదికగా అభ్యర్థులకు అభినందనలు తెలిపిన రేవంత్ మీడియా సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఆంధ్రప్రదేశ్లో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగా రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని గతంలోనే చెప్పానని గుర్తు చేశారు. చంద్రబాబు 4 వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది.

ఈ నెల 9న ఉ.11.53 గంటలకు ఆయన పదవీ ప్రమాణం చేస్తారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. 12న కూడా పండితులు ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిసింది. మరీ ఆలస్య మవుతుందనే కారణంతో వద్దనుకున్నట్లు సమాచారం. రాజధాని ప్రాంతమైన అమరావతిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.



# రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి వైదొలగాలి : బీజేపీ నాయకురాలు డీకే అరుణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; 14 సీట్లు వస్తాయని ఈ ఎన్నికలో తమ పాలనకు రెఫరెండమని రేవంత్ చెప్పారన్న డీకే అరుణ పాలమూరులో కాంగ్రెస్ ఓడిపోయినందుకు రాజీనామా చేయాలని వ్యాఖ్య కర్ణాటక నుంచి వచ్చి డబ్బులు పంచినా గెలిచామన్న డీకే అరుణ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేశారని ఆగ్రహంమహబూబ్ నగర్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినందుకు నైతికంగా రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి వైదొలగాలని బీజేపీ నాయకురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు.
హైదరాబాద్లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని14 సీట్లు తప్పకుండా గెలుస్తామని ఆ పార్టీ నేతలు చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాజీనామా చేసి తప్పుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని కానీ సీఎం సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ ఓడిపోయినందుకు రేవంత్ రెడ్డి పదవికి రాజీనామా చేయాలన్నారు.
బీఆర్ఎస్ ఆత్మబలిదానం చేసుకొని బీజేపీని గెలిపించిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరులో కాంగ్రెస్ ఓడిపోతే అభివృద్ధి జరగదని హెచ్చరించారని మండిపడ్డారు.
అక్కడ ముఖ్యమంత్రే అభ్యర్థిలా వ్యవహరించారని విమర్శించారు. కొంతమంది నేతలు కర్ణాటక నుంచి వచ్చి డబ్బులు పంచారని అయినప్పటికీ తన గెలుపును ఆపలేకపోయారన్నారు.
బీజేపీకి పది సీట్లు వస్తాయనుకుంటే ఎనిమిది మాత్రమే వచ్చాయన్నారు.
లోక్ సభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి మోదీ అభివృద్ధి నినాదం వెళ్లిందన్నారు.
కానీ తమను ఓడించేందుకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు... రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

# విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

● 7000 కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించండి ● విదేశీ విద్యా అర్హులందరికీ స్టై ఫండ్ ఇవ్వాలి
● కులాంతర వివాహ పారితోషకం పెంచాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉన్నత విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలు సరిదిద్ది విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం గుజ్జ సత్యంతో కలిసి ఆర్. కృష్ణయ్య సచివాలయంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంతో చర్చలు జరిపి డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రూ.7వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించాలని, 290 కాలేజీ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఇంజనీరింగ్/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులు మొత్తం ఫీజుల చెల్లించే స్కింను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ ఇబిసి విద్యార్థులకు కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కు రెండు బి.సి గురుకుల పాఠశాలలు జిల్లాకు రెండు డిగ్రీ కాలేజీలు మంజూరు చేయాలి. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద 3వేల మందికి స్టై ఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ రూ.60 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచాలని, బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు విజ్ఞప్తి చేశారు. బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించి కోచింగ్ పద్ధతులు మార్చాలి. అర్హులందరికీ డీఎస్సి, పోలీస్, ఎస్సై , గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర



పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలన్నారు. అన్నీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి. కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2 లక్షల రూ.50 వేలతో పాటు బి.సి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి. మెస్ ఛార్జీలు పెంచాలని కోరుతూ పత్రాన్ని అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం వెంకటేష్, రాజ్ కుమార్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, నితీశ్‌లను రేవంత్ ఎలా కలుస్తారు?

● వారిని కలుస్తామనడం రేవంత్ రెడ్డి అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారు
● ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇండియా కూటమి అధికారం చేపడుతుందని వెకిలిమాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా మోదీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారన్న ఈటల రాజేందర్ సొంత సీటు మల్కాజ్గిరి, సొంత నియోజకవర్గం పాలమూరులో రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య చంద్రబాబు, నితీశ్ను కలుస్తామని... ఇండియా కూటమి అధికారం చేపడుతుందని రేవంత్ రెడ్డి అర్థంలేని వెకిలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, నితీశ్లు బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటప్పుడు వారిని కలుస్తామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమని ఓటర్లు తీర్పు చెప్పారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ మోదీ మూడోసారి ప్రధాని కావాలని బీజేపీకి ఓటు వేశారన్నారు. బీజేపీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించారన్నారు. అసెంబ్లీ కంటే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందన్నారు. మల్కాజ్గిరి తన సీటు మహబూబ్ నగర్ తన సొంత నియోజకవర్గమని విర్రవీగిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ప్రజలతో సీఎం ఛీకొట్టించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో నెహ్రూ తర్వాత మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపడుతోంది మోదీ మాత్రమే అన్నారు.

### బీసీ కుల గణన బిల్లు అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేస్తూ

# నేడు రౌండ్ టేబుల్ సమావేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లు పెట్టి, చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బీసీ కుల, సంఘాలతో (గురువారం) నాడు మ.2 గం. నుంచి సా.5 గం. వరకు సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరుగనుంది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాజ్యసభ మాజీ సభ్యులు బండ ప్రకాష్ ముదిరాజ్, బీఆర్ ఎస్ నేత, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్, కవి, రచయిత సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ఎంబీసీ వ్యవస్థాపకుడు, బీసీ టైమ్స్ సంపాదకులు సంగెం సూర్యారావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బీసీ ఐక్యవేదిక చైర్మన్ కాటం నర్సింహ్మ యాదవ్ తదితరులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# కడియం చాలా లక్కీ : ఫిరాయింపు అభ్యర్థుల్లో నలుగురు ఓటమి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణా ఓటర్లు ఫిరాయింపులకు గట్టిగా బుద్ధిచెప్పారు. ఫిరాయింపుల్లో కూడా ముఖ్యంగా కాంగ్రెస్ తరపున పోటీచేసిన ఐదుగురు ఎంపీ అభ్యర్థుల్లో నలుగురు ఓడిపోయారు. వరంగల్ నుండి పోటీచేసిన కడియం కావ్య మాత్రమే మంచి మెజారిటీతో గెలిచారు.తాజాగా వెల్లడైన పార్లమెంటు ఫలితాలను చూస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ (ఎస్సీ) నుండి పోటీచేసిన కడియం కావ్య గెలిచారు. మిగిలిన నలుగురు ఓడిపోయారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుండి ఐదుగురు సీనియర్ నేతలు కాంగ్రెస్ లోకి ఫిరాయించారు. వీరిలో ఇద్దరు ఎంఎల్ఏలు, ఒక ఎంపీ, మరో జడ్పీ ఛైర్ పర్సన్, మరో సీనియర్ నేత ఉన్నారు. ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, చేవెళ్ళ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఈమధ్యనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన నీలంమధు కూడా కాంగ్రెస్ లో చేరారు. మధుకి ఏ పదవి లేకపోయినా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ ఫిరాయించేశారు. పార్టీ ఫిరాయించిన వారిలో పట్నం సునీత మల్కాజ్ గిరి ఎంపీగా, రంజిత్ రెడ్డి చేవెళ్ళ ఎంపీగా, దానం నాగేందర్ సికింద్రాబాద్, కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య వరంగల్ నుండి, నీలంమధు మెదక్ ఎంపీగా పోటీచేశారు. అయితే వీరిలో కావ్య మాత్రమే గెలిచారు. బీజేపీ సీనియర్ నేత, తన సమీప అభ్యర్థి ఆరూరి రమేష్ పై కావ్య 2,20,339 ఓట్ల మెజారిటితో గెలిచారు. కావ్యకు బీఆర్ఎస్ అధినేత కేసీయార్ టికెట్టిచ్చినా కాదని ఆమె కాంగ్రెస్ లో చేరి టికెట్ తెచ్చుకుని గెలవటం నిజంగా గొప్పనే చెప్పాలి. కాకపోతే బీఆర్ఎస్ నుండి వచ్చిన మిగిలిన వారందరు ఓడిపోయారు కాబట్టే కావ్యను లక్కీగా చెప్పింది. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం మల్కాజ్ గిరి. ఈ నియోజకవర్గంలో సుమారు 31 లక్షల ఓట్లున్నాయి. ఇక్కడినుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పట్నం సునీతారెడ్డి పోటీచేశారు. బీజేపీ తరపున ఈటల రాజేందర్ పోటీచేశారు. పోటీ మొదటినుండి వీళ్ళిద్దరి మధ్యే జరిగింది. చివరకు పట్నం మీద ఈటల 3,91,475 ఓట్ల మెజారిటితో గెలిచారు. అలాగే చేవెళ్ళలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి



సమీప కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మీద గెలిచారు. ఇక్కడ పోటీ మొదటినుండి కాంగ్రెస్, బీజేపీ మధ్యనే జరిగింది. 43మంది పోటీచేసిన ఈ నియోజకవర్గంలో చివరకు కాంగ్రెస్ అభ్యర్థిపై కొండా మంచి మెజారిటీతో గెలిచారు. మెదక్ లో పోటీ మొదటినుండి మూడు పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య హోరాహోరాగా జరిగింది. చివరివరకు కూడా మెదక్ లో ఎవరు గెలుస్తారో ఎవరూ చెప్పలేకపోయారు. ఎందుకంటే మెదక్ సీటులో మొదటి నుండి బీఆర్ఎస్ కు బాగా పట్టున్నది. కాంగ్రెస్ తరపున నీలం మధు, బీజేపీ తరపున రఘునందనరావు, కారుపార్టీ అభ్యర్థిగా వెంకట్రామరెడ్డి పోటీచేశారు. అయితే అనేక నాటకీయమలుపులు తిరిగిన మెదక్ ఎన్నికలో చివరకు బీజేపీ అభ్యర్థి రఘునందనరావు కాంగ్రెస్ అభ్యర్థి మధుపై 39,139 ఓట్ల మెజారిటితో గెలిచారు. చివరగా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో మరో ఫిరాయింపు నేత, ఎంఎల్ఏ దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏల్లో మొదటగా కాంగ్రెస్ లోకి ఫిరాయించింది దానమే అని అందరికీ తెలిసిందే. టికెట్ హామీతోనే దానం కాంగ్రెస్ లోకి ఫిరాయించారు. ముందుగా అనుకున్నట్లుగానే సికింద్రాబాద్ ఎంపీగా పోటీచేశారు. బీజేపీ తరపున కేంద్రమంత్రి, తెలంగాణా అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పోటీచేశారు. ఇక్కడ ఎన్నిక హోరాహోరీగానే జరిగినా చివరకు దానంపై కిషన్ 49,944 ఓట్ల మెజారిటీతో గెలిచారు. మొత్తానికి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించి ఎంపీలుగా పోటీచేసిన ఐదుగురిలో కడియం కావ్య మాత్రమే గెలిచి లక్కీ అనిపించుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన సురేష్ కుమార్ షెట్కార్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపిగా గెలుపొందిన సురేష్ శెట్కార్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆయన వెంట సీఎంను కలిసిన వారిలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ లో ఉన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎంత కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా రేషన్ కార్డులు జారీకి సమయం లేకుండానే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో లబ్ధిదారులకు వైట్ రేషన్ కార్డులు ప్రభుత్వం జారీలు చేయలేకపోయిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినప్పటికీ వైట్ రేషన్ కార్డు జారీ చేయనప్పటికి అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ అందరికి వర్తింపజేయడం



హర్షించదగ్గ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో బస్సు రవాణా సౌకర్యం, 2 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేయడం, ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు రాజు ఆరోగ్యశ్రీ పథకం పెంచడం, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు మహిళలకు ఐదు లక్షల రూపాయలు వర్తింపజేయడం లాంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆరో పథకాన్ని ఎన్నికల కోడ్ ఉన్నందున పరిగణలోకి తీసుకోలేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమాన్ని కృషి చేసిందన్నారు. అయితే పేదలను పట్టించుకోని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరు గ్యారెంటీలను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాటలకు బహుమతిగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.

# కారుకి షాకిచ్చిన ఫలితాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. అధికార కాంగ్రెస్-బీజేపీ ఎనిమిదేసి సీట్లను గెలుచుకున్నాయి. ఎప్పటి మాదిరిగానే ఎంఐఎం తన సీటును నిలబెట్టుకుంది. ఈసారి ఎన్నికల్లో బాగా నష్టపోయింది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే.లోక్సభ ఎన్నికల ఫలితాలు కారు పార్టీని కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా తన వైభవాన్ని కోల్పోయింది. కేసీఆర్తో కేటీఆర్, హరీశ్రావు వంటి నేతలు ప్రచారం చేసినప్పటికీ ఒక్కసీటు లోనూ విజయం సాధించలేకపోయింది. బీఆర్ఎస్కు కంచుకోటగా ఉన్న మెదక్లో బీజేపీ గెలవడం దేనికి సంకేతం? పలు నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేకపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజ్గిరి అన్ని అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న కారు పార్టీ, లోక్సభ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటలేకపోయింది. అంతేకాదు మొత్తం 17 నియోజకవర్గాల్లో ఖమ్మం, మహబూబాబాద్లో మాత్రమే సెకండ్ ప్లేస్లో నిలిచింది. మిగతా 14 చోట్ల మూడో స్థానానికి పరిమితమైంది. హైదరాబాద్లో నాలుగో స్థానంలో నిలిచింది. ఇక కాంగ్రెస్-బీజేపీ విషయానికొద్దాం. ఇరు పార్టీలకు సమాన సీట్లు వచ్చినా, ఓట్ల శాతంలో కాంగ్రెస్ అధిక్యాన్ని ప్రదర్శించింది. తాజాగా ఎన్నికల్లో కాంగ్రెస్కు 40 శాతం ఓట్లు రాగా, బీజేపీ 35 శాతంతో సరిపెట్టుకుంది. ఇక కారు పార్టీ కేవలం 16 శాతానికి మాత్రమే పరిమితమైంది. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి మళ్లినట్టు ఫలితాలను బట్టి తెలుస్తోంది. పైకి త్రిముఖ పోటీలా కనిపించినా ప్రధాన పోటీ కాంగ్రెస్-బీజేపీల మధ్యే సాగినట్టు కనిపిస్తోంది. ఈ లెక్కన రాబోయే రోజుల్లో కారు పార్టీకి కష్టాలు తప్పవన్నది ఆ పార్టీలోని దిగువ స్థాయి నేతల మాట. ఈసారి తెలంగాణలో టీడీపీ యాక్టివ్ కానుంది. ఎన్నికల సమయంలో హైదరాబాద్లో పార్టీ నేతలతో అధినేత చంద్రబాబు మాట్లాడారు. ఈసారి తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ లెక్కన రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం ఖాయమన్నమాట.

# సమాజానికి సేవలు అందిస్తుండిస్తున్న రాందేవ్ హాస్పిటల్‌కు అవార్డు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమాజ సేవలో ఎప్పుడు ముందుండే రాందేవ్ హాస్పిటల్ పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాందేవ్ ఎక్సెలెన్సీ ఎన్విరాన్మెంట్ పర్ఫామెన్స్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులో రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగింది ఇప్పటికే అనేక రకమైన అవార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ హాస్పిటల్స్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగింది.
తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రైవేటు ఆసుపత్రులకు మాత్రమే అందులో హైదరాబాద్ లో గల రాందేవ్ ఆసుపత్రి కావడం విశేషం.
ఈ అవార్డును రాందేవ్ హాస్పిటల్ లో పనిచేసే ఆయాలు వార్డ్ బాయ్ లకు అంకితం చేయడం జరిగిందని హాస్టల్ యాజమాన్యం విక్రమ్ దేవరావు మీరా రావు ప్రశాంత్ రెడ్డి, జే. అపర్ణ లు తెలియజేశారు.
అంతకుముందు బెస్ట్ ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రిగా 2022, ఆగస్టు 15న గుర్తించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నాబా నర్సింగ్ ఎక్సలెన్స్, అవార్డును హాస్పిటల్ కు ప్రధానం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే కమలాకర్ మాట్లాడుతూ రాందేవ్ హాస్పిటల్లో సేవలను మరింత ముందుకు తీసుకెళ్లాలని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను కార్డియాలజీ గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స విభాగాలను ప్రారంభించాలని అన్నారు.
గ్రీన్ ఛాంపియన్ అవార్డు బయో మెడికల్ వర్క్ మేనేజ్మెంట్ గేట్ గ్రో లో ప్రధానం చేసినట్లుగా తెలంగాణలోని రెండు ఆసుపత్రిలో మాత్రమే ప్రధానం చేసినట్లుగా రాందేవ్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు.
తమ ఆసుపత్రికి అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

● పలు మార్గాల్లో ట్రాఫిక్ జామ్
● గచ్చిబౌలి, ఖైరతాబాద్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో వర్షం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పలుచోట్ల రోడ్లపై పొంగిపొర్లిన నీరు మాదాపూర్ – కేపీహెచ్బీ, జూబ్లీహిల్స్ – హైటెక్ సిటీ మార్గంలో భారీ ట్రాఫిక్ హైదరాబాద్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో మెయిన్ రోడ్లపై వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్ జామ్ అయింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు పొంగిపొర్లింది. గచ్చిబౌలి, ఖైరతాబాద్, మాదాపూర్, మియాపూర్, కొండాపూర్, లింగంపల్లి, కూకట్ పల్లి, ఎర్రగడ్డ, పంజాగుట్ట, లక్డీకాపూల్, లిబర్టీ, ఎల్బీ నగర్, నాంపల్లి, హయత్ నగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలుచోట్ల వర్షపు నీరు పొంగిపొర్లడం, ట్రాఫిక్ జామ్ కావడంతో జీహెచ్ఎంసీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మాదాపూర్ నుంచి కేపీహెచ్బీ వెళ్లే మార్గంలో, జూబ్లీహిల్స్ నుంచి హైటెక్ సిటీ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ జామ్ అయింది. మాదాపూర్ మైండ్ స్పేస్, ఐకియా, గచ్చిబౌలి బయోడైవర్సిటీ మార్గంలోనూ ట్రాఫిక్ జామ్ నెలకొంది.

# మెదక్‌లో బీజేపీని గెలిపించేందుకు హరీశ్ రావు సహకరించారు

● అసెంబ్లీ ఎన్నికల్లో కంటే లోక్ సభ ఎన్నికల్లో తమకు ఓట్ల శాతం ఎక్కువగా వచ్చిందన్న సీఎం ● కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు ● బీఆర్ఎస్ 7 సీట్లలో డిపాజిట్ కోల్పోయింది ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మెదక్ నుంచి బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు హరీశ్ రావు సహకారం అందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కంటే లోక్ సభ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని... అందుకే 8 మంది ఎంపీలను ఇచ్చి ఆశీర్వదించారని పేర్కొన్నారు. వంద రోజుల పాలన తర్వాత తమకు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు.



2019 లోక్ సభ ఎన్నికల్లో తాము గెలిచింది 3 సీట్లేనని... ఇప్పుడు 8 సీట్లు గెలుచుకున్నామన్నారు. బీఆర్ఎస్ ఏడు సీట్లలో డిపాజిట్ కూడా దక్కించుకోలేదని ఆ ఏడు సీట్లను బీజేపీకి అవయవదానం చేసిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీకి సహకరించిందన్నారు. తెలంగాణలో వంద రోజుల గ్యారెంటీలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ఆరు నెలల పాలన నచ్చితే ఓటు వేయాలని తాము ప్రజలకు పిలుపునిచ్చామని అందుకే 8 మంది అభ్యర్థులను గెలిపించారన్నారు.

## కక్ష సాధింపు చర్యల కారణంగానే జగన్ ఓటమి పాలయ్యారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏపీలో వైఎస్ జగన్ ఓటమిపై తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. కక్ష సాధింపు చర్యల కారణంగానే ఆయన ఓటమి పాలయ్యారని తెలిపారు. చంద్రబాబును జైలుకి పంపించిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైంది. కక్ష సాధింపు చర్యలతోనే జగన్ ఓటమి పాలయ్యారు అని మీడియాతో మాట్లాడుతూ కొండా సురేఖ అన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను మంత్రి అభినందించారు. అనంతరం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా



ఇండియా కూటమికి మంచి ఫలితాలు వచ్చాయని మంత్రి సురేఖ తెలిపారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటలకు అభినందనల వెల్లువ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానమునుండి పోటీచేసి భారీ ఆధిక్యత సాధించి గెలిచిన బిజెపి సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ను షామిర్పేట్ లోని తన నివాసంలో కలిసి ఓరుగంటి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో మరియు తెలంగాణ అభివృద్ధిలో ఎనలేని కృషిచేసిన ఈటల రాజేందర్ ను అన్ని వర్గాల మరియు అన్ని ప్రాంతాల ప్రజలు ఆదరించి అక్కునచేర్చుకున్నారని అన్నారు. ఈటల రాజేందర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండి పేద మరియు బడుగుబలహీన వర్గాల ప్రజలకు సహాయం చేసే వ్యక్తి అని ఇలాంటి నాయకులు లోకసభలో ఉండడంవలన ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి చెంది సుభిక్షంగా తయారవుతుందని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఈటల రాజేందర్ గెలుపు కోసం గత మూడు నెలలు విశేషకృషి చేసిన బిజెపి కేంద్ర రాష్ట్ర అధిష్ఠానంకు, మల్కాజిగిరి పార్లమెంట్ మరియు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మద్దత్తుదారులకు, అన్ని గేటెడ్ కమ్యూనిటీల ప్రజలకు, మరీ ముఖ్యంగా మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి (ఎమ్ ఎమ్ ఆర్ ఎస్ ఎస్) గ్రూపు సభ్యులకు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.




# తెలుగు రాష్ట్రాలలో వారసులొచ్చారు

## అధికార పార్టీల నుంచే కొత్త నేతలు

## భవిష్య రాజకీయ నిర్దేశకులు వీళ్లు

తెలుగు రాష్ట్రాల్లో పలువురు రాజకీయ నేతల వారసులు ఇటీవల జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. వారసుల లిస్టులో పలువురు మాజీ మంత్రుల కుమారులు, ఎమ్మెల్యే ఎంపీల కుమారులు, కుమార్తెలతో పాటు వియ్యంకులు, కుమార్తెలు లేదా కుమారులు కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నందమూరి బాలకృష్ణ పెద్దల్లుడు నారా లోకేష్ ఎమ్మెల్యేగా గెలుపొందగా చిన్నల్లుడు భరత్ విశాఖపట్నం నుండి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందారు. తెలంగాణలో సైతం కేంద్ర మాజీ మంత్రి గుడిసెల వెంకటస్వామి మనవడు గడ్డం వంశీ ఎంపీగా గెలుపొందగా, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నల్గొండ ఎంపీగా గెలుపొందారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం శ్రావ్యా వరంగల్ ఎంపీగా గెలిచారు. ఈ రకంగా తెలుగు రాష్ట్రాల్లో వారసుల రాజకీయాలపై సూర్య ప్రత్యేక కథనం.



### లోకేశ్

**తెదేపా అధినేత చంద్రబాబు కుప్పంలో, ఆయన తనయుడు లోకేశ్ మంగళగిరిలో గెలిచారు.**

### యనమల దివ్య



తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడి కుమార్తె యనమల దివ్య కాకినాడ జిల్లా తుని నుంచి గెలుపొందారు.

### వరుపుల సత్యప్రభ



దివంగత వరుపుల రాజా సతీమణి సత్యప్రభ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థిగా గెలుపొందారు. సత్యప్రభ భర్త వరుపుల రాజా 2019 ఎన్నికల్లో తెదేపా తరపున పోటీచేసి ఓడిపోయారు. ఈయన గత మార్చి నెలలో గుండెపోటుతో ప్రాణాలు విడిచారు.

### ఎం.శ్రీభరత్




బాలకృష్ణ మరో అల్లుడు ఎం.శ్రీభరత్ విశాఖ ఎంపీగా గెలిచారు.

### కిశోర్‌కుమార్ రెడ్డి



రాజంపేట లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్‌రెడ్డి పీలేరులో తెదేపా నుంచి గెలిచారు.

### కింజరాపు రామ్మోహన్‌నాయుడు



టెక్కలిలో కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీగా రామ్మోహన్‌నాయుడు విజయం సాధించారు. వాళ్లిద్దరూ బాబాయ్, అబ్బాయ్ అవుతారు.

### జేసీ అస్మిత్‌రెడ్డి



అనంతపురం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తనయుడు జేసీ అస్మిత్‌రెడ్డి తాడిపత్రి నుంచి గెలిచారు.

### పల్లె సింధూరరెడ్డి



శ్రీసత్యసాయి జిల్లాలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి కోడలు సింధూరరెడ్డి పుట్టపర్తి నుంచి గెలిచారు.

### సవిత



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నుంచి మాజీ మంత్రి రామచంద్రరెడ్డి వారసురాలు సవిత గెలిచారు.

### పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి



వైఎస్సార్ జిల్లా కమలాపురం నుంచి పోటీచేసిన కృష్ణచైతన్యరెడ్డి గెలిచారు. ఈయన తండ్రి పుత్తా నరసింహారెడ్డి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

### కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి



కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి డోన్ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈయన తండ్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి.

### భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ రెండోసారి గెలిచారు. ఈమె తల్లిదండ్రులిద్దరూ ప్రజాప్రతినిధులే.

వారసులను రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించడం సర్వసాధారణమే. కానీ, వారిని గెలిపించుకుని చట్టసభల్లోకి పంపడం అంత సులభం కాదు. అందులోనూ కూటమి ప్రభంజనం సృష్టించిన వేళ... తెదేపా నుంచి పోటీ చేసిన పలువురి కుటుంబసభ్యులు సునాయాసంగా విజయ తీరాలు చేరుకుంటే.. అదే సమయంలో వైకాపా నుంచి దిగ్గజాలు అనుకున్న నేతల వారసులు చతికిలపడ్డారు. తెలంగాణాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తమ వారసులను గెలిపించుకోవటంలో వాళ్ళ తండ్రులే కీలకపాత్ర పోషించారు. తండ్రులకు ఉన్న దశాబ్దాల రాజకీయ అనుభవం, నియోజకవర్గంలో ఉన్న పరిచయాలు, యువతకు ప్రతినిధులుగా అభ్యర్థులు పోటీచేస్తుండటం కలిసొచ్చి అభ్యర్థులు ముగ్గురూ అరంగేట్రంలోనే మంచి మెజారిటీతో గెలిచారు. అంటే పోటీచేసింది వారసులే అయినా గెలుపుకు కష్టపడింది, చక్రంతిప్పిందంతా తండ్రులే కావటం గమనార్హం.

### టీజీ భరత్



కర్నూలు తెదేపా అభ్యర్థి భరత్ గెలిచారు. ఈయన టీజీ వెంకటేశ్ కుమారుడు.

### బీవీ నాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు నుంచి నాగేశ్వరరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా గెలుపొందారు. ఈయన తండ్రి దివంగత నేత బీవీ మోహన్‌రెడ్డి.

### పూసపాటి అదితి విజయలక్ష్మి



విజయనగరంలో కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గపతిరాజు కుమార్తె పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తెదేపా తరపున గెలిచారు.

### ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం అర్బన్ తెదేపా అభ్యర్థిగా గెలిచినో ఆదిరెడ్డి వాసు . మాజీ ఎమ్మెల్యే భవాని భర్త.

### గంటి హరీష్ మాథుర్



అమలాపురం తెదేపా ఎమ్మెల్యేగా గెలిచిన గంటి హరీష్ మాథుర్ దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి కుమారుడు

### వర్ల రామయ్య కుమారరాజా



తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తనయుడు కుమారరాజా పామర్రులో గెలిచారు.

## డాక్టర్ కడియం కావ్య



అసలు విషయంలోకి వెళితే వరంగల్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. బీఆర్ఎస్‌లో టికెట్ వచ్చినా కాదనిచెప్పి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరి టికెట్ తెచ్చుకోగానే లోకల్ నేతల నుండి కొంచెం వ్యతిరేకత వచ్చింది. అయితే శ్రీహరి తనకున్న పరిచయాలను, చతురతను ఉపయోగించి సర్దుబాటుచేసుకున్నారు. దాంతో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూతురు కావ్యతో కలిసి శ్రీహరి విస్తృతంగా ప్రచారంచేశారు. కూతురు కాదు తానే అభ్యర్థి అన్నట్లుగా శ్రీహరి దాదాపు నెలరోజులు విస్తృతంగా ప్రచారంలో కష్టపడ్డారు. డాక్టర్‌గా పనిచేస్తున్న కావ్య ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించటం, ఎంపీగా పోటీ చేయటం ఇదే మొదటిసారి. బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన ఆరూరి రమేష్‌పై కావ్య 2.20 లక్షల మెజారిటీతో గెలిచారు.

## కుందూరు రఘువీర్ రెడ్డి



నల్గొండ లోక్ సభ సీటు నుండి కందూరు జానారెడ్డి కొడుకు కుందూరు రఘువీర్ రెడ్డి పోటీచేశారు. రాజకీయాల్లో తండ్రిని దగ్గర నుండి చాలాకాలంగా చూస్తున్నా, తండ్రి వ్యవహారాలను తెరవెనుకనుండి నడిపిస్తున్న రఘువీర్ ప్రత్యక్షంగా పోటీలోకి దిగింది మాత్రం మొదటిసారే. కొడుకుల కోసం జానారెడ్డి తన రాజకీయానికి దాదాపు ముగింపు పలికినట్లే. ఈమధ్యనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నకొడుకు జయవీర్ రెడ్డిని గెలిపించుకున్నట్లే తాజా పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని కూడా గెలిపించుకున్నారు. జిల్లాలో తనకున్న విస్తృత పరిచయాలు, రాజకీయ చతురతకు తోడు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉతమ్ కుమార్ రెడ్డి, ఎంఎల్ఏలు పద్మావతి, కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, తమ్ముడు జయవీర్ రెడ్డి అభ్యర్థి గెలుపును భుజన వేసుకుని పనిచేశారు. అన్నీ అంశాలు కలిసిరావటంతో ప్రత్యర్థులు బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై రఘువీర్ ఏకంగా 5.59 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

## గడ్డం వంశీకృష్ణ



పెద్దపల్లి (ఎస్సీ) నియోజకవర్గంలో గడ్డం వంశీకృష్ణ గెలిచారు. వంశీ ఫామిలీ బ్యాక్ గ్రౌండ్ చాలా ఘనంగా ఉంది. తాత గడ్డం వెంకటస్వామి అలియాస్ గుడిసెల వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటుకు నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఒకసారి కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. తండ్రి గడ్డం వివేక్ చెన్నూరు ఎంఎల్ఏ కాగా పెద్దనాన్న గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎంఎల్ఏ. ఈ కుటుంబానికి జిల్లాలో ప్రత్యేకించి నియోజకవర్గంలో ఉన్న విస్తృత పరిచయాల కారణంగా వంశీ సమీప ప్రత్యర్థులు కారుపార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, బీజేపీ తరపున పోటీచేసిన గోమాసె శ్రీనివాస్‌ను ఓడించారు. గడ్డం 1.32 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు.

### బండారు శ్రావణిశ్రీ



శింగనమల నుంచి తెదేపా నేత బండారు నారాయణస్వామి మనవరాలు బండారు శ్రావణిశ్రీ తెదేపా తరపున పోటీ చేసి గెలిచారు.

### బేబినాయన



బొబ్బిలిలో ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబినాయన) తెదేపా నుంచి గెలిచారు. ఈయన మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు సోదరుడు.

### గౌతు శిరీష



శ్రీకాకుళం జిల్లా పలాసలో తెదేపా తరపున సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు గౌతు శిరీష పోటీచేసి మంత్రి సీదిరి అప్పలరాజుపై గెలిచారు.

### నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేటలో మాజీ మంత్రి నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ తెదేపా అభ్యర్థిగా పోటీచేసి కిలివేటి సంజీవయ్యపై గెలిచారు.

### బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి నుంచి మాజీ మంత్రి, దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెదేపా తరపున గెలిచారు.

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181**



# అయ్యో జకోవిచ్.. కొంపముంచిన గాయం!

25వ గ్రాండ్ స్లామ్ టైటిల్పై గురి పెట్టిన దిగ్గజ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) ఫ్రెంచ్ ఓపెన్ నుంచి అనూహ్యంగా వైదొలిగాడు. గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్స్ ఆడకుండానే టోర్నీ నుంచి తప్పుకున్నాడు. ప్రిక్వార్టర్స్లో అర్జెంటీనా ఆటగాడు సెరున్డొలోపై జకో అతికష్టంగా గెలిచిన సంగతి తెలిసిందే. తొలి సెట్ గెలిచినా, తర్వాత రెండు సెట్లను చేజార్చుకున్నాడు. కానీ తర్వాత గొప్పగా పుంజుకుని క్వార్టర్స్కు అర్హత సాధించాడు. అయితే ఈ పోరులో జకోవిచ్ జారిపడటంతో మోకాలికి గాయమైంది. గాయం తీవ్రత దృష్ట్యా క్వార్టర్స్ ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. దీంతో కాస్పర్ రూడ్ (నార్వే) క్వార్టర్ ఫైనల్లో తలపడకుండానే నేరుగా సెమీస్కు అర్హత సాధించాడు.

సెమీస్లో స్వైటెక్

టైటిల్ ఫేవరేట్ ఇగా స్వైటెక్ (పోలెండ్) సునాయాసంగా సెమీఫైనల్స్కు దూసుకెళ్లింది. క్వార్టర్స్లో చెక్ రిపబ్లిక్ ప్లేయర్ వోంద్రుసోవాను 6-0, 6-2 తేడాతో ఓడించింది. తొలి సెట్లో ప్రత్యర్థి పై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఎలాంటి అవకాశం ఇవ్వకుండా సెట్ను గెలిచింది. రెండో సెట్లో వోంద్రుసోవా ప్రతిఘటించినా ప్రయోజనం లేకపోయింది.

మరోవైపు అమెరికా స్టార్ కోకో గాఫ్ కూడా సెమీఫైనల్స్కు వచ్చింది. గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో గాఫ్కు ఇది వరుసగా మూడో సెమీస్. యూఎస్ ఓపెన్లో టైటిల్ సాధించిన ఆమె, ఆస్ట్రేలియా ఓపెన్లో సెమీస్ వరకు పోరాడింది. కాగా, క్వార్టర్స్లో ఆన్స్ జబర్ (ట్యునీషియా)పై 4-6, 6-2, 6-3తో విజయం సాధించింది. సెమీఫైనల్లో ఇగా స్వైటెక్తో కోకో గాఫ్ తలపడనుంది. కాగా, ఫ్రెంచ్ ఓపెన్లో సెమీస్ చేరడం గాఫ్కు ఇదే తొలిసారి. మెన్స్ సింగిల్స్లో ఇటలీ ప్లేయర్ జానెక్ సినర్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు. క్వార్టర్ఫైనల్లో దిమిత్రోవ్ (బల్గేరియా)పై సినర్ 6-2, 6-4, 7-6 (7-3)తో గెలిచాడు. వరుసగా మూడు సెట్లతో ప్రత్యర్థిని మట్టికరిపించి సినర్ సెమీస్కు దూసుకెళ్లాడు.



## టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా శుభారంభం

# ఐర్లాండ్‌పై ఘన విజయం

- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా
- 16 ఓవర్లలో 96 పరుగులకు ఐర్లాండ్ ఆలౌట్
- 12.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా




రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా విజయంతో టీ20 వరల్డ్ కప్ ప్రస్థానం ప్రారంభించింది. న్యూయార్క్ లోని నసావు కౌంటీ స్టేడియంలో ఐర్లాండ్ జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్ లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

ఈ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌట్ అయింది. 97 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 12.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. రిషబ్ పంత్ 36 పరుగులతో జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు.

రోహిత్ శర్మ 4 ఫోర్లు, 3 సిక్సులు... పంత్ 3 ఫోర్లు, 2 సిక్సులు బాదారు. విరాట్ కోహ్లి 1, సూర్యకుమార్ యాదవ్ 2 పరుగులు చేసి అవుటయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అదైర్ 1, బెంజమిన్ వైట్ 1 వికెట్ తీశారు. టీమిండియా తన తదుపరి మ్యాచ్ ను జూన్ 9న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆడనుంది. టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా ఇవాళ తన తొలి మ్యాచ్ ను ఐర్లాండ్ తో ఆడుతోంది. న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఈ మ్యాచ్ కు వేదిక. టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ పిచ్ బౌలింగ్ కు అనుకూలించింది అనడం కంటే... బ్యాట్స్ మన్ల పాలిట ప్రమాదకరంగా మారింది అనడం సబబుగా ఉంటుంది. ఉవ్వెత్తున బౌన్స్ అవుతున్న బంతులతో ఐర్లాండ్ బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. అదే సమయంలో స్వింగ్ కూడా ఉండడం, కొన్ని బంతులు మరీ తక్కువ ఎత్తులో రావడం బ్యాట్స్ మన్లను అయోమయానికి గురిచేసింది. ఓవరాల్ గా అతికష్టమ్మీద ఐర్లాండ్ ఆ మాత్రం పరుగులు చేయగలిగింది.

ఐర్లాండ్ ఇన్నింగ్స్ లో గారెత్ డెలానీ అత్యధికంగా 26 పరుగులు చేశాడు. జాషువా లిటిల్ 14, కర్టిస్ కాంఫర్ 12, లోర్కాన్ టకర్ 10 పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా 3, అర్షదీప్ సింగ్ 2, బుమ్రా 2, సిరాజ్ 1, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు. ఎప్పుడెలా స్పందిస్తుందో తెలియని ఈ పిచ్ పై టీమిండియా బ్యాటర్లు ఎలా ఆడతారన్నది ఆసక్తికరంగా మారింది.

# సత్తాచాటిన లక్ష్యసేన్



ఇండోనేషియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో తొలి రోజు భారత్ షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టారు. మంగళవారం తలపడిన మిగిలిన షట్లర్లు సత్తాచాటి ప్రిక్వార్టర్ ఫైనల్స్కు అర్హత సాధించారు.

సింగపూర్ ఓపెన్లో సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్కు చేరిన గాయత్రి గోపిచంద్- ట్రీసా జాలీ జోడీ ఇండోనేషియా ఓపెన్లో శుభారంభం చేసింది. మహిళల డబుల్స్లో చైనీస్ తైపీ జంట చెన్ పీ- సున్ యు 21-15, 21-11 తేడాతో గెలిచింది. ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా వరుస గేమ్లో విజయ ఢంకా మోగించింది.

ఇక పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో స్టార్ షట్లర్ లక్ష్యసేన్ విజయం సాధించాడు. జపాన్ షట్లర్ కెంటా సునెయామపై 21-12, 21-17తో గెలిచాడు. తొలి గేమ్లో సునాయాసంగా గెలిచిన లక్ష్యసేన్ రెండో గేమ్లో చెమటోడ్చాడు. అయితే ప్రత్యర్థి ప్రతిఘటించినా ఆటను రెండో గేమ్తోనే ముగించాడు.

హెచ్ఎస్ ప్రణయ్పై ప్రియాన్షు రజావత్ 21-17, 21-12 తేడాతో గెలిచాడు. భారత నంబర్ వన్ ప్రణయ్కు ఇది అనూహ్య ఓటమి. మరో భారత షట్లర్ కిరణ్ జార్జి కూడా తొలి రౌండ్లోనే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. చైనా ప్లేయర్ హాంగ్ యాంగ్ వెంగ్ చేతిలో 21-11, 10-21, 20-22 తేడాతో ఓటమిపాలయ్యాడు. తొలి గేమ్లో ఘనంగా గెలిచిన కిరణ్ రెండో గేమ్ తడబడ్డాడు.

నిర్ణయాత్మక చివరి గేమ్ హోరాహోరీగా సాగినా కిరణ్ విజయాన్ని సాధించలేకపోయాడు ఇక మిక్స్ డబుల్స్లో సుమీత్రెడ్డి- సిక్కిరెడ్డి జంట గెలిచింది. తొలి రౌండ్లో అమెరికా జోడీ విన్సన్- జెనీపై 18-21, 21-16, 21-17తో గెలిచిగి ప్రిక్వార్టర్స్కు చేరింది.

## ద్రవిడ్ నోట.. శభాష్ రా..

# రాహుల్! నవ్వులే నవ్వుల్!



టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా తొలి పోరుకు సిద్ధమైంది. మరికాసేపట్లో న్యూయార్క్ వేదికగా ప్రారంభం కానున్న గ్రూప్-ఏ లీగ్ మ్యాచ్లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియా సమావేశంలో పాల్గొన్న రాహుల్ ద్రవిడ్.. తన మాటలతో నవ్వులు పూయించాడు.

ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారగా.. ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. పసికూన ఐర్లాండ్ను ఉద్దేశించి హిందీలో మాట్లాడిన ద్రవిడ్.. టీ20 ఫార్మాట్లో ఏ జట్టును కూడా తక్కువ అంచనా వేయవద్దని చెప్పాడు. ఈ విషయం చెప్పే క్రమంలో ద్రవిడ్ కఠినమైన నజరండాజ్ అనే పదాన్నిస్పష్టంగా పలికాడు.

ఆ వెంటనే 'వాహ్ నాట్ బ్యాడ్.. వెల్డన్ రాహుల్'అని బిగ్గరగా నవ్వాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్కు ఇదే చివరి టోర్నీ. ఈ విషయంపై స్పందించిన రాహుల్ ద్రవిడ్.. కుటుంబానికి సమయం కేటాయించేందుకే తాను మళ్లీ టీమిండియా హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకోలేదని స్పష్టం చేశాడు.

'టీమిండియా హెడ్ కోచ్గా ఇదే నా చివరి టోర్నీ. టీమిండియా టైట్ షెడ్యూల్, నా వ్యక్తిగత జీవితం నేపథ్యంలోనే నేను మళ్లీ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకోలేదు. ఇదే చివరి టోర్నీ. ఇది కూడా గత టోర్నీల్లానే. కోచింగ్ అంటే నాకు చాలా ఇష్టం. టీమిండియా కోచ్గా నేను ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాను. జాతీయ జట్టుకు కోచ్గా ఉండటం అనేది నిజంగా ప్రత్యేకమైనదే. ప్రతిభావంతులైన ఆటగాళ్లతో కలిసి పని చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది'అని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.

టీమిండియా హెడ్ కోచ్ పదవి నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకోవడంపై కెప్టెన్ రోహిత్ శర్మ స్పందిస్తూ భావోద్వేగానికి గురయ్యాడు. హెడ్కోచ్గా కొనసాగాలని ద్రవిడ్ను తాను కోరానని.. కాను అందుకు అయన అంగీకరించలేదని గద్గద స్వరంతో చెప్పుకొచ్చాడు. 'టీమిండియా హెడ్ కోచ్గా కొనసాగాలని రాహుల్ ద్రవిడ్ను కోరాను. అయితే అందుకు ఆయన సిద్దంగా లేరు'అని రోహిత్ శర్మ తెలిపాడు.రాహుల్ ద్రవిడ్ కోచింగ్ను ఆస్వాదించానని రోహిత్ చెప్పాడు. 'ఆయన మా అందరికీ ఒక రోల్ మోడల్ లాంటి వారు. ఆయన తన కెరీర్లో ఏం సాధించారో మనందరికి తెలుసు. కెరీర్లో చాలా అంకితభావం చూపించారు. ఆయన సారథ్యంలో కూడా నేను ఆడాను'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# పాక్ జట్టుతో అభిమానుల డిన్నర్‌కు రూ. 2 వేల చొప్పున వసూలు!



పాకిస్తాన్ క్రికెట్ జట్టు తరచూ వివాదాల్లో చిక్కుకుంటోంది. టీ20 వరల్డ్ కప్ ప్రాక్టీస్ సెషన్ లో భాగంగా కెప్టెన్ బాబర్ ఆజమ్ తన సహచరుడు, భారీ పర్సనాలిటీగల వికెట్ కీపర్ ఆజంఖాన్ ను ఉద్దేశించి గెయిండా (ఊబకాయులను ఉద్దేశించి ఒక మాండలికంలో పిలిచే పదం) అంటూ పిలిచి బాడీ షేమింగ్ కు పాల్పడటం ఇప్పటికే విమర్శలకు దారితీసింది.

తాజాగా అమెరికాలోని అభిమానులను కలిసేందుకు పాక్ జట్టు ఒక ప్రైవేట్ డిన్నర్ ఏర్పాటు చేసింది. అయితే ఇందులో పాల్గొనే అభిమానుల నుంచి రూ. 2,085 (25 డాలర్లు) ను ఎంట్రీ ఫీజుగా వసూలు చేయడం దుమారం రేపుతోంది. మీట్ అండ్ గ్రీట్ పేరుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వహించిన ఈ కార్యక్రమంపై స్వదేశంలోని పాక్ అభిమానులతోపాటు ఆ జట్టు మాజీ ఆటగాళ్లు మండిపడుతున్నారు.

పాకిస్తాన్ మాజీ వికెట్ కీపర్ రషీద్ లతీఫ్ సోషల్ మీడియా ద్వారా తన నిరసన తెలియజేశాడు. లెట్ అజ్ సేవ్ ద స్టార్ అండ్ బీ ద స్టార్స్ అంటూ క్యాప్షన్ ను తన వీడియోకు జత చేశాడు. వరల్డ్ కప్ ముందు అనధికారిక ప్రైవేట్ డిన్నరా? అంటూ కామెంట్ చేశాడు.

అలాగే ఈ అంశంపై ఓ టీవీ చానల్ ఆన్ లైన్ చర్చా వేదికలోనూ తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశాడు. ఈ టోర్నీలో అధికారిక డిన్నర్ కార్యక్రమాలు ఉన్నాయి. కానీ ఇదొక ప్రైవేట్ డిన్నర్. ఎవరన్నా ఇలా చేస్తారా? ఇది దారుణం. అంటే అభిమానులు వారు మెచ్చిన ఆటగాళ్లను కలిసేందుకు 25 డాలర్ల చొప్పున చెల్లించారు. ఇంకా నయం.. ఈ కార్యక్రమంలో ఏమైనా గందరగోళం జరిగి ఉంటే జనమంతా ఆ డబ్బును పాక్ ఆటగాళ్లే తీసుకున్నారని అనేవాళ్లు అంటూ అసహనం వ్యక్తం చేశాడు.

ఈ కార్యక్రమ వ్యాఖ్యాత నౌమన్ నియాజ్ ఈ అభిప్రాయంతో ఏకీభవించాడు. పాక్ జట్టులో బాధాకర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని వ్యాఖ్యానించాడు.

అయితే ఓ అభిమాని మాత్రం భిన్నంగా స్పందించాడు. ఆటగాళ్లతో అభిమానుల డిన్నర్ కు ఎంట్రీ ఫీజును మరింత ఎక్కువగా ఖరారు చేసి ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# కష్టాలకు కృంగిపోను.. విజయాలకు పొంగిపోను

## హార్దిక్ పాండ్యా భావోద్వేగం!




టీమిండియా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. అటు వ్యక్తిగత జీవితంలోనూ.. ఇటు కెరీర్లోనూ హార్దిక్ పాండ్యా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాకు కష్టాలు మొదలయ్యాయి.ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ రోహిత్ శర్మ అభిమానులు.. హార్దిక్ పాండ్యాపై తమ కోపాన్ని ప్రదర్శించారు. ప్రతీ మ్యాచ్ సందర్భంగా ఏగతాళి చేస్తూ తీవ్రంగా వేధించారు. సహచర ఆటగాళ్లు కూడా హార్దిక్కు సహకరించకపోవడంతో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. ఐదు సార్లు ఛాంపియన్ అయిన ఆ జట్టు పాయింట్స్ టేబుల్లో అట్టడుగు స్థానంలో నిలిచింది.

సతీమణితో విడాకులు..

ఆ కొద్ది రోజులకే తన జీవిత భాగస్వామి నటాషా స్టాన్కోవిచ్తో హార్దిక్ పాండ్యాకు విభేదాలు వచ్చాయని, ఈ ఇద్దరూ విడాకులు తీసుకుంటున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది.

ఇన్స్టాగ్రామ్లో నటాషా.. పాండ్యా అనే ఇంటి పేరును తొలగించడం, ఆమె బర్త్డేకు హార్దిక్ విషెస్ చెప్పకపోవడం ఈ వార్తలకు బలం చేకూర్చింది. అయితే ఈ జోడీ ఇప్పటి వరకు తమ విడాకులపై అధికారిక ప్రకటన చేయలేదు. ఈ వార్తలను ఖండించలేదు.

కష్టాలకు భయపడదు..

టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో హార్దిక్ పాండ్యా తన కష్టాలపై పెదవి విప్పాడు. జీవితంలో ఎదురయ్యే కష్టాలకు కృఎంగిపోనని, విజయాలకు పొంగిపోనని తెలిపాడు. 16 ఏళ్ల వయసులోనే తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, ఇంత కంటే ఎక్కువ కష్టాలను అనుభవించానని స్పష్టం చేశాడు. 16 ఏళ్ల హార్దిక్ పాండ్యా ఎలా కష్టపడి ఈ స్థాయికి చేరాడో... ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలను కూడా ఆ 16 ఏళ్ల హార్దిక్ పాండ్యానే అధిగమిస్తాడని చెప్పాడు. 'హార్దిక్ పాండ్యా కష్టాలకు భయపడడు. సమస్యలను చూసి పారిపోడు. నేను నా కష్టాన్నే నమ్ముకున్నాను. కష్టం ఎప్పుడూ వృథా కాదు.

నాకు కష్టాలు కొత్త కాదు..

కొన్నిసార్లు జీవితం మనల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తోంది. ఈ కష్టాలకు భయపడి నా ఆటను వదిలిపెట్టలేను. నేను ఆటను వదిలేస్తే కోరుకున్నది అందుకోలేను. కష్టాలు ఎదురైనప్పుడు మరింత కష్టపడాలి. జీవితం అన్నప్పుడు మంచి, చెడు రెండూ ఉంటాయి.

నా చిన్నప్పటి నుంచి ఇలాంటి సమస్యలను ఎన్నో ఎదుర్కొన్నాను. నేను ఎప్పుడూ నా విజయాలను తలకు ఎక్కించుకోను. కష్టాలకు భయపడను. ఫలితం ఎలా ఉన్నా నా పని నేను చేసుకుంటూ పోతాను. నా సామర్థ్యాలను పెంచుకునేందుకు మరింత కష్టపడుతాను.

16 ఏళ్ల పాండ్యా గట్టెక్కిస్తాడు..

ప్రస్తుతం నా వయసు 30 ఏళ్లు. నేను 16 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే ప్రస్తుతం మెరుగైన స్థితిలో ఉన్నాను. నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉండటానికి ప్రధాన కారణం 16 ఏళ్ల వయసులో నేను పడ్డ కష్టం. నా ప్రస్తుత సమస్యల నుంచి కూడా ఆ 16 ఏళ్ల పాండ్యానే గట్టెక్కిస్తాడు.


ఆ 16 ఏళ్ల పాండ్యానే నా గురువు. అతనే నాకు స్ఫూర్తి. అప్పుడు నాకు ఎలాంటి సౌకర్యాలు లేవు. ప్రస్తుతం నేను అనుభవిస్తున్న ప్రతీది నా కష్టార్జితమే'అని హార్దిక్ పాండ్యా భావోద్వేగానికి గురయ్యాడు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి!



టీ20 ప్రపంచకప్ 2024 ప్రారంభానికి ముందే టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి చరిత్ర సృష్టించాడు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్(ట్విటర్) వేదికగా అత్యధిక ఫోలోవర్లు కలిగిన రెండో స్పోర్ట్స్ అథ్లెట్గా నిలిచాడు. ఈ క్రమంలో ఫుట్బాల్ స్టార్ నేయ్మార్ జూనియర్ను విరాట్ కోహ్లి అధిగమించాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లికి ఎక్స్ వేదికగా 63.5 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నేయ్మర్ జూనియర్ను 63.4 మిలియన్ల యూజర్లు ఫాలో అవుతున్నారు. ఇద్దరి ఫాలోవర్ల విషయంలో హోరా హోరీ పోరు కొనసాగుతోంది. ఇన్స్టాగ్రామ్లో విరాట్ కోహ్లి 269 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నేయ్మర్ను 221 మిలియన్ల యూజర్సే అనుసరిస్తున్నారు.సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన స్పోర్ట్స్ అథ్లెట్గా క్రిస్టియానో రోనాల్డో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇన్స్టాగ్రామ్లో రోనాల్డోను 630 మిలియన్ల యూజర్లు, ఎక్స్వేదికగా 111 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. ఐపీఎల్ 2024 సీజన్ అనంతరం కుటుంబంతో గడిపిన విరాట్ కోహ్లి.. టీ20 ప్రపంచకప్ 2024తో మళ్లీ బ్యాట్ పట్టనున్నాడు.ఐర్లాండ్తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. టీ20 ప్రపంచకప్కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికాకు ఆలస్యంగా వచ్చిన కోహ్లి.. బంగ్లాదేశ్తో వామప్ మ్యాచ్ ఆడలేదు.

# ప్రతీకారంతో భారత్ రగిలిపోతుంది..మేం వెయిటింగ్!-: ట్రావిస్ హెడ్



టీ20 ప్రపంచకప్-2024 ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా తలపడితే ఆసక్తికరంగా ఉంటుందని విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ అన్నాడు. తమతో తుదిపోరు జరగాలని భారత అభిమానులు సైతం కోరుకుంటారని ఈ ఆసీస్ ఎడమచేతి వాటం బ్యాటర్ తెలిపాడు. గతేడాది జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ ఓటమికీ ప్రతీకారం తీర్చుకోవాలని టీమిండియా భావిస్తుంటుందని హెడ్ పేర్కొన్నాడు.

2023లో ఆస్ట్రేలియాతో జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. టోర్నీ ఆద్యంతం సత్తాచాటిన రోహిత్ సేన తుదిమెట్టుపై బోల్తా పడి ట్రోఫీలను చేజార్చుకుంది. ఈ రెండు తుదిపోరుల్లోనూ ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. సెంచరీలతో కదంతొక్కి టీమిండియా ఓటమికి కారణమయ్యాడు.

గత పొరపాట్లను సరిదిద్దుకొని భారత్ మరో మహా సమరానికి సిద్ధమైంది. టీ20 వరల్డ్ కప్ వేట కోసం బయలుదేరింది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ ఇవాళ ఐర్లాండ్తో తలపడనుంది. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా ఉంది. సూపర్-8 దశకు ఇరు జట్లు అర్హత సాధించడం సులువే. కానీ ఫైనల్స్కు చేరుకోవాలంటే టఫ్ ఫైట్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే భారత్-ఆసీస్ మధ్య టైటిల్ పోరు జరిగితే ప్రేక్షకులు థ్రిల్లింగ్ ఫీల్ అవుతారని హెడ్ అన్నాడు.

"టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా తలపడితే ఎంతో బాగుంటుంది. గత రెండు ఐసీసీ ఫైనల్స్ను దృష్టిలో పెట్టుకొని, అదే జట్లు మరోసారి టైటిల్ పోరులో పోటీపడాలని ఇండియాలో ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. మాపై ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ తప్పక ఎదురుచూస్తుంటుంది. ఫైనల్స్కు ఇరు జట్లు వస్తే మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. తుదిపోరులో మేం రావాలని, అలాగే భారత్ కూడా రావాలని కోరుకుందాం. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూద్దాం"

"ప్రస్తుతం భారత్ మంచి స్థితిలో ఉంది. టాప్-4లో టీమిండియా ఉండే ఛాన్సు అధికంగా ఉన్నాయి. అయితే ఎటాకింగ్ గేమ్ ఆడటం ఆ జట్టుకు ఎంతో కీలకం. రోహిశర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రాతో జట్టు బలంగా ఉంది. ఐపీఎల్లో బుమ్రా అద్భుతంగా రాణించాడు" అని ట్రావిస్ హెడ్ అన్నాడు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
గురువారం
6 జూన్ 2024
10
సూర్య సినిమా

# జూన్ 10న కల్కి 2898 ఎడి ట్రైలర్




దివెయిట్ ఈజ్ ఫైనల్లీ ఓవర్! అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె దిశా పటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ 10 జూన్ 2024న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో బి బుజ్జి భైరవ ప్రిల్యూడ్ విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులుఈ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావ గంజా ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ లాంచ్‌ను అనౌన్స్ చేస్తూ, సినిమా అఫీషియల్ హ్యాండిల్ ఈ న్యూస్ ని షేర్ చేసింది.

**ఏ న్యూ వరల్డ్ అవైట్స్ ...**

ట్రైలర్ రిలీజ్ డేట్ ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్ లో మనం భైరవను చూడవచ్చు. ప్రభాస్ పర్వత శిఖరంపై నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్ పై రాసిన క్యాప్షన్ మరింత క్యురియాసిటీని పెంచింది. విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపొందిన 'కల్కి 2898 ఎడి' లో ఇం డియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ మూవీ అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఇండియన్, ఇంటర్ నేషనల్ మార్కెట్లలో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది.

## ఎమోషనల్ యాక్షన్ మూవీ నేను ఇప్పటిదాకా చేయలేదు "సత్యభామ"



రెండు దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్...ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్ ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో "సత్యభామ"గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషించారు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్. "సత్యభామ" మూవీ నా పర్సనల్ లైఫ్ తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా ..నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తుంటా. బయటకు వచ్చి ర్యాలీలు చేయ కున్నా..ఆ ఘటన గురించి ఆలోచనలు వస్తూనే ఉంటాయి. డిస్ట్రబ్ చేస్తుంటాయి. అందరిలాగే సొసైటీలో జరిగేవాటి గురించి నాకూ కొన్ని వ్యక్తిగతమైన అభిప్రాయాలు ఉంటాయి. నేను ఇప్పటివరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశాను గానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. ఇందులో యాక్షన్ పార్ట్ కూడా చేశాను. ఈ చిత్రంలో నటిస్తుంటే ఇప్పటిదాకా ఫీల్ కాని కొన్ని ఎమోషన్స్ అనుభూతిచెందాను. అవన్నీ మీకూ రియలిస్టిక్‌గా అనిపిస్తాయి. నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్, సత్యభామ పవర్ ఫుల్ నేమ్. నాకు రెండూ ఇష్టమే. ఈ కథ చెప్పినప్పుడు ఇన్ స్టంట్ గా ఓకే చెప్పాను. అంతలా నచ్చిందీ స్టోరి. శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్ ప్లే ఇస్తూ ప్రెజెంటర్ గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. డిఫరెంట్ జాబ్స్ ఎక్స్ ప్లోర్ చేయాలి. శశి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించా. ఆయన ఈ ప్రాజెక్ట్ ను అన్ని విధాలా బాగా వచ్చేలా చూసుకున్నారు. దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా..ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొం దించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ కొత్త వాళ్లైనా తమ ఫస్ట్ మూవీని ఓ బేబిని చూసుకున్నట్లు చూసుకున్నారు. ప్రతి రోజూ సెట్ లో ఉంటూ అన్ని విషయాల్లో ఇన్వాల్వ్ అయ్యేవారు. తొలి సినిమాను ఎంతో జాగ్రత్తగా ప్రొడ్యూస్ చేశారు. ఈ టీమ్‌తో నాకు మంచి వర్కింగ్ ఎక్స్‌పిరియన్స్ దక్కింది. అందుకే అవురమ్ ఆర్ట్స్ నా సొంత బ్యానర్ అని చెప్పా. సినిమాలో పోలీస్ గెటప్ లో కనిపించా. అయితే అది సీరియస్ నెస్ ఉన్న రోల్ కాదు. సత్యభామలో మాత్రం ఎమోషన్, యాక్షన్ ఉన్న పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తా. పోలీస్ రోల్స్ గతంలో ఎంతోమంది హీరోయిన్స్ చేసి ఉంటారు. కానీ ఇది నాకు కొత్త. నా తరహాలో పర్ ఫార్మ్ చేశాను. మీకు నచ్చుతుందనే ఆశిస్తున్నా.

## లస్ట్ కోసం కాదు.. లవ్ కోసం : దర్శకుడు అవనీంద్ర




సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ 2.%గా%గా కనిపించబోతున్న చిత్రం 'లవ్,మౌళి'. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్. రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా... నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను దర్శకుడు అవనీంద్ర మీడియాతో పంచుకున్నారు. ఇటీవల వైజాగ్‌లో 'లవ్,మౌళి' ప్రత్యేక షో వేయడం జరిగింది. ఈ షోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా వాళ్లకు షో వేస్తే.. అందరూ బాగుందనే అంటారు. బాలేదని ఎవరూ చెప్పలేదు. అందుకే కొంత మంది చెప్పేదే నేను నమ్ముతాను. కీరవాణిగారి బ్రదర్ కాంచీగారు ఏమున్నా ఉన్నది ఉన్నట్లుగా చెబుతారు. అలాంటి వారి ఓపెనియన్‌ని నేను బాగా నమ్ము తాను. వైజాగ్‌లో ప్రివ్యూ వేయడానికి కూడా ముందు ఆలోచించాం. టాక్ బయటికి వెళ్లిపోతుందేమో అని అనుకుని కూడా.. టెస్ట్ చేద్దామని అనుకున్నాం. అలా అనుకుని బుకింగ్ ఓపెన్ చేయడానికి.. వెంటనే అయిపోయాయి. అప్పుడర్థమైంది జనాలు కూడా సినిమా చూడడానికి ఆసక్తిగా ఉన్నారని. సినిమా చూసిన వారంతా ఎంజాయ్ చేశారు. నేను ఊహించని చోట కూడా వారు ఎంగేజ్ అయి ఎంజాయ్ చేయడం చూసి చాలా హ్యాపీగా అనిపించింది. హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. కొంతమంది లొకేషన్స్, కొంతమంది హీరోయిన్ క్యారెక్టరైజేషన్.. ఇలా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ముఖ్యంగా అమ్మాయిలు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయ్యారు. ఈ కథ అనుకున్నప్పుడు నేను 'ఆర్‌ఆర్‌ఆర్' రైటింగ్‌లో ఉన్నాను. నేను ఆ సినిమాకు అసోసియేట్ రైటర్‌ని. అప్పుడే మా టీమ్ అంతా నువ్వు డైరెక్ట్ చేసే సమయం ఆసన్నమైందంటూ ప్రోత్సహించారు. అయితే నేను కమర్షియల్ కథలు ఎన్నో అప్పటికే రాసేశాను. ఏ కథ రాస్తే బాగుంటుందా? అని ఆలోచిస్తూ కొత్తగా ఏదైనా ప్రేక్షకులకు రిఫ్రెష్ అనిపించేలా ఉండాలని అనుకు న్నాను. ఒకవైపు ఆర్‌ఆర్‌ఆర్ రాస్తున్నప్పుడే పేరలల్‌గా ఈ పాయింట్ అనుకున్నాను. ఆర్‌ఆర్‌ఆర్‌తో అప్పటికే ఓకే చేసిన కథలన్నీ పూర్తి చేసి ఈ కథపై కూర్చున్నా.

## బ్యాడ్ బాయ్స్‌కి దర్శకత్వం వహించడం అనేది ఆదిల్, బిలాల్‌ల కల



అత్యంత జనాదరణ పొందిన యాక్షన్-కామెడీ ఫ్రాంచైజీలలో ఒకటైన బ్యాడ్ బాయ్స్, ప్రపంచవ్యాప్తంగా అభిమానులకు నాల్గవ విడత, బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై, థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉన్నందున జరుపుకోవడానికి పెద్ద కారణాన్ని అందించింది. నాలుగు రెట్లు యాక్షన్ మరియు నాలుగు రెట్లు వినోదాన్ని వాగ్దానం చేస్తూ, ఈ చిత్రం జూన్ 6వ తేదీన భారతదేశంలో ముందుగా విడుదల కావడంతో భారతీయ అభిమానులు ఆనందించ వచ్చు. బ్యాడ్ బాయ్స్ ఫర్ లైఫ్‌కి దర్శకత్వం వహించి, విమర్శకులు మరియు ప్రేక్షకుల నుండి ఫ్రాంచైజ్ యొక్క ఉత్తమ సమీక్షలను పొందడం ద్వారా ఆదిల్ బిలాల్ తిరిగి చలన చిత్ర నాయకత్వానికి తిరిగి వచ్చారు. "మేము 19 సంవత్సరాల వయ స్సులో బ్రస్సెల్స్‌లో ఫిల్మ్ స్కూల్‌లో చదువుతు న్నప్పుడు, మేము ఒక రోజు హాలీవుడ్‌లో భాగం కావాలని కలలు కన్నాము మరియు హాలీ వుడ్‌కు వెళ్ళే అవకాశం లభిస్తే, మేము ఎ ఎ ౖ ౖ డ ౖ ా చమత్కరిస్తాము. ఒక బ్యాడ్ బాయ్స్ మూవీ-ఎ బ్యాడ్ బాయ్స్ 3" అని బిలాల్ నవ్వాడు. "కానీ స్పష్టంగా, మేము జెర్రీ మరియు విల్‌లను అడిగే వరకు ఇది జరుగుతుందని మేము ఎప్పుడూ నమ్మలేదు. మరియు మేము ఇంకా మనల్ని మనం పించ్ చేస్తున్నాము. మేము అభిమానులం, కాబట్టి ఇది ఇప్పటికీ చాలా అధివాస్తవిక అనుభూతి."

## హై ఎమోషన్స్ వున్న మ్యాసీవ్ ఎంటర్‌టైనర్ 'హరోం హర'



హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**ఇప్పటివరకూ చాలా లవ్ స్టోరీస్ చేశారు కదా.. హరోం హర లాంటి యాక్షన్ సినిమా చేయడం ఎలా అనిపించింది ?**

ఇన్ని రోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి కైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100 లో కూడా రా రస్టిక్ కలర్ వుంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివెన్ వున్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. హరోం హరలో యాక్షన్‌తో పాటు కోర్ ఎమోషన్స్ వుంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చాలా పెక్యులర్ జోనర్ ఇది . సౌండ్ పంచ్ ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ వుంటాయి.

**ఈ కథ మీ దగ్గరికి రావడానికి కారణం ?**

డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక సేహరి టైం నుంచి పరిచయం. నా మీద కోర్ లెవెల్ ట్రస్ట్ పెట్టారు. మా మధ్య మంచి వేవ్ లెంత్ కుదిరింది.

**ఈ సినిమాకి మీరు చేసిన రీసెర్చ్, ఎక్స్పరిమెంట్ ఏమిటి ?**

1989లో జరిగే కథ ఇది. ఇప్పుడున్న యూత్ కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్ కార్పరేట్ చేస్తూ మ్యాసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డెఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజస్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్ ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్ బాబు గారు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగా వున్నారు. ఇందులో విజువల్ చాలా గ్రాండ్‌గా వుంటుంది. విజువల్ కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేయడం జరిగింది. సౌండ్ డిజైన్ అద్భుతంగా వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి ?**

కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టయిలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్ళడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇందులో హెవీ యాక్షన్ సీక్వెన్స్ లతో పాటు ఎమోషన్స్ కూడా వున్నాయి. అది కూడా అగ్రెసివ్‌గా వుంటుంది. ఈ రెండిటి మధ్య ట్రాన్సి షన్ చూపించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.

## 'నమో' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భీమనేని శ్రీనివాసరావు



విశ్వంత్ దుద్దంపూడి, అనురూప్ కటారి హీరోలు విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్, ఆర్ట్స్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఏ.ప్రశాంత్ నిర్మించిన చిత్రం 'నమో'. ఈ చిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకులుగా పరిచయం కాబోతున్నారు. ఈ మూవీ జూన్ 7న విడుదలకు సిద్దంగా ఉంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు భీమనేని శ్రీనివాసరావు, బెక్కం వేణుగోపాల్ వంటి వారు ముఖ్య అతిథు లుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'ఆదిత్య నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఈ చిత్రంతో ఆదిత్య దర్శకుడిగా పరిచయం అవుతుండటం ఆనం దంగా ఉంది. అతను ఎంతో కష్టపడతాడు. మంచి టాలెంట్ ఉంది. ఆదిత్య ఈ సినిమాతో తనని తాను నిరూపించుకుంటా దనిపిస్తోంది. సినిమాలోని పాత్రలు కష్టాలు పడుతుంటే.. చూసే ప్రేక్షకులకు ఫన్ వస్తుంటుంది. ఇలాంటి కొత్త కాన్సెప్ట్ సినిమాలను థియేటర్ వరకు తీసు కురావడమే గొప్ప విషయం. యంగ్ టీం కలిసి చేసిన ఈ ప్రయత్నం సక్సెస్ అవ్వాలి' అని అన్నారు. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. 'నన్ను పెద్ద సినిమా ఫంక్షన్‌లకు పిలిచినా వెళ్తాను. చిన్న సినిమా ఈవెంట్‌లకు ఆహ్వానిం చినా వస్తాను. కానీ చిన్న చిత్రాల ప్రమోషన్స్‌కి వస్తే.. వారికి ఎంతో సాయం చేసినట్టుగా అవుతుంది. హీరోయిన్ విస్మయ తెలుగమ్మాయి. ఇప్పటికే నాలుగు సినిమాలు చేసింది. మంచి స్టార్ హీరోయిన్ అయ్యే సత్తా ఉన్న నటి. కొత్త దర్శక, నిర్మాతలు ఇప్పుడు ఎక్కువగా ఇండస్ట్రీలో సినిమాలు తీస్తున్నారు. కథను నమ్మి సినిమాలు తీసే దర్శక నిర్మాతలకు ఎప్పుడూ విజయం చేకూ రాలి. ఫస్ట్ టైం డైరెక్ట్ చేస్తున్న ఆదిత్యకు ఆల్ ది బెస్ట్. విశ్వంత్ మంచి నటుడు. మంచి టాలెంట్ ఉన్న నటుడు. ఆయనకు ఇంకా సరైన బ్రేక్ రాలేదు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలి' అని అన్నారు.


షఫాలీ జరివాలా

## "ధూం ధాం" ఫస్ట్ సింగిల్



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ధూం ధాం" సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'మల్లెపూల టాక్సీ..' రిలీజ్ చేశారు. మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ క్యాచీ బీట్ తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది. పెళ్లి నేపథ్యంగా ఈ పాటను కలర్ ఫుల్ గా పిక్చరైజ్ చేశారు. 'నూటొక్క జిల్లాల అందగాడే మా ఇంటి పిల్లకు నచ్చినాడే...ఎన్నెల్లో ముంచిన చందురుడే మా పిల్ల కోసమే పుట్టినాడే..బుగ్గ చుక్క పెట్టుకున్న అందాల చందాల బంతిరెక్క ఎరికోరి సరైనోడినే ఎంచుకున్నాదే ఎంచక్కా.. పెండ్లి పిల్ల, పిల్లగాడి జోడి అదిరెనే...ఈ ఇద్దరి జంట చూసినోళ్ల కళ్లు చెదిరెనే..నువ్వు మల్లెపూల టాక్సీ తేరే మల్లేశా..పిల్లదాన్ని అత్తింటికి తీసుకపోరా మల్లేశా..' అంటూ సాగుతుందీ పాట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044